మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
ఆదివారం
20-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 200
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, ఆదివారం, తిథి : చవితి తె.12.22 వరకు, నక్షత్రం: హస్త, తె:01.47 వరకు, వర్జ్యం: ఉ.11.05-12.52 వరకు, దుర్ముహూర్తం: సా.04.55-05.45 వరకు, రాహుకాలం: సా.05.01-06.35 వరకు

భారత్ ఆదర్శ ప్రయోగశాల

భారత్ వైవిధ్యభరితమైన దేశం

ఎన్నో భాషలు, వందలాది మాండలికాలు ఉన్నాయి

ఇది ప్రపంచంలోని అన్ని మతాలకు, సాంస్కృతిక పద్ధతులకు నిలయం: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 : పరిష్కారాలను కనుగొనడంలో భారత్ ఆదర్శ ప్రయోగశాల అని ప్రధాని మోదీ అన్నారు. ఇక్కడ కనుగొన్న పరిష్కారాలను ప్రపంచంలో ఎక్కడైనా అమలు చేయవచ్చని పేర్కొన్నారు. జీ20 డిజిటల్ ఎకానమీ వర్కింగ్ గ్రూప్ మంత్రులతో శనివారం బెంగళూరు వేదికగా జరిగిన సమావేశంలో ప్రధాని వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. భారత్ డిజిటల్ ..మిగతా 2లో

రానున్న రోజుల్లో ప్రతిపక్షాలకు సినిమా చూపిస్తాం

ప్రజల దశాబ్దాల కల నెరవేరింది

శరవేగంగా హైదరాబాద్ అభివృద్ధి

రాష్ట్రంలో భేషుగ్గా శాంతిభద్రతలు

కుట్రలు చేసేవారిని దూరం పెట్టాలి

అభివృద్ధి చేస్తున్న కేసీఆర్‌నే ఆశీర్వదించాలి

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కేటీఆర్

నాయిని స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభించిన కేటీఆర్..

హైదరాబాద్, ఆగస్టు 19 (మనం న్యూస్):

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతున్నదని మంత్రి కేటీఆర్ అన్నారు. సమైక్య పాలనలో నగరంలో ఏడాదికి వారం పది రోజులు కర్ఫ్యూలు ఉండేవన్నారు. అయితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో శాంతి భద్రతలు బాగున్నాయని చెప్పారు. పొరపాటు చేస్తే వందేండ్లు వెనక్కి వెళ్తుందన్నారు. కొందరు హైదరాబాద్‌లో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని, పనిచేస్తున్న బీఆర్ఎస్‌ను ఆదరించాలని అన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ ..మిగతా 2లో

సంక్షేమం అందని ఊరు లేదు.. ఇల్లు లేదు

02

నిరంతర విద్యుత్ ఇవ్వాలని ఏ సీఎం ఆలోచించలే

సంచులు మోసే సన్నాసులు కూడా విమర్శలు చేస్తున్నారు

తలకొండపల్లి జడ్పీటీసికి గులాబీ కండువా కప్పిన కేటీఆర్

పెద్దపల్లి గ్యాంగ్ రేప్ దిశ కంటే దారుణం

నలుగురు గ్యాంగ్ రేప్ చేశారని బాధిత బాలిక చెప్పినా చర్యలేవి?

సూసైడ్ పేరుతో కేసును నీరుగార్చే కుట్ర

07

సీఎంఓ, మంత్రి నుండి వస్తున్న ఒత్తిళ్లతో పోలీసులు పని చేయలేకపోతున్నారు

కనీస మానవత్వం లేకుండా కేసును నీరుగారుస్తారా?

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాల్సిందే

దోషులను కఠినంగా శిక్షించేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదు

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటున్న 15 ఏళ్ల మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేసి చంపితే, కేసును సూసైడ్‌గా చెబుతూ నీరుగార్చే కుట్ర జరుగుతోంది.. రాష్ట్రంలో అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం వాటిని సర్వసాధారణంగా భావిస్తోంది.. ఆ మైనర్ బాలిక సూసైడ్ చేసుకుందని చెబుతున్న పోలీసులు, అసలా అమ్మాయి ఎందుకు సూసైడ్ చేసుకుంది? దీనికి కారణమెవరు? అన్న విషయమై ఎందుకు విచారణ జరపడం లేదు, విచారణ జరిపితే ఈ విషయాలను ఎందుకు బయటపెట్టడం లేదు - బండి సంజయ్

రతన్ టాటాకు ఉద్యోగరత్న అవార్డు

టాటా ఇంటికే వెళ్లి అందచేసిన సీఎం షిండే

టాటా అంటే నమ్మకం.. ఆ అవార్డుకు గౌరవం పెరిగింది: సీఎం

ముంబయి, ఆగస్టు 19 : పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాను మహారాష్ట్ర ప్రభుత్వం అవార్డుతో గౌరవించింది. పారిశ్రామిక, ఉపాధి కల్పనా రంగాల్లో విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆయనకు 'ఉద్యోగ రత్న' పురస్కారాన్ని ..మిగతా 2లో

లఢఖ్‌లో ఘోర ప్రమాదం..

లోయలోకి దూసుకెళ్లిన ఆర్మీ వాహనం..

తొమ్మిది సైనికుల వీరమరణం..!

02

వరాల జల్లు.. కురిసేనా..?

సీఎం కేసీఆర్ హామీలపై ప్రజల్లో ఉత్కంఠ

నాలుగుదిక్కుల నూతన భవనాలు ప్రారంభోత్సవం

భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి

సీఎం రాకకు సర్వం సిద్ధం

06

మంచిమాట

ఒక నిమిషంలో జీవితం ఏమి మారదు.. కానీ.. ఆ ఒక్క నిమిషం.. ఆలోచించి తీసుకున్న నిర్ణయం మాత్రం జీవితాన్ని మారుస్తుంది!

శుభోదయం

ప్రజలే సినిమా చూపిస్తారు..

కాచుకోండి

బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా ఉండాలి

దళిత, గిరిజన మహిళలకు రక్షణ ఏదీ

స్వాతంత్ర్య దినోత్సవాన మహిళపై థర్డ్ డిగ్రీ

వీటన్నటికీ సమాధానం ఎందుకు చెప్పరు

కేటీఆర్ వ్యాఖ్యలపై ఈటల ఘాటు స్పందన

హైదరాబాద్, ఆగస్టు 19 (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో సినిమా చూపించేది ప్రజలని, సినిమా చూసేది మాత్రం బీఆర్ఎస్ పార్టీ నేతలని బీజేపీ నేత ఈటల రాజేందర్ మంత్రి కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్షాలకు మీరు సినమాచూపడం కాదు.. ప్రజలే అసలుసిసలు సినిమా చూపిస్తారని ..మిగతా 2లో

మళ్లీ వచ్చేది బీఆరెస్సే..

- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం
- సీఎం కేసీఆర్‌తోనే మెదక్ జిల్లా కల సాకారం..
- కాంగ్రెస్‌కు లీడర్లు లేరు.. బీజేపీకి క్యాడర్ లేదు
- ప్రతి రైతుకు రుణమాఫీ..
- మంత్రి హరీశ్‌రావు

మెదక్, ఆగస్టు 19 (మనం న్యూస్): త్వరలో జరిగే ఎన్నికల్లో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మెదక్ మ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న సీఎం కేసీఆర్ ..మిగతా 2లో

భారత్ ఆదర్శ ప్రయోగశాల

(మొదటిపేజీ తరువాయి)

పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రపంచ సవాళ్లకు సురక్షితమైన, సమగ్ర పరిష్కారాన్ని అందిస్తుందని మోదీ పేర్కొన్నారు. 'భారత్ వైవిధ్యభరితమైన దేశం. ఎన్నో భాషలు, వందలాది మాండలికాలు ఉన్నాయి. ఇది ప్రపంచంలోని అన్ని మతాలకు, సాంస్కృతిక పద్ధతులకు నిలయంగా మారింది. పురాతన సంప్రదాయాల నుంచి నేటి సాంకేతికత వరకు భారత్ ఎంతో ప్రత్యేకమైనది. పరిష్కారాలను కనుగొనడంలో మన దేశం ఆదర్శవంతమైన ప్రయోగ శాల. ఇక్కడ కనుగొన్న పరిష్కారాలను ప్రపంచంలో ఎక్కడైనా కచ్చితంగా అమలు చేయవచ్చు. త్వరలో ఏఐ పవర్డ్ లాంగ్వేజ్ ట్రాన్స్‌లేషన్ ప్లాట్‌ఫాం 'భాషిణి'ని రూపొందిచనున్నాం. దేశంలోని అన్ని భాషలను అనువదించడానికి ఉపయోగపడుతుంది' అని ప్రధాని వెల్లడించారు. డిజిటల్ ఎకానమీ రంగంలో భారత ప్రభుత్వం చేసిన ప్రయోగాలను ప్రధాని వివరించారు. తన అనుభవాలను ప్రపంచం తో పంచుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ఇదిలా ఉండగా.. దేశంలోని వివిధ బ్యాంకుల్లో జన్ ధన్ ఖాతాలు 50 కోట్లకు పైగా ఉన్నాయని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిన విషయం తెలిసిందే. దీనిపై ప్రధాని స్పందిస్తూ.. వీటిలో సగానికి పైగా ఖాతాలు మహిళలవే కావడం హర్షణీయం. గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లో 67 శాతం ఖాతాలు ఉన్నాయి. ఈ ఆర్థిక చేరిక ప్రయోజనాలను దేశంలోని ప్రతి చోటుకు చేరేలా కేంద్రం భరోసా ఇస్తుంది అని ప్రధాని పేర్కొన్నారు.

రతన్ టాటాకు ఉద్యోగరత్న అవార్డు

(మొదటిపేజీ తరువాయి)

ప్రదానం చేసింది. దక్షిణ ముంబయిలోని కొలాబాలో ఉన్న టాటా నివాసానికి వెళ్లిన మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ శిందే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్‌లు 85 ఏళ్ల టాటాను కలిసి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఉపాధి కల్పనా రంగాల్లో విశేష సేవలందించే పారిశ్రామికవేత్తలను గౌరవించేందుకు ఈ ఏడాది ఈ పురస్కారాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, శనివారం మహారాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ తరపున శాలువా, ప్రశంసాపత్రంతో పాటు జ్ఞాపికను అందజేసి రతన్ టాటాను సన్మానించారు.

టాటా అంటే నమ్మకం.. ఆ అవార్డుకు గౌరవం పెరిగింది: సీఎం

రతన్ టాటాకు 'ఉద్యోగ రత్న' పురస్కారం అందించడం ద్వారా ఆ అవార్డుకే మరింత గౌరవం పెరిగిందని సీఎం ఏక్‌నాథ్ శిందే అన్నారు. మన దేశంలోని అనేక రంగాల్లో టాటా గ్రూపు సహకారం అపారమైందన్న ఆయన.. టాటా అంటేనే నమ్మకమని కొనియాడారు. ప్రపంచంలోని ఏడు ఖండాల్లోని 100కి పైగా దేశాల్లో టాటా గ్రూపు ఉక్కు నుంచి ఉప్పు దాకా వ్యాపార రంగంలో తనదైన ముద్ర వేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటోంది.

లఢఖ్‌లో ఘోర ప్రమాదం..

సిక్కిం, ఆగస్టు 19 : లడఖ్ లేహ్‌లో శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఆర్మీ సైనికులు వెళ్తున్న వాహనం ప్రమాదవశాత్తు లోయలోకి దూసుకెళ్లింది. లేహ్ ప్రాంతానికి సుమారు 150కిమీ దూరంలో ఉన్న ఖేరీలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో తొమ్మిది మంది సైనికులు వీరమరణం పొందారని ఆర్మీ అధికారులు తెలిపారు. అయితే, దక్షిణ లడఖ్‌లోని నియోమాలోని ఖేరి వద్ద శనివారం సాయంత్రం ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. సంఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఘటనలో మరికొంత మంది సైనికులు గాయపడ్డారు. మృతుల్లో ఎనిమిది మంది సైనికులతో పాటు ఓ జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ ఉన్నారు. ట్రక్కు కరూ నుంచి గ్యారీసన్ నుంచి లేహ్ సమీపంలోకి క్యారీకి వెళ్తున్న సమయంలో లోయలో పడిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో 34 మంది వరకు సిబ్బంది ఉన్నట్లు తెలుస్తున్నది. సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో ప్రమాదం జరిగినట్లు ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. ఘటనా స్థలంలో ఇప్పటికే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇండియన్ ఆర్మీ జవాన్లు మరణించడంతో యావత్ భారతదేశం ఒక్క సారిగా దిగ్భ్రాంతికి గురైంది.

వర్ష బీభత్సానికి 'హిమాచల్' విలవిల..

కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల సాయం!

సిమ్లా, ఆగస్టు 19 : వర్ష బీభత్సంతో వణుకుతున్న హిమాచల్ ప్రదేశ్‌కు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు కొండచరియలు విరిగిపడటంతో పెద్ద ఎత్తున, ఆస్తి, ప్రాణనష్టం సంభవించిన విషయం తెలిసిందే. దీంతో తొలుత ఛత్తీస్గఢ్ సీఎం భూపేశ్ బఘేల్ తమ రాష్ట్రం తరపున రూ.11కోట్లు సాయంగా అందజేయగా.. తాజాగా రాజస్థాన్ ప్రభుత్వం 15 కోట్లు సాయం చేసినట్టు హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కష్ట సమయంలో తమకు సాయం చేసిన రాజస్థాన్, ఛత్తీస్గఢ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మరీ ముఖ్యంగా ఈ విపత్తు సమయంలో హిమాచల్ ప్రదేశ్ ప్రజలు తమకు విరాళాలు అందజేస్తూ మద్దతుగా నిలుస్తున్నారన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తమకు అందుతున్న సాయం విపత్తు బారిన పడిన బాధిత కుటుంబాలను ఆదుకొనేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని సీఎం చెప్పారు. బాధిత ప్రజలకు తగిన సహాయం అందించేందుకు వీలుగా రాష్ట్ర విపత్తు సహాయ నిధికి సాధారణ ప్రజలు, పలు సంస్థలు ఉదారతతో సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ వర్షాకాలంలో ఇప్పటివరకు హిమాచల్ప్రదేశ్కు దాదాపు రూ.10వేల కోట్ల ఆస్తి నష్టం జరిగినట్టు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సహాయ, పునరావాస కార్యక్రమాలను చేపట్టి, బాధిత ప్రజలను ఆదుకొనేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బృందాన్ని పంపించిందని.. ఇప్పటికే ఆ కమిటీ నివేదిక సమర్పించి ఉంటుందని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ వరదల వల్ల పలు ప్రాంతాల్లో భారీ నష్టాన్ని చవిచూశామన్న ఆయన.. మరమ్మతులకు ఏడాది కాలం పట్టొచ్చన్నారు.

రానున్న రోజుల్లో ప్రతిపక్షాలకు సినిమా చూపిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజల దశాబ్దాల కల నెరవేరిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో ఇది 36వ ఫ్లై ఓవరని చెప్పారు. నూతన సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్నామన్నారు. అదేవిధంగా స్టీల్ బ్రిడ్జికి నాయిని నర్సింహా రెడ్డి పేరు పెట్టాలని సీఎం కేసీఆర్ ఆదేశించారన్నారు. 2001 నుంచి నాయిని ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట నిలిచారని వెల్లడించారు. దశాబ్దాలుగా కార్మిక నాయకుడిగా, రాష్ట్ర తొలి హోంమంత్రిగా పనిచేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. అందుకే ఆయన పేరు బ్రిడ్జికి పెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఇందిరా పార్కును అంతర్జాతీయ ప్రమాణాలతో అద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత తమదని వెల్లడించారు. లోయర్ ట్యాంక్‌బండ్, అప్పర్ ట్యాంక్ బండ్‌ను కలిపి అద్భుతంగా మారుస్తామన్నారు. విశ్వనగరంగా హైదరాబాద్ ఎదగాలనే కలకు పునాది పడిందని చెప్పారు. కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా మళ్లీ కూర్చోబెట్టాలన్నారు. రానున్న రోజుల్లో ప్రతిపక్షాలకు సినిమా చూపిస్తామని వెల్లడించారు. విశ్వనగరంగా హైదరాబాద్ ఎదగాలనే కలకు పునాది పడిందని మంత్రి తారకరామారావు అన్నారు. రూ. 450 కోట్లతో నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహ

మూద్ అలీ, ఎంపీ కే.కేశవరావు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే ముఠ గోపాల్ పాల్గొన్నారు. స్టీల్ బ్రిడ్జి ప్రారంభంతో నాలుగు జంక్షన్లలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగిపోనున్నాయి. ఇందిరాపార్క్, అశోక్‌నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్లో ట్రాఫిక్ సమస్య లేకుండా బాగ్‌లింగంపల్లి వీఎస్టీ జంక్షన్‌కు సులభంగా చేరుకోవచ్చు. ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ట్రాఫిక్ రద్దీ తగ్గిపోనుంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం, హిందీ మహా విద్యాలయం వరకు వెళ్లేందుకు ప్రయాణ సమయం తగ్గిపోతుంది. స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవం కార్యక్రమం వద్ద బీఆర్ఎస్ నేతల హంగామా అంతా ఇంతా కాదు. ఇందిరాపార్క్ వీఎస్టీ మార్గంలో అధికారపార్టీ నేతలు పోటాపోటీగా ప్లెక్సీల ఏర్పాటు చేశారు. పరస్పర నినాదాలతో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, నాయిని అల్లుడు శ్రీనివాస్ రెడ్డి, ఎమ్ఎస్ శ్రీనివాస్ బల ప్రదర్శనకు దిగారు. ఎస్సార్డీఏలో భాగంగా ఇందిరాపార్కు నుంచి వీఎస్టీ వరకు నాలుగు చౌరస్తాల మీదుగా 2.81 కి.మీల మేర రూ.450 కోట్లతో ఈ స్టీల్ వంతెన నిర్మించారు. ఈ వంతెన నిర్మాణంలో 12,500 మెట్రిక్ టన్నుల ప్రత్యేక అలాయ్ స్టీల్, 20 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వినియోగించారు. స్టీల్‌ను ఉక్రెయిన్ నుంచి తీసుకువచ్చారు. వంతెనలో మొత్తం 81 స్టీల్ పిల్లర్లు, 46 పైల్ ఫౌండేషన్లు ఉన్నాయి. నాలుగు లేన్లుగా నిర్మించిన దీనిలో 426 గర్డర్లు ఉన్నాయి. ఆర్టీసీ క్రాస్ రోడ్ చౌరస్తాలో మెట్రో కారిడార్ మీదుగా 26.54 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించడం విశేషం. నగరంలో ఇప్పటి వరకు వంతెనల మీదుగా మెట్రో కారిడార్ ఉండగా.. ఇక్కడ మాత్రమే మెట్రో కారిడార్‌పై వంతెన నిర్మాణం జరిగింది.

బయో డైవర్సిటీ తరహాలో రెండో లెవల్‌లో ఆర్టీసీ క్రాస్‌రోడ్ వద్ద స్టీల్ బ్రిడ్జి ఉంటుంది. ఎస్ఆర్‌డీపీలో పూర్తయిన వంతెనల్లో ఇది 20వది కాగా.. మొత్తం 47 పనులకుగాను 36 అందుబాటులోకి వచ్చినట్టవుతుంది. ఈ వంతెన అందుబాటులోకి రావడంతో అక్కడి ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడనుంది. సాధారణ సమయాల్లో వీఎస్టీ నుంచి ఇందిరాపార్కు వద్దకు రావడానికి 15 నుంచి 20 నిమిషాలు పడుతుండగా.. స్టీల్ బ్రిడ్జ్ ప్రారంభంతో కేవలం ఐదు నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది.

సంక్షేమం అందని ఊరు లేదు.. ఇల్లు లేదు

సంపద పెంచాలి.. పేదలకు పంచాలనేదే బీఆర్ఎస్ నినాదం: కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 19 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకం అందని ఊరు లేదు.. ఇల్లు లేదని మంత్రి కేటీఆర్ అన్నారు. 76 ఏళ్ల భారతంలో ఏ సీఎంకు ఉచిత కరెంట్, రైతుబీమా ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. 11 సార్లు అవకాశం ఇచ్చినప్పుడు కాంగ్రెస్ ఏం పీకిందన్నారు. ఒక్క ఛాన్స్ ఇస్తే మీరొచ్చి పీకేది ఏముందని అంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో తలకొండపల్లి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ గుప్తా, ఆయన అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. కేటీఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రం వచ్చిన తర్వాత భూముల ధరలు ఐదు రేట్లు పెరిగాయి. సంపద పెంచాలి.. పేదలకు పంచాలి అనేదే బీఆర్ఎస్ నినాదం అని అన్నారు. భూముల ధరలు పెరిగితే అభివృద్ధా అని ఒక నేత అంటున్నారని.. ధరలు పడిపోతే అభివృద్ధా.. అని ప్రశ్నించారు. సంపద పెంచుకోవాలి కుంభకోణాలు చేయాలి అనేది కాంగ్రెస్ విధానమని కేటీఆర్ విమర్శించారు. సంచులు మోసే సన్నాసి, రూ.50 లక్షలతో దొరికిన దొంగ కూడా నీతులు చెబుతున్నారని పరోక్షంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ విమర్శలు చేశారు. పీసీసీ ప్రెసిడెంట్ అంటే అమెరికా ప్రెసిడెంట్‌లా ఫీల్ అవుతున్నారని, కాంగ్రెస్ పార్టీకి 40 మంది అభ్యర్థులు కూడా లేరని, రూ. 200 పెన్షన్ ఇవ్వనోడు రూ. 4 వేల పెన్షన్ ఇస్తామని అంటున్నారన్నారు. కాంగ్రెస్ వాళ్లు కథలు బాగా చెబుతారని.. నమ్మవద్దని, కాంగ్రెస్‌ను నమ్మితే ఆగం అవుతామన్నారు. ఒకటి కుల పిచ్చి పార్టీ.. ఇంకోటి మత పిచ్చి పార్టీ ఇద్దరు వస్తారని.. నమ్మొద్దని సూచించారు. ఢిల్లీ గులాంలకు, తెలంగాణ ఆత్మ గౌరవానికి జరుగుతున్న పోరాటమని, ఆ పార్టీలను నమ్మి ఆగం కావద్దన్నారు. సీఎం కేసీఆర్‌ను జైల్‌కు పంపుతామన్నోడు షెడ్డుకు పోయారన్నారు. కల్వకుర్తిలో అభ్యర్థిపై వడపోత పోసి నిర్ణయం తీసుకుంటామని, పార్టీ ఎవరికి టికెట్ ఇస్తే వారిని గెలిపించాలని మంత్రి కేటీఆర్ అన్నారు.

ప్రజలే సినిమా చూపిస్తారు.. కాచుకోండి

(మొదటిపేజీ తరువాయి)

విమర్శించారు. ఇది ట్రైలర్ మాత్రమేనని.. ప్రతిపక్షాలకు అసలు సినిమా ముందు ఉందని స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు ఈటల ఘాటుగా సమాధానం ఇచ్చారు. సినిమా అయినా, ట్రయల్ అయినా అది ప్రజలే చూపిస్తారని, నాయకులు కాదన్నారు. సినిమా చూపించేది ప్రజలైతే, చూడాల్సింది బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు సినిమా చూపించబోతున్నారన్నారు. అందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధంగా ఉండాలని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఏలుబడిలో గిరిజన, దళిత మహిళలకు రక్షణ లేకుండా పోయింది.. అన్నిరంగాల్లో తెలంగాణ నంబర్ వన్ అని బుకాయిస్తున్నారు ఈటల విమర్శించారు. రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్లు భయపెట్టిస్తున్నాయని.. గిరిజన మహిళపై జరిగిన దాడి చూసి తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకుందని ఆరోపించారు. షీ టీమ్ పెట్టినం అని చెప్తున్నారు. అర్ధరాత్రి కూడా స్వేచ్ఛగా తిరగవచ్చు అని చెప్పారు. కానీ ఎల్‌బీ నగర్‌లో కూతురు పెళ్లి కోసం వెళ్ళి వస్తున్న మహిళను పోలీసులే తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టారన్నారు. క్యారెక్టర్ లేని మహిళగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఆమెను కొట్టిన తీరును తీవ్రంగా ఖండించారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో మహిళ మీద జరిగిన దౌర్జన్యం మీద సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. యావత్ తెలంగాణ గమనిస్తోందని చెప్పరానిచోట్ల కొట్టిన తీరుపై స్పందించాలన్నారు. చిన్న ఉద్యోగుల మీద చర్యలు తీసుకొని చేతులు దులుపుకుంటే సరిపోదన్నారు. మరియమ్మ అనే దళిత మహిళను యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పోలీస్ స్టేషన్లో కొట్టి చంపారని గుర్తు చేశారు. దళిత, గిరిజన మహిళలపై జరుగుతున్న సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బేషరుతుగా క్షమాపణ చెప్పాలన్నారు. కేసీఆర్ చేస్తున్న పనులని ప్రజలు మర్చిపోరు.. మర్లపడతారని హెచ్చరించారు. సీఎం సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో దళితబంధు, డబుల్ బెడ్ రూం కోసం రోడ్డు ఎక్కుతున్నారు. ఆందోళన చేస్తున్న వారిని పోలీసులను పెట్టి అరెస్ట్ చేయించారు. పోలీసులతో ఎన్నాళ్ళు రాజ్యం నడిపిస్తారని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవం రోజున గిరిజన మహిళపై పోలీసులు దాడి చేస్తే సీఎం కేసీఆర్ స్పందించడం లేదని మండిపడ్డారు. ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. అలాగే బాధితురాలికి క్షమాపణ చెప్పాలన్నారు. గిరిజన మహిళపై దాడి విషయంపై దర్యాప్తు చేయాలన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో దళిత బస్తీలో జనాలను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాగల మూడ్రోజులు భారీ వర్షాలు

వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 19 (మనం న్యూస్): రాష్ట్రంలో రాగల మూడు రోజుల పాటు భారీ వానలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం నుంచి ఆదివారం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, భూపాలపల్లి, కొత్తగూడెం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది.

మళ్లీ వచ్చేది బీఆరెస్సే..

(మొదటిపేజీ తరువాయి)

మెదక్ జిల్లాలో పర్యటిస్తారన్నారు. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు బీఆర్ఎస్ కార్యాలయానికి సైతం ప్రారంభోత్సవం చేస్తారన్నారు. కొన్ని రాష్ట్రాల అధికారులు, మంత్రులు వచ్చి సమీకృత కలెక్టరేట్‌ను పరిశీలించారని తెలిపారు. అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండడంతో సమస్యలు పరిష్కారించుకోవచ్చన్నారు. మెదక్ జిల్లా అనేది ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అని, సీఎం కేసీఆర్ అయ్యాకే మెదక్ జిల్లా కల నెరవేరిందన్నారు. కాంగ్రెస్ ఉంటే కలగానే ఉండేదని, కలలు కనడమే కాదు ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది సీఎం కేసీఆరేనన్నారు. మన సంక్షేమ పథకాలు చెప్పినప్పుడు ఇతరులు ఆశ్చర్యపోయారని.. ఇందిరా గాంధీ మాట ఇచ్చి తప్పారని, జిల్లా ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమన్నారు. మెదక్‌కు రైలును ఊహించలేదని, సీఎం కేసీఆర్ నిధులు ఇవ్వడంతోనే రైలు కల నెరవేరిందని చెప్పారు. మెదక్‌కు మెడికల్ కళాశాల వస్తదని కలలో కూడా అనుకోలేదని, మెదక్ పట్టణ రూపురేఖలు మారిపోయానన్నారు. 23న పండుగలాగా విజయవంతం చేయాలన్నారు. సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞత చెప్పాలన్నారు. యావత్ మెదక్ జిల్లా ప్రజలు వచ్చి కృతజ్ఞతలు చెప్పి విజయవంతం చేయాలన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ ఉంటుందని, ఈ సభ సీఎం కేసీఆర్ కృతజ్ఞత సభ 9ఏండ్లలో ఇంత అభివృద్ధి జరగడం కేసీఆర్ విజన్ కేసీఆర్‌ను ఆశీర్వదించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బీజేపీ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. మూడోసారి సీఎం అయ్యేది కేసీఆరేనన్నారు. కాంగ్రెస్ పార్టీకి లీడర్లు లేరని, బీజేపీకి క్యాడర్ లేదని.. బీఆర్ఎస్‌కు తిరుగులేదన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, 24 గంటల కరెంటు అంటే నమ్మలేదని, ఇచ్చి చూపించారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌ను తిట్టడంలో బిజీగా ఉంటే కేసీఆర్ వడ్లు పండించడంలో బిజీగా ఉన్నారన్నారు. నాలుగు లక్షల ఎకరాల్లో పొడుపట్టాలు ఇచ్చామని, 1.50 లక్షల కుటుంబాలకు పోడు పట్టాలు పంపిణీ చేసినట్లు చెప్పారు.

ప్రతి రైతుకు రుణమాఫీ..

30 లక్షల కుటుంబాలకు రుణమాఫీ జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నామన్నారు. ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించారని, ఆయన ఆదేశిస్తే ఆచరిస్తామన్నారు. రుణమాఫీ చివరి రూపాయి వరకు చెల్లిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పథకాలను చూసి కాంగ్రెస్ నేతలు బేజారవుతున్నారన్నారు. కోటి ఎకరాలకుపైగా తెలంగాణలో సాగు దేశంలోనే అతి ఎక్కువ వరి ధాన్యం పండించడంలో తాము పోటీపడుతున్నామన్నారు. కేసీఆర్‌ను తిట్టడానికి ప్రతిపక్షాలు పోటీపడుతున్నాయని, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? అని కాంగ్రెస్ నేతలు చూస్తున్నాయన్నారు. బీజేపీ క్యాడర్ కోసం వెతుకులాడుతున్నారని విమర్శించారు. మైనార్టీలకు రూ.లక్ష చెక్కులు పంపిణీ చేశామన్నారు.

మైనారిటీల సంక్షేమానికి కృషి..

రాష్ట్రవ్యాప్తంగా ఒక్కరోజే 10వేల మందికి రూ.లక్ష చొప్పున ఇచ్చామని, బీసీ కులవృత్తులకు ఇచ్చామన్నారు. లక్ష మంది మైనార్టీలకు ఇవ్వడమే లక్ష్యమని.. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. 204 మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్, టీడీపీలు రెండు కళాశాలలు ఏర్పాటు చేశాయా అంటూ ప్రశ్నించారు. మైనార్టీలకు కాంగ్రెస్ రూపాయి ఇవ్వలేదన్నారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ ద్వారా వేలాది మంది విదేశాల్లో చదువుకుంటున్నారని, తెలంగాణ సర్కార్ 9ఏండ్లలో రూ.10వేల కోట్లు మైనార్టీల సంక్షేమానికి ఖర్చు చేసిందన్నారు. బతుకమ్మ, క్రిస్మస్, రంజాన్ పండుగలను అధికారికంగా చేసింది సీఎం కేసీఆర్ మాత్రమేనన్నారు. రూ.కోటి షాదీఖానకు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానికేతరులకు డిసిసి అధ్యక్ష పదవా?

కొమ్మూరికి జనగామను ఎలా కట్టబెడతారు

రేవంత్ తీరుపై అధిష్టానానికి ఫిర్యాదు

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 19 (మనం న్యూస్): ఉదయపూర్ డిక్లరేషన్‌కు వ్యతిరేకంగా జనగామ డీసీసీ అధ్యక్ష నియామకం జరిగిందని జనగామ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం లింగాజీ వాపోయారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను కలిసి ఫిర్యాదు చేయడం కోసం ఢిల్లీ వచ్చానని అన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అనేక పార్టీలు మారి ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరారు. ఆయన జనగామ జిల్లా వాసి కాదు. పక్కనే ఉన్న సిద్దిపేట జిల్లాకు చెందినవాడు. కాంగ్రెస్ మార్గదర్శకాల్లో డీసీసీ అధ్యక్షులుగా నియమితులయ్యేవారు అదే జిల్లాకు చెందిన వారై ఉండాలన్న నిబంధన ఉంది. జనగామ, భువనగిరి, నిర్మల్ జిల్లాల అధ్యక్షులుగా నియమితులైన వారు సుదీర్ఘకాలంగా పార్టీకి సేవలు అందించారంటూ సిఫార్సు లేఖలో రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి అధిష్టానాన్ని తప్పుదోవ పట్టించడమే. అలాగే భువనగిరి, జనగామ జిల్లాల డీసీసీ అధ్యక్ష పదవులకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్సు చేసినట్లు రేవంత్ ఆ లేఖలో పేర్కొన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి సిఫార్సులను కేవలం ఈ రెండు జిల్లాలకే ఎందుకు తీసుకున్నారు? రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు?, అయినా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భారత్ జోడో యాత్రలో పాల్గొనలేదు. పైగా స్టార్ క్యాంపెనర్‌గా ఉండి కూడా మునుగోడు ఉప ఎన్నికల్లో పాల్గొనలేదు. అలాంటి వ్యక్తి జనగామ జిల్లాకు చేసిన సిఫార్సును ఎలా పరిగణనలోకి తీసుకున్నారు?. స్థానికేతరులను డీసీసీ అధ్యక్షులుగా నియమించడం స్థానిక కార్యకర్తలను తీవ్రంగా కలిసి వేస్తోంది. జిల్లాల అధ్యక్ష నియామకాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. 35 జి

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- 18 ఏండ్లు నిండిన వారంతా ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్

దుబ్బాక, ఆగస్టు 19, మనం న్యూస్ః ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధంతో సమానమని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. శనివారం రోజున దుబ్బాక పట్టణంలోని కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పాఠశాల, కళాశాల విద్యార్థులకు ప్రజలకు ఓటరు చైతన్యం, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును విధిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు లిస్టులో మార్పులు చేర్పులు ఏవైనా ఉంటే బిఎల్ఓల ద్వారా దరఖాస్తు చేసుకొని సరి చేసుకోవాలని సూచించారు. ఓటు అనేది ప్రతి పౌరుడికి వజ్రాయుధమని, ఓటును ప్రజలు సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. అయితే పట్టణంలో నిర్వహించతల పెట్టిన 5కె రన్‌ను ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా అధికారులు నిర్వహించలేకపోయారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి , ఏసిపి చంద్రశేఖర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గన్నె వనిత, తహసీల్దార్‌లు జయంత్, వీరేశ్, ఎంపిడిఓ భాస్కర్ శర్మ, సిఐ మున్నూరు కృష్ణ, మున్సిపల్ కమీషనర్ గణేష్‌రెడ్డి, ఎంఈఓ ప్రభుదాస్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

చేర్యాలలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

చేర్యాల, ఆగస్టు 19, మనం న్యూస్ః చేర్యాల మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కెమెరా సృష్టికర్త అయిన లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన లూయిస్ డాగురె సేవలు మరువలేనివన్నారు. ఆయన చేసిన కృషితో నే నేడు ఎంతో మంది కుటుంబాలు ఆనందంగా జీవిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కర్దూరి మహేందర్‌రెడ్డి, రాజగిరి గోవర్ధన్, గుడాల రాజు, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల పవన్, కోశాధికారి కోహినేని శ్రీనివాస్, కొంపెల్లి శ్రీనివాస్, గుడ్ల రవి, నర్సింగరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

- జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి

చేర్యాల, ఆగస్టు 19, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజున మండల పరిధిలోని కడవేర్గు గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతుందన్నారు. కార్పోరేట్ విద్యకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, డిజిటల్ క్లాసుల విధానం ద్వారా పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా 10 జిపిఏతో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అనంతరం చేర్యాలలో విద్యార్థులకు గాంధీ సినిమాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నరసింహారెడ్డి, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ నరేందర్, ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఎస్ఎంసి ఛైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లపై వరినాట్లతో సిపిఐ నాయకుల నిరసన

చేర్యాల, ఆగస్టు 19, మనం న్యూస్ః చేర్యాల మండల పరిధిలోని పెద్దరాజుపేట పోతిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో ఉన్న మట్టి రోడ్డుపై వర్షానికి గుంతలు ఏర్పడడంతో సిపిఐ ఆధ్వర్యంలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భఃగా సిపిఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల నుండి ఈ ప్రాంతం మీదుగా నిత్యం వందలాది మంది వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ప్రయాణికులు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. గ్రామానికి వచ్చే బస్సు కూడా సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో బస్సులో ప్రయాణం చేయాలంటే ప్రయాణి కులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పంది ంచి రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గర్నపల్లి బాలనర్సు, గర్నపలిల కనకయ్య, రమేష్, రాజు, శ్రీకాంత్, మల్లయ్య, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డి వద్దు... ముత్తిరెడ్డి ముద్దు

- బిఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ

చేర్యాల, ఆగస్టు 19, మనం న్యూస్ః త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ టికెట్‌ను ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి కాదని పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఇవ్వవద్దని పలువురు బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం రోజున ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వర్గీయులు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ తీసి పల్లా రాజేశ్వర్‌రెడ్డి వద్దు... ముత్తిరెడ్డి ముద్దు... అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి సీఎం కేసీఆర్ జనగామ టికెట్ ఇస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు కలిసివస్తుందన్నారు. కావున అధిష్టానం ముత్తిరెడ్డికే టికెట్ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పుల్లంపల్లి కరుణాకర్, వైస్ ఛైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, మండల అధ్యక్షులు అనంతల మల్లేశం, కౌన్సిలర్, మంగోలు చంటి ముస్త్యాల నాగేశ్వర్‌రావు, తాటికొండ సదానందం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం

- ఆడపిల్ల తల్లిదండ్రులకు అండగా కళ్యాణలక్ష్మి
- ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్

బెజ్జంకి, ఆగస్టు 19, మనం న్యూస్ః పేద ప్రజల ఆరోగ్య చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో అయ్యే ఖర్చులో కొంత భాగాన్ని ప్రభుత్వమే చెల్లిస్తూ పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం రోజున బెజ్జంకి మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల తల్లిదండ్రులకు భారం ఆడపిల్ల పెళ్లి భారం కాకూడదనే ఉద్దేశ్యంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి అందించడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ఇతర రాష్ట్రాల ప్రజలు తమ రాష్ట్రాల్లో ఈ పథకాలు అమలు చేయాలని కోరడం జరుగుతుందన్నారు. ఎవరైనా అనారోగ్యానికి గురై అత్యవసర సమయంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకొని ఆర్థికంగా చితికిపోయిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో బాసటగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పిటిసి, ఏఎంసి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో వీడియో గ్రాఫర్లకు ఉచిత ఇన్సూరెన్స్ సదుపాయం

- బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి

రామచంద్రాపురం, ఆగస్టు 19, మనం న్యూస్ ప్రతినిధిః మనిషి జీవన ప్రస్థానంలో మధుర జ్ఞాపకాలుగా నిలిచేవి ఫోటోలేనని, కాలం కరిగినా చెదిరిపోని స్మృతులను ఫోటోలు మిగులుస్తాయని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శనివారం రోజున ప్రపంచ ఫోటో గ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా పలువురు ఫోటో గ్రాఫర్లను వారు ఘనంగా సన్మానించి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాంకేతికత ఎంతగా అందుబాటులోకి వచ్చినా ఫోటోకు ఉన్న ప్రాముఖ్యత ఏ మాత్రం తగ్గలేదన్నారు. లక్ష మాటల్లో చెప్పలేని భావాన్ని కేవలం ఒకే ఒక్క ఫోటోతో చెప్పవచ్చని, అదే ఫోట్రోగఫీకి ఉన్న గొప్పతనమన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి ఫోటోగ్రాఫర్‌కు రూ. 5 లక్షల ప్రమాద బీమాను ఉచితంగా అందించనున్నట్లు గోదావరి అంజిరెడ్డి ప్రకటించారు. ఈ సదవకాశాన్ని పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు సురేందర్, మల్లే బసవమ్మ, గీత, ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షులు కృష్ణ యాదవ్, పెంటేష్, అఖిల్, ఆంజనేయులు, రియాజ్, ప్రవీణ్, వీరన్న, సతీష్, కిషన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి మృతితో అనాథలుగా మారిన ముగ్గురు ఆడపిల్లలు

- తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు
- గతంలోనే తల్లి మృతి
- సాయం కోసం చిన్నారుల ఎదురు చూపులు

దౌల్తాబాద్, ఆగస్టు 19, మనం న్యూస్ః పెంచి పెద్దచేయాల్సిన తల్లిదండ్రులను అతి తక్కువ సమయంలోనే కోల్పోవడంతో చిన్నారుల హృదయం ఎంతగానో తల్లడిల్లుతుంది. తమను లాలించి, ఆడించే తల్లి, తండ్రి లేక అనుభవించే బాధ వర్ణనాతీతం. అలాంటి సంఘటనే దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఇందుప్రియాల్ గ్రామానికి చెందిన దొడ్డి యాదగిరి భార్య దంపతులకు ముగ్గురు కూతుర్లు ఉన్నారు. అయితే రేణుక 2021 సంవత్సరంలో అనారోగ్యంతో మృతి చెందగా, యాదగిరి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉంటూ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దీంతో తల్లిదండ్రులను ఇద్దరినీ కోల్పోవడంతో వారి ముగ్గురు కూతుర్లు శిరీష (8వ తరగతి), శ్రావణి (4వ తరగతి), రిషిక(2వ తరగతి)లు అనాథలుగా మిగిలిపోయారు. ఇటు తల్లి, తండ్రి, నానమ్మ ముగ్గురు మరణించడంతో పిల్లలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తండ్రి మృతి చెందడంతో పెద్ద కూతురు తలకొరివి పెట్టింది. దీంతో గ్రామస్తులంతా శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ అనాథ పిల్లలను ఎవరైనా అక్కున చేర్చుకొని వారికి తోచిన సాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఐఓసి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

- అధునాతన ఫర్నీచర్‌తో అందంగా తీర్చిదిద్దాలి
- దుబ్బాక ఐఓసి పనులు పరిశీలించిన కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

దుబ్బాక టౌన్, ఆగస్టు 19, మనం న్యూస్ః దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దుబ్బాక పట్టణంలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.17 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఐఓసి భవన పనులను ఆయన శనివారం రోజున అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐఓసి భవన నిర్మాణంతో పాటు కార్యాలయాల ఏర్పాటు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భవనంలో సంపు నిర్మాణం పూర్తి కాగానే మిషన్ భగీరథ పైపు కనెక్షన్ అందించి ప్రతి విభాగానికి ప్రత్యేక కరెంటు మీటర్‌ను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారిని ఆదే శించారు. అన్ని కార్యాలయాల్లో అధునాతన ఫర్నీచర్ ఏర్పాటు చేసి సౌకర్యవంతంగా, అందంగా కనిపించేలా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఐఓసి భవనంలో తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంతో పాటు సమావేశ మందిరం, టాయిలెట్ల నిర్మాణం పనులు పరిశీలించారు. అనంతరం ప్రతి గదికి నెంబరింగ్ ఇస్తూ కార్యాలయాల పేర్తో బోర్డులు ఏర్పాటు చేసి, ప్రహారీగోడ ఆవరణ చుట్టూ ఫెన్సింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు త్వరత్వరగా పూర్తయ్యేలా తరుచూ పర్యవేక్షించాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు ఆయన సూచించారు. అవసరమైతే కూలీలను పెద్ద మొత్తంలో సమకూర్చుకొని అతి త్వరలోనే ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్, ఎంపిడిఓ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

ఐటిఐలో మూడో విడత అడ్మిషన్‌లకు దరఖాస్తుల స్వీకరణ

కొండపాక, ఆగస్టు 19, మనం న్యూస్ః ఐటిఐ కళాశాలలో అడ్మిషన కావాలనుకునే వారికి మూడో విడత నోటిఫికేషన్ విడుద లైనట్లు కుకునూరుపల్లి ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సర్టిఫికేట్ల పరిశీలన అనంతరం సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. మొదటి విడత, రెండో విడత దరఖాస్తు చేసుకున్న వారు లాగిన్ నుంచే ఆప్షన్ ఎంచుకునే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోరాని వారు తమ కళాశాలలో సంప్రదిస్తే ఉచితంగా దరఖాస్తు చేస్తామని తెలిపారు. కుకునూరుపల్లిలో ఐదు ట్రేడ్‌లలో 140 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

అక్బర్‌పేట భూంపల్లి తహసీల్దార్‌గా మధుసూదన్ బాధ్యతల స్వీకరణ

- సన్మానించిన అక్బర్‌పేట గ్రామ పాలకవర్గం

మిరుదొడ్డి, ఆగస్టు 19, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండలంలో నూతన తహసీల్దార్‌గా మధుసూదన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్‌కు అక్బర్ సర్పంచ్ స్వరూప బుచ్చయ్య తోపాటు పాలకవర్గ సభ్యులు, తెరాస నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ మధుసూదన్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు సమస్యలుంటే తమను కలిసి రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. మండల ప్రజలు తనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేశం, కో ఆప్షన్ సభ్యులు పరశు రాం, మండల కుమార్, అజయ్, సాయిరామ్ గౌడ్, రాము, రాములుతోపాటు తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కో ఆప్షన్ సభ్యులు

మిరుదొడ్డి, ఆగస్టు 19, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బాబా కుటుంబాన్ని దుబ్బాక నియోజకవర్గ కో ఆప్షన్ సభ్యులు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు మహ్మద్ బాబా గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబాన్నిపరా మర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు రహీమొద్దీన్, కలీమొద్దీన్, హైమద్, ఇస్మాయిల్, ఫర్వేజ్, హైమద్, ఆసిఫ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

ఆడపడుచుల చేతుల మీదుగా హనుమాన్ దేవాలయ గడప ముహూర్తం

మద్దూరు, ఆగస్టు 19, మనం న్యూస్ః మద్దూరు మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ గడప ముహూర్తాన్ని గ్రామ ఆడపడుచుల చేతుల మీదుగా వైభవంగా నిర్వహిం చారు. శనివారం ఆలయ పూ జారి పానుగంటి తిరుపతయ్య ఆధ్వర్యంలో ముందుగా గణపతి పూజ, గోపూ, ఆంజనేయ స్వామికి చంద నాభిషేకం, చందనం, నవ గ్రహాభిషేకం, మంత్ర పుష్పార్చన నిర్వహించారు. అనం తరం హనుమాన్ దేవాలయ గడప ముహూర్తాన్ని స్థానిక ఆడపడుచుల చేతుల మీదుగా మంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. తదనంతరం మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంతారెడ్డి జనార్ధన్‌రెడ్డి, సుశీల, బస్సా బాలయ్య, ఉప్పాల వైకుంఠం, తొడుపునూరి జగదీశ్వర్, రామనాధం, బూర్గు రాజు, బూర్గు శంకర్, బూర్గు మహేందర్, రాములు, కంతారెడ్డి అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

వరంగల్, ఆగస్టు 19, మనం బ్యూరో : శనివారం జెఎన్ఎస్ గ్రౌండ్స్‌లో ఓటు హక్కు, ఓటరుగా నమోదుపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్యా నగరపాలక సంస్థ కమిషనర్ రిజవాన్ బాషాతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. స్టేడియం నుండి ఉదయం 6:00 గంటలకు ప్రారంభమమైన 5కే రన్ అంబేద్కర్ విగ్రహం, వరంగల్ కలెక్టరేట్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఓటు హక్కు ప్రాధాన్యత, 18 ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై 5కే రన్ సందర్భంగా అధికారులు అవగాహన కల్పించారు. ఓట్‌పై ప్రతిజ్ఞ చేసారు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వీ వీ ప్యాట్స్ ఏర్పాటు చేసి ఓటు ఏ విధంగా వేయవచ్చో అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి. ఓటింగ్ శాతం పెరగడానికి ఉపయోగపడేలా జిల్లా అధికారులు కషి చేస్తున్నారు. 5కే రన్ సందర్భంగా ఉద్యోగులు, యువతీ యువకులు, కళాశాలల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ. ఓటరు నమోదుకు ఆన్‌లైన్ ద్వారా గాని ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఓటరు నమోదు పక్రియను ప్రచురణ ప్రతులను పంపిణీ చేసి విస్తత ప్రచారం చేసినట్లు తెలిపారు. వచ్చే అక్టోబరు ఒకటి నాటికి 18 సంవత్సరములు నిండే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, ఎవరైనా ఓటు నమోదు చేసుకోని వారు ఉంటే ఇప్పుడు నమోదు చేసుకోవాలని, ఓటరుగా నమోదు కావడం మన బాధ్యత అని అన్నారు. రెండవ ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఫారమ్ 6 ద్వారా కొత్తగా ఓటరుగా నమోదు, ఫారమ్ 8 ద్వారా ఓటరు మార్పులు చేసుకోవచ్చునని, కళాశాలల యాజమాన్యాలు 18 సంవత్సరాలు నిండిన విద్యార్థినీ విద్యార్థులకు ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే ఎన్నికలను దష్టిలో ఉంచుకొని ఓటరు చైతన్యంపై ప్రతి వారం ఒక కొత్త ప్రచార కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఖచ్చితంగా వంద శాతం ఓటు నమోదు కావడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను (ఐ ఓట్ ఫర్ షూర్) అది నా బాధ్యత అని నిర్ణయించుకోవాలని, గతంలో తక్కువ ఓటింగ్ జరిగిన ప్రాంతాలలో ఓటింగ్ శాతం పెరిగేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, దీనికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్ కుమార్, జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్, భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సందర్శించిన ఎమ్మెల్యే చల్లా

- వర్షంలోనే కొనసాగిన ఎమ్మెల్యే పర్యటన
- రూ 1 కోటి 98 లక్షలతో పూర్తయిన పలు అభివద్ధి పనుల ప్రారంభం

పరకాల, ఆగస్టు 19, మనం న్యూస్ : పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మార్కెట్ ఆవరణలో నూతనంగా నిర్మించిన రూ 84 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్, రూ 15 లక్షలతో టాయిలెట్స్ బ్లాక్స్, రూ 26 లక్షలతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్, రూ 73 లక్షలతో మార్కెట్ యార్డ్ చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఏ ఇబ్బంది కాకుండా మార్కెట్ యార్డ్‌లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు కల్పించామన్నారు. పరకాల మార్కెట్ యార్డ్ ను అధునికరణగా తీర్చిదిద్దెందుకు కషి చేస్తున్న చైర్మెన్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. స్థానిక ప్రజలు మార్కెట్ యార్డ్ షాపింగ్ కాంప్లెక్స్‌ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. గత ప్రభుత్వాల్లో మార్కెట్ యార్డ్ ఏ విధంగా ఉందో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మార్కెట్లు యార్డ్‌లు ఏ విధంగా రూపురేఖలు మరాయో చూడాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందన్నారు. దేశంలోని రాష్ట్రాలన్ని తెలంగాణ వైపు చూసేల చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘన్‌పూర్‌లో పరుగు ర్యాలీ

- పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 19, మనం న్యూస్ : భారత ఎన్నికల కమిషన్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జనగామ ఆదేశాల మేరకు శనివారం ఉదయం 6.00 గంటలకు ఆర్డిఓ ఘన్పూర్, తహసిల్దార్ ఘన్పూర్, ఘనపూర్ నియోజకవర్గం నందలి విద్యార్థులు, 18 సంవత్సరాలు దాటిన ఓటర్లు, యూత్ పిల్లలు, ఎన్‌సిసి విద్యార్థులు 300 మందితో 5 కిలో మీటర్ల పరుగు కార్యక్రమం చేపట్టి ఇట్టి కార్యక్రమంలో''నేను కచ్చితంగా ఓటు వేస్తా''అనే నినాదంతో ఓటుహక్కు ప్రాధాన్యత గురించి అవగాహన ర్యాలీ పరుగు కార్యక్రమం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్డిఓ రామ్మూర్తి ఘన్పూర్ ఏసిపి శ్రీనివాసరావు తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, అర్జున్, రవీందర్ ఘన్పూర్, సిఐ రాఘవేందర్, రఘునాథపల్లి సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నాగరాజు ఘనపూర్ ఏపిఎం కుమారస్వామి సిబ్బంది, ఘన్పూర్ నియోజకవర్గం అన్ని మండలాల తహసిల్దారులు, సిబ్బంది ఎస్ఐలు వారి సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐసిటిఈ మ్యాండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్

హసన్‌పర్తి, ఆగస్టు 19, మనం న్యూస్ : కిట్స్ వరంగల్ 2023-24 విద్యాసంవత్సరానికి బిటెక్‌లో కొత్తగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఏఐసిటిఈ మ్యాండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ 18 వ ఆగస్టు రోజున ఘనంగా ప్రారభమయ్యిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. రెండవ రోజు శనివారం కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) ఆధ్వర్యంలో 2023-24 విద్యాసంవత్సరానికి బిటెక్‌లో నూతనంగా చేరిన మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఏఐసిటిఈ మ్యాండేటరీ స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రామ్ ను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లోని 5 వేదికలలో ఆడిటోరియం, సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్, సివిల్ సెమినార్ హాల్, న్యూ సెమినార్ హాల్, మెకానికల్ సెమినార్ హాల్ లలో ఈ ప్రోగ్రామ్ (యస్ఓపి) ని ప్రతి రోజు 20 సెషన్ లలో 20 అక్టివిటిస్ లను విజయవంతంగా నిర్వహించినది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, మాజీ రాజ్యసభ ఎంపి, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, ఇతర మేనేజ్‌మెంట్ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బందిని ఇట్టి ప్రోగ్రాంను నిష్ణాతులైన ఆచార్యులచే నిర్వహించినందుకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌ల లక్ష్యం ఇంజనీరింగ్ పరిజ్ఞానంతో పాటు ఎక్స్‌ట్రా కరిక్యులర్ ఆక్టివిటీస్ ద్వార నైపుణ్యం, నాణ్యతలను నేర్చుకోవాలి ఇతర విద్యార్థుందరికీ అందించడం అని డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ వి శంకర్ తెలిపారు. పరిపూర్ణ ఇంజనీర్లుగా ఎదగడానికి, వారి కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, ఇన్నోవేటివ్ థింకింగ్, టెక్నికల్ స్కిల్స్, మేనేజిరియల్ అటిట్యూడ్, ఇంటరాక్టివ్ సామర్థ్యాలు, బలమైన హ్యూమన్ రిసోర్స్ బేస్‌ను పెంపొందించే సాధనంగా ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ వి రాజగోపాల్, వివిధ విభాగాల విభాగాధిపతులు డా పి నిరంజన్, డా డి ప్రభాకర చారి, డా కె శివశంకర్, డా ఎస్ నరసింహ రెడ్డి, రిసోర్స్ పర్సన్లు డా వి చంద్రశేఖర్ రావు, డా చంద్రభాయి (టిపిఓ), డా హెచ్ రమేష్ బాబు, డా సతీష్ చంద్ర, డా ఎం రణదీర్ కుమార్, డా కె రాజేంద్ర ప్రసాద్, డా పి ప్రభాకర్ రావు, డా ఆర్ శ్రీకాంత్, ప్రొఫెసర్ వి రామయ్య, అధ్యాపకులు, సిబ్బంది, వేయి కి పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో కబ్జారాయుళ్ళ ఏరివేత షురూ

వరంగల్, ఆగస్టు 19, మనం న్యూస్ : సామాన్య ప్రజలు పొదుపు చేసుకొని కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాలతో పాటు ఉద్యోగ రీత్యా విదేశాల్లో వున్నా వ్యక్తులకు చెందిన స్థలాలపై కన్నేసి మధ్య తరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు వారి స్థలాలను కబ్జాలకు పాల్పడుతున్న భూ భూకబ్జారాయుళ్ళ ఆగడాలను కట్టడి చేసే కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి భూ కబ్జారాయుళ్ల పట్ల ప్రత్యేక దష్టి సారించిన పోలీస్ కమిషనర్ మరో అడుగు ముందుకేసి భూ కబ్జారాయుళ్లపై పీడీ యాక్ట్ నమోదుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే నకిలీ జిపిఏలతో భూకబ్జాలకు పాల్పడమే కాకుండా తప్పుడు పత్రాలతో బ్యాంక్ రుణాలను పొందిన భూ కబ్జారాయుడిపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ వి రంగనాథ్ శనివారం పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను కేయుసి ఇన్స్పెక్టర్ అబ్బయ్య పీడీ యాక్ట్ ఉత్తర్వులను నిందితుడికి చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో అందజేశారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ గోపాపూర్ ప్రాంతానికి చెందిన వలబోజు కేదారేశ్వర్ (38), సివిల్ ఇంజనిరింగ్ చేసి తనకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో అవసరమైన వారికి బ్యాంక్ రుణాలకు కావల్సిన పత్రాలను తయారు చేసి అందజేసేవారు. ఇదే సమయంలో విదేశాల్లో వుందే వ్యక్తులకు సంబందించిన స్థలాలను జిపిఏ పత్రాలను తయారు చేసేవాడు. ఈ అనుభవంతో నిందితుడు కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఖాళీ జాగలపై నజర్ వేసి వాటిపై నకిలీ జిపిఏ లను సష్టించి స్థలలాను కబ్జా చేసి అసలు స్థల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తూ, రాజీ అయితే స్థల అసలు యాజమానుల నుండి లక్షల్లో డబ్బులు గుంజేవాడు. అంతే కాకుండా నిందితుడు తయారు చేసిన నకిలీ జిపిఏ పత్రాలతో పాటు బ్యాంక్ రుణాలకు అవసరమైన తప్పుడు పత్రాలను బ్యాంక్‌కు అందజేసి పెద్ద మొత్తం బ్యాంక్ రుణాలు పొందాడు. ఈ కబ్జారాయుడిపై పిర్యాదులు రావడంతో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రంగంలోకి టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, కేయుసి పోలీసులు జరిపిన విచారణలో నిందితుడు పాల్పడుతున్న భూ కబ్జాల తీరు వెలుగులోకి రావడంతో పాటు నిందితుడిపై కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం నాలుగు కేసులు నమోదు కావడంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని. ఇకపై ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న, వారిని మోసం చేసిన సహించేది లేదని ఇలాంటి చర్యలకు పాల్పడినవారిపై పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ కబ్జారాయుళ్లను హెచ్చరించారు.

ఓటుకు పదివేలు ఇచ్చినా నిన్ను ఓడించడం ఖాయం

- దళితులు అంటే నీకెందుకు అంత అలుసు
- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి

పరకాల, ఆగస్టు 19, మనం న్యూస్ : ఓటుకు పదివేలు ఇచ్చిన నిన్ను ఓడించడం ఖాయం ధర్మారెడ్డి అని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి శపథం చేశారు పరకాల పట్టణంలోని బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులంటే నీకెందుకు అంత అలసు అని ఏ దళిత బిడ్డకైనా నీవు షేక్ హ్యాండ్ ఇచ్చిన ఫోటో ఉందా అని ప్రశ్నించారు ఎన్నికలకు దళిత ఓట్లు కావాలి కానీ వారి ఫంక్షన్లకు వెళ్లడం నీకు అసహ్యం వారితో మాట్లాడడం నీకు ఇష్టం ఉండదు అలాంటి వారి ఓట్లు నీకెందుకని అన్నారు. నామీద అవాకులు చివకులు విసురుతున్న నీకు ఆ అవసరం రాదని నీవు నియోజకవర్గంలో లేకుండా చేయడమే నా ధ్యేయమని అన్నారు. నీ దుష్ట పరిపాలనను పరకాల ప్రాంతం నుండి దూరం చేసేందుకే నేను ఆ యమధర్మరాజునుండి ఆజ్ఞ తీసుకొని వచ్చానని నిన్ను ఓడించడం ఖాయమని హెచ్చరించారు. రెండు పర్యాయలు నీకు గట్టి పోటీ ఇచ్చే నాయకుడు లేకపోవడంతో నువ్వు గెలిచావని ఎప్పటికీ ఒకే పరిస్తితులు ఉండవని ఈసారి మొలుగూరి బిక్షపతి పరకాల లో ఉన్నాడనే విషయం మర్చిపోవద్దని అన్నారు. నేను ఏ పరిస్థితిలో ఉన్న ఎక్కడ ఉన్న బిజెపి కమలం గుర్తే పరకాలలో ఉంటుందని శపథం చేశారు ఓటుకు పదివేలు ఇచ్చి తులం బంగారం పెడతానే మాటలు నీ అనుచరుతో అంటున్నావని 10000 ఇచ్చి పరకాల నా ఆడబిడ్డలకు ఒక్కొక్కరికి తులం బంగారం పెట్టిన తీసుకొని ఓటు మాత్రం బిజెపికే వేస్తారని అన్నారు. అభివద్ధి ప్రదాత అభివద్ధి ప్రధాత ఆని మీ అనుచరులతో డప్పులు కొట్టుకునే చల్ల ధర్మారెడ్డి ఏం అభివద్ధి చేసినవో తెలపాలని ప్రశ్నించారు రాజకీయ ముసుగులో కాంట్రాక్ట్ పనులు చేస్తున్నావని మీ చుట్టూ ఉన్నవారు కూడా నిన్ను నమ్మే పరిస్థితి లేరని పార్టీని నమ్ముకున్న వారిని నట్టేట ముంచిన ఘనత నీదని తాపతాపకు కొత్త అనుచరులను మారుస్తూ అవసరం తీరాక వాళ్ళని తొక్కుతున్న విషయం ఎవరు మర్చిపోలేదని అన్నారు వచ్చే ఎన్నికలలో నీసత్తా ఏంటో చూపెట్టాలని నిన్ను నియోజకవర్గానికి రాకుండా ఎట్లా తరిమికొట్టాలో పరకాల ప్రజలు ఆలోచిస్తున్నారని అన్నారు. నా రాజకీయ అనుభవంలో ఎంతోమంది రాజకీయ నాయకులను చూశానని నీ అంత స్వార్థపరుడు ఇప్పటివరకు పరకాల నియోజకవర్గంలో లేడని నీ స్వార్థ రాజకీయాలకు ఎంతోమంది యువతీ, యువకులను, దళితులను, బీసీ బిడ్డలను బలి చేస్తున్నవని వారందరూ నీ కపట రాజకీయాలు చూసి నిన్ను బొంద పెట్టేందుకు సిద్ధమైనారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, సర్వాపూర్ ఉపసర్పంచ్ దండు సురేష్, పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల రాంబాబు, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, సీనియర్ నాయకులు కానుగుల గోపీనాథ్, బొచ్చు వరప్రసాద్, బొచ్చు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలి

- తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించిన రేగొండ జర్నలిస్టులు

రేగొండ, ఆగస్టు 19, మనం న్యూస్ : అర్హులైన జర్నలిస్టు లందరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరుతూ రేగొండ మండల వర్కింగ్ జర్నలిస్టులు రేగొండ తహశీల్దార్ సత్యనారాయణ స్వామికి శనివారం వినతిపత్రం అందజేశారు. అక్రిడేషన్, నాన్ అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేలా చొరవ తీసుకోవాలని కోరారు. దీని పట్ల తహశీల్దార్ సానుకూలంగా స్పందించారు. రేగొండ జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను కలెక్టర్ దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా జర్నలిస్టులు పల్నాటి రాజు, రమేష్, భిక్షపతి, ఆనంద్, కమలాకర్, మధు, రాకేష్, రాజు, రణధీర్, బోయిని రాజు, మార్త రాజు, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు..

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

కాటారం, ఆగస్టు 19, మనం న్యూస్ : కాటారం మండలంలోని గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన కొలువురు తిరుపతి గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లతా రాజిరెడ్డి ఏసిపి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు శనివారం రూ 2000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంకణాల శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు తోకల మధుకర్, నాయకులు కంకణాల రఘునందన్ రెడ్డి, కొండేటి విజయ్ ఉన్నారు.

కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి సంక్షేమం శూన్యం

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడి
- గొర్రెకుంటలో పంటనష్టం పరిహారం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..

వరంగల్ టౌన్, ఆగస్టు 19, మనం న్యూస్ : దేశాన్ని, రాష్ట్రాన్ని దశాబ్దాల పాటు పరిపాలించిన కాంగ్రెస్ అభివద్ధిని, సంక్షేమాన్ని పట్టించుకోలేదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపించారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15 వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 592 రైతులకు గాను రూ 44 లక్షల 50 వేలకుపైగా విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అభివద్ధి కుంటుపడిందని దుయ్యబట్టారు. ప్రస్తుతం దేశంలోని పలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పేదల గురించి ఆలోచించడం లేదని ఆరోపించారు. ఆ రాష్ట్రాల్లో రూ 4 వేల పింఛన్, రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. తలాపున గోదావరి పరవళ్లు తొక్కుతున్నా వాటిని సద్వినియోగించుకోవాలన్న సోయి ఎందుకు రాలేదని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్ని, ఇన్నీ కావని పేర్కొన్నారు. కరెంట్, విత్తనాలు, సాగు, తాగు నీటి కొరతలతో సతమతమయ్యారని వెల్లడించారు. రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కేసీఆర్ నేతత్వంలో నాటి సమస్యలన్నీ దశలవారీగా తీరాయని పేర్కొన్నారు. ప్రజలకు మంచిచేయాలనే ఆలోచన ఉంటే సమస్యలను పరిష్కరించవచ్చని సీఎం నిరూపించారని అన్నారు. వైద్యాన్ని, విద్యను ప్రజల ముంగిట్లోకి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల సంక్షేమానికి వారి అభ్యున్నతికి పథకాలు అమలు చేస్తున్నది ఒక్క తెలంగాణనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ చైర్మన్లు, కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లోనవకూడదు

- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- జిల్లా కేంద్రంలో 5 కే రన్

వికారాబాద్, ఆగస్టు 19, మనం ప్రతినిధి: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ఎలాంటి ఒత్తిడి, ప్రలోభాలకు లోను కాకుండా వినియోగించుకుని సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి ఎక్స్ రోడ్డు నుండి ఆలంపల్లి ఎక్స్ రోడ్డు వరకు శనివారం 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

జెండా ఊపి ప్రారంభించారు. 5కే రన్‌లో యువకులు, డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ర్యాలీనీ ఉద్దేశించి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, వర్షానికి కూడా లెక్కచేయకుండా విద్యార్థులు, యువకులు ఉత్సాహంగా పెద్ద ఎత్తున తరలివచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు. వచ్చే నవంబర్ డిసెంబర్ మాసంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును

వినియోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఓటరుగా నమోదు కాని యువకులు ఆగస్టు 21 నుండి సెప్టెంబర్ 19 వరకు తమ పేరును ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. అలాగే ఒక పోలింగ్ స్టేషన్ నుండి వేరొక పోలింగ్ స్టేషన్ కు తమ ఓటును మార్చుకునేందుకు వీలుగా స్థానిక బిఎల్ఓలను, తహసీల్దార్ ను లేదా పోర్టల్ ద్వారా ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల రోజు ప్రభుత్వం ప్రకటించే సెలవు దినాన్ని ఇండ్లకే పరిపాతం కాకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించినందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి రావాలన్నారు. ప్రతి ఒక్క ఓటు ఎంతో విలువైనదని, ఇట్టి ఓటుతో మంచి నాయకున్ని ఎన్నుకుంటే వారు మనకు మంచి సేవలు అందిస్తారని తెలియజేశారు. ఎన్నికల తర్వాత వచ్చే కొత్త ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు పని చేస్తుందని, ఈ అవకాశాన్ని వదులుకోకుండా డబ్బు మధ్యానికి, ఇతర ప్రలోభాలకు లొంగకుండా మంచి నాయకులను ఎన్నుకొనాలన్నారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా యువతి, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున 5కే రన్‌లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకొనాలన్నారు. గత ఎన్నికలలో రాష్ట్ర మొత్తంలో 73 శాతం ఓట్లు పోలవగా, జిల్లాలో మాత్రం76 శాంతం ఓట్లు పోలైనట్లు తెలిపారు. ఈసారి ఎన్నికలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొని, రాబోయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకొని జిల్లాలో 80 శాతం కంటే ఎక్కువ ఓటింగ్ శాతం పెంచాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరితో ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుక దేవి, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి హనుమంతరావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం,ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోజెస్, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, ఏపీడి నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీలను మోసం చేసేందుకు కుట్ర బీసీలను మభ్యపెట్టి విగ్రహాలు వేడుకలు

- దొరలు మళ్లీ రాజ్యాధికారం
- దొరలగడి నుంచి తాండూరు ని కాపాడాలి
- బీఎస్పీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం
- తాండూరు అసెంబ్లీ ఇంచార్జి దొరిశెట్టి సత్యమూర్తి

తాండూరు ఆగస్టు 19, మనం న్యూస్: బీసీలను మోసం చేసేందుకు అగ్నవర్ణ నాయకులు కుట్ర చేస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) తాండూరు అసెంబ్లీ ఇంచార్జ్ సత్యమూర్తి దొరిశెట్టి విమర్శించారు. బీసీలను మభ్యపెట్టి విగ్రహాలు వేడుకలు, జయంతులను చేస్తూ దొరలు మళ్లీ రాజ్యాధికారం చేజిక్కేందుకు రాజకీయాలు చేస్తున్నారని,ఇది బీసీలందరూ గమనించి ఏకం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ తాండూరు అసెంబ్లీ ఇంచార్జి దొరిశెట్టి సత్యమూర్తి అన్నారు. శనివారం బీఎస్పీ పార్టీ తాండూరు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీఎస్పీ పార్టీ తాండూరు అసెంబ్లీ ఇంచార్జి దొరిశెట్టి సత్యమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో బీసీలు అంతా ఏకం కావాల్సిన అవసరం ఎంతగానో ఉందని అన్నారు. స్థానిక దొరలు బీసీలను మభ్యపెట్టి రాజ్యాధికారం కోసం జయంతి వేడుకలను, విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఇందుకు నిదర్శనం తాండూరు లో జరిగిన శ్రీ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలే అని అన్నారు. గతంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ దిమ్మె కూల్చివేచినప్పుడు ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అప్పుడు ఎలాంటి

చర్యలు తీసుకొని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఇప్పుడు బీసీ నాయకులను విడగొట్టి బీసీ నాయకుల చేతనే పాపన్న గౌడ్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగిందని అన్నారు. రాజ్యాధికారం కోసమే దొరలు బీసీలా వర్గాలపై రాజకీయం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో ఎక్కడలేని విధంగా తాండూరు లోనే అంబేద్కర్, శివాజీ వంటి విగ్రహాలు ఏర్పాటు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇదంతాయు మళ్లీ బీసీలను అణగదొక్కి రాజ్యాధికారం దక్కించుకోవడం కోసమే దొరలు చేస్తూన్నరని అన్నారు. బిసిలు అంతా గమనించాలని, బీసీలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దొరల గడి నుంచి తాండూరు ప్రాంతానికి కాపాడాలని అన్నారు. బీసీల అందరికీ సుమిచితస్థానం కల్పించే ఏకైక పార్టీ బీఎస్పీ పార్టీ అని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం అందించే ది బహుజన పార్టీ అని అందుకు బహుజన పార్టీని ఆదరించాలని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని ఆదరించి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ నాయకులు సోమిశెట్టి జగదీశ్వర్, కృష్ణయ్య గౌడ్,అంజద్, సల్మాన్,నవీన్, కృష్ణ కుమార్ తదితరులు ఉన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులు రాజీపడేలా చూడాలి

- పోలీసు,ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి
- జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్మన్ కె. సుదర్శన్ సమన్వయ సమావేశం

వికారాబాద్, ఆగస్టు 19, మనం ప్రతినిధి : వచ్చేనెల 9 న జరిగే జాతీయ లోకదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి. కె. సుదర్శన్ అన్నారు. శనివారం నాడు వికారాబాద్ జిల్లాకోర్ట్ ఆవరణలో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి, పోలీసు అధికారులతో కలసి సమన్వయ సమావేశాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చెర్మెన్ కె. సుదర్శన్ నిర్వహించారు.సెప్టెంబర్ 9 న జరిగే జాతీయ లోకదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు రాజీపడే విదంగా చూడాలని న్యాయమూర్తి తెలిపారు.ఇందులో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, భార్య భర్తల కేసులు, కుటుంబ తగాదాలు కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మెయింటెనెన్స్ కేసులు, మోటార్ వెహికల్ ప్రమాద కేసులు బ్యాంకుల్లో అప్పు తీసుకుని అవి కట్టక వడ్డీపేరుక పోయిన వాటిని కూడా ఈ లోకదాలత్‌లో రాజికుదుర్చుకోవచ్చని తెలిపారు.సివిల్ తగాదా కేసులు కూడా రాజీ కుదుర్చుకోవచ్చని, రాజీ చేసుకుంటే వారు కట్టిన కోర్టు ఫీజు వాపసు చేయటం జరుగుతుందని తెలియజేసారు. అదేవిదంగా తెలిసి తెలియ

క చేసిన చిన్నచిన్న తప్పులవల్ల కేసులయ్యి కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ సమయాన్ని హృద చేసుకుంటున్నామని అనుకుంటున్న వారికి కూడా తమతప్పు ఒప్పుకున్నట్లయితే వారికి జరిమానా ఉంటుంది అది కట్టినట్లు అయితే వారిపై ఉన్న కేసులు తొలగించడం జరుగుతుందని అన్నారు. ఇందులో ఆబ్కారీ శాఖలో కూడా రాజి పడదగ్గ కేసులను కూడా లోకదాలత్ ద్వారా రాజీపడవచ్చు అని అన్నారు.అంతే కాకుండా పోలీసుల ద్వారానే కాకుండా సంబంధిత అధికారులకు కూడా తెలుపడము జరిగినది. కేసులు రాజీ చేసుకోవాలని ఎదురు చూస్తున్న వారికి ఇది ఒక చక్కటి అవకాశమని అన్నారు. జిల్లలో అధిక సంఖ్యలో కేసులను రాజీపడే విదంగా చూడాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె .సుదర్శన్ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఒకటవ అదనపు న్యాయమూర్తి చంద్రకిషోర్ ప్రిన్సిపల్ జూనియర్ న్యాయమూర్తి కె శ్రీకాంత్ వికారాబాద్ ఎస్పి కోటిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ రాజేశ్వర్, అన్వేష్ సింగ్, సమీన బేగం వికారాబాద్ డి.ఎస్.పికే. నర్సింహులు, తాండూర్ డి.ఎస్.పి జి. శేఖర్ గౌడ్, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్స్ ఎస్ ఐ.లు . మరియు కోర్ట్ కానిస్టేబుల్ లు .లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వెంకటేష్ పాలుగొన్నారు.

కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

పరిగి ఆగస్టు 19, మనం న్యూస్: కుటుంబ కలహాలతో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన పరిగి మండలము గ్రామము ఇబ్రహీంపూర్‌లో చోటుచేసుకుంది గ్రామానికి చెందిన శిరీష అదే గ్రామానికి చెందిన నరేష్ రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు ఈ క్రమంలో నరేష్ మధ్యనికి బానిసై జులాయిగా తిరగడంతో శిరీష మనస్థాపం చెంది ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది శిరీష తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బషీరాబాద్‌లో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

బషీరాబాద్ ఆగస్టు 19, మనం న్యూస్: బషీరాబాద్ మండలంలో శనివారం రోజు ఫోటోగ్రాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ184వ దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఫోటోగ్రాఫర్ పితామహుడు లూయాస్ డాగురి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు వాటర్ బాటిల్, మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బంధువులకు అల్పాహారం పండ్లు పంపిణీ చేశారు అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్, కార్యదర్శి రాము, సీనియర్ ఫోటోగ్రాఫర్ అంబదాస్, ఫోటోగ్రాఫర్ జగదీష్, దినేష్ ,మహేష్, నరేష్, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఒక తీపి జ్ఞాపకానికి ముందుగా గుర్తొచ్చేది ఫోటోనే, ఎన్నో విలువైన జ్ఞాపకాలను ఎప్పటికీ మన కళ్ళ ముందు ఉంచేదే ఫోటో ఇంతకుముందు ఫోటోలకు ఇప్పటి ఫోటోలకు చాలా వ్యత్యాసం ఉంది. ఇప్పటి పరిస్థితుల్లో దిగిన వెంటనే ఫోటో ఇవ్వడం జరుగుతుంది ఒకప్పుడు ఈ విధంగా ఉండేది కాదు టెక్నాలజీ పెరిగినప్పుడు నుంచి ఫోటోగ్రాఫర్ గ్రాఫిక్స్ చాలా పెరిగిపోయిందని అన్నారు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మా అసోసియేషన్ తరపునుంచి విద్యార్థులకు వాటర్ బాటిల్ పేదలకు అల్పాహారం పండ్లు పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

మెనూ తప్పనిసరిగా అమలు చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్ ఆగస్టు 19, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వికారాబాద్ నియోజకవర్గ ఎస్సీ, ఎస్టి, బిసి,వసతి గృహాల సలహా సంఘం సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని,జిల్లాస్థాయి మరియు డివిజన్ స్థాయి అధికారులు వసతిగృహాలను సక్రమంగా పర్యవేక్షణ చేయాలన్నారు.వసతి గృహములలో మౌలిక వసతులు సక్రమంగా ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులకు అందించే అన్ని రకముల సదుపాయాలలో వసతులు సకాలంలో అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహలలోని విద్యార్థులు అందరికీ చదువు విషయంలో కూడా హాస్టల్ వార్డెన్లు వ్యక్తిగత శ్రద్ధ వహించి వారి ఆరోగ్యము మానసిక వికాసము అభివృద్ధి గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్సిడిఓఎన్, మల్లేశం, ఎస్ డబ్ల్యూఓ ఉమాపతి, ఏబిసిడబ్ల్యూఓ ఎన్, భీమ్ రాజ్ మరియు వసతి గృహముల వార్డెన్లు పాల్గొన్నారు.– అందరికి ఆరోగ్యం ఇంటింటా ఆనందం,– వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, వికారాబాద్ మండల పరిధిలోని మైలార్ దేవరంపల్లి గ్రామంలో చేవెళ్ల ఎంపీ గౌరవ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి,ప్రజల కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన చేవెళ్ల ఆరోగ్య రథం ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ సారధ్యంలో ప్రతి పల్లెకు అభివృద్ధి ఫలాలు

- ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాల అమలు
- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

వికారాబాద్, ఆగస్టు 19, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి సమక్షంలో మర్పల్లి మండల పరిధిలోని కోట్ మర్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు టి.పుల్లమ్మ నాయకులు బాలకృష్ణ,గొల్ల రాములు యాదవ్, గొల్ల సురేష్ యాదవ్, చాకలి మల్లయ్య, మాజీ వార్డు సభ్యులు బి, పాండు బీజేపీ పార్టీ నుండి జే,దశరథం, బీఎస్పీ పార్టీ నుండి బేగరి ప్రశాంత్,పి,జై కుమార్ వారి అనుచరులు కాంగ్రెస్, బిఎస్పి,బిజెపి నుండి 70 మంది భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.వికారాబాద్ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, భారత రాష్ట్ర సమితి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రేపు బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకి చెక్కుల పంపిణీ

- బీసీ బాంధవుడు సీఎం కేసీఆర్
- కులవృత్తులను ప్రోత్సహిస్తున్న సీఎం కేసీఆర్
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

మణుగూరు, ఆగస్టు 19 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రంలో ఈనెల 21వ తేదీ నాడు ఉదయం 10 గంటలకు పినపాక నియోజకవర్గం లోని 300 మంది బీసీ కులవృత్తులు చేస్తున్న లబ్ధిదారులకి పూర్తిస్థాయి సబ్సిడీతో లక్ష రూపాయల చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతా రావు మాట్లాడుతూ బీసీ కులాస్తుల జీవితాలలో రాష్ట్ర ప్రభు త్వం వెలుగులు నింపుతున్నదని అన్నారు, కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకు వచ్చేలా బిఆర్ఎస్ సర్కార్ కృషి చేస్తున్నదఅన్నారు, బడుగు బలహీన వర్గాల వారికి సీఎం కేసీఆర్ అనేక రకాల పథకాలను ప్రవేశపెడుతున్నారు అన్నారు, వృత్తిదారులను ఆర్థికంగా ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ పూర్తిస్థాయి సబ్సిడీతో లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు, సమైక్య పాలనలో బీసీల అభివృద్ధి వారి సంక్షేమం గురించి ఆలోచించ లేదన్నారు పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో దళితులు బలహీన వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు తెలిపారు, బిసి కులవృత్తులను ఆదుకునేదెందుకు లక్ష రూపాయల చొప్పున పూర్తి సబ్సిడీతో అందిస్తున్నట్లు తెలిపారు, పేదల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్న సీఎం కేసీఆర్‌ని బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు, రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతకి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కి ప్రజలు అండగా ఉండాలని కోరారు, దేశంలో ఎక్కడా లేనివిధంగా బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం కేసీఆర్ అందులో భాగంగానే చేతివృత్తిదారులకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

'మనం' కథనానికి స్పందన

- రోడ్డుపై గుంతను పూడ్చివేయించిన అధికారులు

చిగురుమామిడి, ఆగస్టు 19 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో రోడ్డుపై ప్రమాదకరంగా పరిణమించిన గుంత గురించి 'నడి రోడ్డుపై డ్రైనేజీ గుంత.. పొంచి ఉన్న ప్రమాదం' పేరిట 'మనం' ప్రచురించిన కథనానికి అధికారుల నుంచి స్పందన వచ్చింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డులో ప్రమాదకరంగా పరిణమించిన డ్రైనేజీ గుంత వల్ల ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సమస్యలపై 'మనం' ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన విషయం విదితమే. దీనికి ఎట్టకేలకు స్పందించిన గ్రామపంచాయితీ అధికారులు, సిబ్బందిని పురమాయించి శనివారం ఆ గుంతను పూడ్చివేయించారు. ఈ సందర్భంగా తాము పడుతోన్న ఇబ్బందులను వెలుగులోకి తెచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేసిన 'మనం'కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

వరాల జల్లు...కురిసేనా..?

- సిఎం కేసిఆర్ హామీలపై ప్రజల్లో ఉత్కంఠ
- నాలుగుదిక్కుల నూతన భవనాలు ప్రారంభోత్సవం
- ఇప్పటికే కట్టుదిట్టంగా పోలీస్ బందోబస్తు
- భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్న ముఖ్యమంత్రి
- సిఎం రాకకు సర్వం సిద్ధం

సూర్యాపేట ఆగ స్టు 19 మనం ప్రతినిధిః రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావు నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటిస్తున్న సందర్భంలో అటు అధికార యంత్రాంగం, ఇటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరవుతున్న నేపథ్యంలో గులాబి పార్టీ శ్రేణుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొలాహలం కన్పిస్తుంది..... జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారులన్ని ప్లెక్సీలు, వాల్ పోస్టర్లతో, బారాస జెండాలతో గులాబి తోరణాలతో నిండిపోయింది..... ఎన్నికలు సమీపిస్తుండటంతో ఈ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది..... ఇక్కడి నుండే ఎన్నికల సమర శంఖరావం మోగిస్తారనే అభిప్రాయంతో పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.... దీనితో పాటు గతంలో కేసిఆర్ జిల్లాకు ఇచ్చిన హామీలను నేరవేర్చేక్రమంలో మరిన్ని జిల్లాకు వరాల జల్లులు కురిపిస్తారనే ఆత్రుతతో పార్టీ శ్రేణులు ఎదురు చూస్తున్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అత్యంత సన్నిహితుడుగా కుడిబుజం లాంటి మంత్రి జగదీష్‌రెడ్డి అనుకున్న విధంగానే పేటను నూతన జిల్లాగా ఏర్పాటు చేసుకుని నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలను కేసిఆర్ చూపించి తనదైన శైలీలో ముందుకెళుతున్నారని, పార్టీ నాయకులు అభిప్రాయ పడుతున్నారు.... ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటేడ్ మార్కెట్ రూ. 30.50 కోట్లు, కలెక్టరేట్ భవనం రూ. 65.00 కోట్లు, ఎస్పీ కార్యాలయం రూ. 38.50 కోట్లు, మెడికల్ కళాశాల రూ. 150. 00 కోట్లతో పాటు బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది..... అధనపు ఎస్పీలు 7, డిఎస్పీలు 24, సిఐలు 95, ఎస్సైలు 300, ఎఎస్సై, హెడ్ కానిస్టేబుల్ 400, పిసిలు 1300, మహిళా పోలీసులు 130, హోం గార్డులు 350, బాంబ్ స్క్వాడ్ 8, డాగ్ స్క్వాడ్ టీమ్ 5, స్పెషల్ టీమ్ 19, రోప్ పార్టీలు 6 మందితో ముఖ్యమంత్రి ప్రయాణించే పలు రహదారులలో తమ స్వాధినంలోకి తీసుకుని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి, పారిశుధ్యం, గుంత లమయమైన రోడ్లను పూడ్చివేసి సుందరంగా పట్టణాన్ని తీర్చిది ద్దారు.. వీటన్నింటిని ప్రారంభించిన అనంతరం నూతన వ్యవసాయమార్కెట్ సమీపంలో కొన్ని ఎకరాలలో సూమారు 2 లక్షల మంది ప్రజలు పాల్గొనే సభలో సిఎం మాట్లాడేందుకు సభ ప్రాంగణాన్ని సిద్ధం చేశారు..... మంత్రి జగదీష్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ సభ కార్యక్రమాలను ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కూమార్, పైళ్ల శేఖర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి దగ్గరుండి అన్ని పర్యవేక్షిస్తున్నారు..... మహిళల కొరకు ప్రత్యేక గ్యాలరీని సిద్ధం చేశారు..... ఇప్పటికే ఎమ్మెల్యేలు మండల, గ్రామాల వారిగా జనసమీకరణకు భారీ ఎత్తున తరలించేందుకు గత మూడు రోజుల నుండి ప్రజా ప్రతినిధులతో కలిసి సమావేశాలను నిర్వహిస్తు, ప్రతి గ్రామానికి 14వేల మందికి తగ్గకుండా సభకు రంపించేందుకు ముమ్మర కసరత్తు చేస్తున్నారు.

ఎస్ఐ ఫలితాలలో ఉద్యోగం సాధించిన మౌనికకు సన్మానం

గరిడేపల్లి,ఆగస్టు19,మనంన్యూస్ః మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన మణికంటి మౌనిక ఇటీవల విడుదలైన ఎస్ఐ ఫలితాలలో ఉద్యోగం సాధించడం పట్ల శనివారం బీఎస్పీ మండల పార్టీ ఆధ్వర్యంలో మౌనికను వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. బీఎస్పీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబానికి చెందిన మౌనిక ఎస్ఐ ఉద్యోగం సాధించడం గర్వించదగ్గ విషయమని పట్టుదల ఉంటే ఏమైన సాధించవచ్చు అని నిరూపించిన మౌనికను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు వెంకటేశ్వర్లు, ఉపేందర్, నర్సింహరావు, రామస్వామి, వీరాంజి, నవీన్‌కుమార్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ కార్మికులపై ప్రభుత్వ వైఖరి సరికాదు

హుజూర్‌నగర్, ఆగస్టు19, మనం న్యూస్ః గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైం దని వారిని జీపీ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామ పంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

త్వరలో కాంగ్రెస్‌లో చేరుతా..

- ఆర్మూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తా
- గోదావరి సీడ్స్ యజమాని మహిపాల్ రెడ్డి

ఆర్మూర్, ఆగస్టు 19 (మనం న్యూస్)ః త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు గోదావరి సీడ్స్ యజమాని, ఎర్రజొన్నల వ్యాపారి కూనింటి మహిపాల్ రెడ్డి ప్రకటించారు. శనివారం అంకాపూర్‌లోని గోదావరి సీడ్స్ కంపెనీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్మూర్ ప్రాంతంలో గత 33 సంవత్సరాల నుంచి విత్తనాల వ్యాపారం చేస్తూ రైతులకు సేవ చేస్తున్నానని, గ్రామాల్లోని రైతులు, ప్రజలతో తనకున్న సంబంధాలతో గత రెండు నెలల నుంచి సర్వే చేసి అందరి అభిప్రాయం ప్రకారం కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర తో కాంగ్రెస్ పార్టీ బలోపేతమైం దన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తోనే సుపరిపాలన, అభివృద్ధి సాధ్యమవుతుందని, అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు తనకు అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని మహిపాల్ రెడ్డి హామీనిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటానని చెప్పారు.

వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశువుల వార్డు ప్రారంభం

హుజూర్‌నగర్, ఆగస్టు19, మనం న్యూస్ః పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశువుల వార్డును శనివారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... వైద్యరంగంలో మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిందని, ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు తీర్చిదిద్దుకున్నాయన్నారు. ప్రస్తుతం సర్కారు దావఖాణా అంటే కార్పొరేట్ వైద్యం అనేలా ప్రతిఒక్కరి మనసులో ఉందన్నారు. గతంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య తక్కువగా ఉండేదని, ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వసతులు సమకూరడంతో డెలివరీకి వచ్చే వారి సంఖ్య పెరగడమే కాకుండా 70శాతం పైన నార్మల్ డెలివరీలు కావడం సంతోషకరమన్నారు. పట్టణా లలో, పల్లెలలో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్యసేవల ందిం చేందుకు తెలంగాణ ప్రభుత్వం పల్లె బస్తీ దవాఖాణా లను ఏర్పాటు చేసిందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డిల సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. ఆదివారం సూర్యపేటలో జరగనున్న సీఎం కేసీఆర్ సభకు హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. కరణ్‌కుమార్, డా. ప్రవీణ్‌కుమార్, డా. రవికుమార్, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

సిఎం కేసిఆర్ సభను విజయవంతం చేయాలి

పెన్ పహడ్ 19 మనం న్యూస్ః నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించే సిఎం కేసిఆర్ ప్రగతి నివేధిక సభకు వేల సంఖ్యలో ప్రజలుపాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని జానారెడ్డి నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సభకు మండల వ్యాప్తంగా రైతులు, నాయకు లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొంగరి యుగేంధర్, మామిడి అంజయ్య, సీతారాం, జానకీరాం, సత్యనారాయణ, రజిని, సుధాకర్, షరీఫ్, నాగార్జున, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి

హుజూర్‌నగర్,ఆగస్టు19,మనంన్యూస్ః నేడు సూర్యపేట జిల్లా కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హజరవుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ హజరవుతున్నారని అనంతరం నిర్వహించనున్న సభకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు హుజూర్ నగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి సూర్యపేటలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు అధిక సంఖ్యలో హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, డా. కేఎల్ఎన్‌రెడ్డి, గుండా బ్రహ్మారెడ్డి, బెల్లంకొండ అమర్, నియోజకవర్గ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సోమగాని ప్రదీప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అనిల్ కుమార్‌కు ఘన సన్మానం

ఆర్మూర్, ఆగస్టు 19 (మనం న్యూస్)ః నిజామాబాద్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధిగా నియమితులైన జెస్సు అనిల్‌కుమార్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శనివారం అంకాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన మోర్చా మాజీ అధ్యక్షులు కొర్ర గంగాధర్, గోవింద్ పేట్ సొసైటీ వైస్ చైర్మన్ తూర్పు రాజు, బిజెపి ఆర్మూర్ పట్టణ ఉపాధ్యక్షులు ధోండి ప్రకాష్, పట్టణ కార్యదర్శి పులి యుగంధర్, ఓబీసీ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి మిర్యాల్‌కార్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘణంగా ఫోటోగ్రఫి దినోత్సవం

తిరుమలగిరి ఆగస్టు 19 మనం న్యూస్ః ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఫోటో, విడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ డాగురే చిత్రపటాని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్‌ను కలిసి ఆ సంఘం అసోసియేషన్ సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంగురి యాదగిరి, జిల్లా కోశాధికారి లాల్, సభ్యులు జలగం వేణు, నరేష్, శ్యామ్, గౌతమ్, రమేష్, కిష్టునాయక్, సాయి గౌతమ్, శ్రీరాములు, సుదీర్, భాస్కర్, గంగాధర్, ఆశోక్, శ్రీనివాస్, అంజు, పరుషరాములు, ప్రవీణ్, శ్రీను, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పేదవారికి ఆపద్బాంధవుడు రాజు గౌడ్

- ఆడబిడ్డ వివాహానికి పుస్తెమట్టెలు అందజేత

జిన్నారం, ఆగస్టు 19, మనం న్యూస్ః జిన్నారం మండలంలోని దువ్వాగుంట గ్రామానికి చెందిన పెయటా పెంటమ్మ కుమార్తె వివాహం సందర్భంగా కుటుంబ సభ్యులు శ్రీనివాస్ జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాలాల్ రాజుగౌడ్‌కు సమాచారం అందించారు. వెంటనే ఆయన స్పందించి కె.ఆర్.జి. యువసేన సభ్యులతో తనవంతు సహాయంగా పెంటమ్మ కుమార్తె వివాహానికి పుస్తెమట్టెలును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కుమార్తె వివాహం సందర్భంగా రాజు గౌడ్ తమవంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ ముదిరాజ్, గోపాల్ గౌడ్, రాందాస్ కొరుపల్లి మల్లేష్, లక్ష్మణ్, రాజు, అరుణాచలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ యుద్ధ భేరి సభను జయప్రదం చేయండి

పెన్‌పహాడ్ ఆగస్టు 19 మనం న్యూస్ః ఈ నెల 25న హైదారాబాద్‌లో నిర్వహించే యాదవ యుద్ధబేరి సభను విజయవంతం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక జిల్లా గౌరవ సలహాదారుడు ఆవుల అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని మాచారం గ్రామంలో సంఘం ఆధ్వర్యంలో సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... యాదవులంతా ఐకమత్యంతో కలిసి పోరాడి తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొరివి సతీష్, సైదులు, రమేష్, గురునాథం, సైదులు, నాగరాజు, చౌడయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

జిన్నారం, ఆగస్టు 19, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సి పాలిటీ పరిధిలోని గాంధీ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించ నున్న పిహెచ్‌సి సబ్ సెంటర్‌కు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలను తీసుకువస్తుందన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ సబ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుంద న్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ చంద్రారెడ్డి ఎమ్మె ల్యే మహిపా ల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సంగారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి, హనుమంత్‌రెడ్డి, బొల్లారం మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్ చంద్రయ్య గోపాల మ్మ, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యాదిరెడ్డి, బిఆర్‌టియు నాయ కులు వరప్రసాద్‌రెడ్డి, పాస్టర్లు శంకర్, అబ్రహం, స్థానికులు నర్సింహ, కుమార్, రాజు, అంజయ్య, విశ్వ, అమీర్, గయాబ్ అధికారులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి చేసిన పోలీసులు....?

తిరుమలగిరి ఆగస్టు 19 మనం న్యూస్ః మండల పరిధిలోని తాటిపాముల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారంతో పోలీసులు స్థావరాలపై శుక్రవారం అర్ధరాత్రి సమయంలో దాడి చేసి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి వారి వద్దనుండి సూమారు రూ. 25వేలను స్వాధీనం చేసుకుని వదిలేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఎఎస్సై జగన్ మోహన్‌రెడ్డిని వివరణ కోరడానికి చరవాణికి చేయగా స్పందించలేదు.

పెద్దపల్లి గ్యాంగ్ రేప్ 'దిశ' కంటే దారుణం

- నలుగురు గ్యాంగ్ రేప్ చేశారని బాధిత బాలిక చెప్పినా చర్యలేవి?
- సూసైడ్ పేరుతో కేసును నీరుగార్చే కుట్ర
- సిఎంఓ, మంత్రి నుండి వస్తున్న ఒత్తిళ్లతో పోలీసులు పనిచేయలేకపోతున్నారు
- కనీస మానవత్వం లేకుండా కేసును నీరుగారుస్తారా?
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాల్సిందే
- దోషులను కఠినంగా శిక్షించేదాకా వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19, (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లాలో మైనర్ బాలికపై జరిగిన గ్యాంగ్ రేప్ దిశ ఘటన కంటే దారుణమైందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. మైనర్ బాలికను దారుణంగా మానభంగం చేసినప్పటికీ కనీస మానవత్వం లేకుండా కేసును నీరుగార్చేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. తనను నలుగురు యువకులు గ్యాంగ్ రేప్ చేశారని స్వయంగా ఆ బాలిక చెప్పిన ఆడియో బయటకు వచ్చినా పట్టించుకోని పోలీసులు. అమ్మాయి సూసైడ్ చేసుకుందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సిఎంఓ నుండి వచ్చిన సంకేతాలు, మంత్రి పేషీ నుండి వచ్చిన ఆదేశాలతో కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దోషులను కఠినంగా శిక్షించేదాకా ఈ కేసును వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శనివారం బండి కరీంనగర్‌లోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పొట్ట చేతపట్టుకుని పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట శివపార్వతి నగర్‌కు మధ్య ప్రదేశ్ నుంచి వలస వచ్చి కూలీ పనులు చేసుకుంటున్న 15 ఏళ్ల మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ చేసి చంపితే, కేసును సూసైడ్ గా చెబుతూ నీరుగార్చే కుట్ర జరుగుతోందన్నారు. రాష్ట్రంలో అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం వాటిని సర్వసాధారణంగా భావిస్తోందని వ్యాఖ్యానించారు. ఆ మైనర్ బాలిక సూసైడ్ చేసుకుందని చెబుతున్న పోలీసులు, అసలా అమ్మాయి ఎందుకు సూసైడ్ చేసుకుంది? దీనికి కారణమెవరు? అన్న విషయమై ఎందుకు విచారణ జరపడం లేదని, విచారణ జరిపితే ఈ విషయాలను ఎందుకు బయటపెట్టడం లేదని సంజయ్ ప్రశ్నించారు. తనను నలుగురు గ్యాంగ్ రేప్ చేశారని స్వయంగా ఆ మైనర్ బాలిక చెప్పిన ఆడియో బయటకు వచ్చినప్పటికీ, దీనిని ఎందుకు కప్పిపుచ్చాలనుకుంటున్నారన్నారు. గ్యాంగ్ రేప్ నిందితుల తరపున ఓ రియల్టర్ కేసును మాఫీ చేయించేందుకు కుట్ర చేస్తున్నాడని, అందులో భాగంగానే సీఎం ఓ నుండి వచ్చిన సంకేతాలతోపాటు హోంమంత్రి పేషీ నుండి వచ్చిన ఆదేశాలతోనే పోలీసులు కేసును మాఫీ చేస్తున్నారని ఆరోపించారు. అమాయక మైనర్ బాలికపై అత్యాచారం జరిగితే ఆ కేసును నీరుగార్చాలని చూస్తే పుట్టగతులుండవని, పాపం తగులుతుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వం బరితెగించి వ్యవహరిస్తోందని, కేసును మూసివేసేందుకు మైనర్ బాలిక తల్లిదండ్రులను భయపెట్టి రేప్ జరగలేదని, సూసైడ్ జరిగిందని చెప్పించినా ఆశ్చర్యం లేదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఇంతటితో వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎంత మందిని మేనేజ్ చేసినా వాస్తవాలు బయటకు రాక తప్పదని, ఈ విషయాన్ని మధ్యప్రదేశ్ సీఎం దృష్టికి తీసుకెళ్లి, దోషులను శిక్షించేదాకా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఆయన వ్యాఖ్యానించారు. నిక్కచ్చిగా వ్యవహరిస్తున్న పోలీసులను పనిచేయనీకుండా సిఎంఓ నుండి ఒత్తిళ్లు వస్తున్నాయని, తెలంగాణలో హిందూ అమ్మాయిలను చంపినా, రేప్ చేసినా పట్టించుకోవడం లేదని, మతంతో సంబంధం లేకుండా మానవత్వంతో ఆలోచించలేరా? ఈ కేసు వెనుక పెద్ద రియల్టర్ తోపాటు ఓ మంత్రి జోక్యం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి, దోషులను అరెస్ట్ చేయడంతోపాటు దీనివెనుక ఉన్న కుట్రదారులను శిక్షించాలని సంజయ్ డిమాండ్ చేశారు.

కాసాని జ్ఞానేశ్వర్ జన్మదిన వేడుకలు

సిరిసిల్ల అర్బన్, ఆగస్టు 19, (మనంన్యూస్): టిటిడిపిరాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ 69 వ జన్మదినం సందర్భంగా సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కాసాని జ్ఞానేశ్వర్ అధ్యక్షతన తెలంగాణాలో పార్టీ అభివృద్ధి కోసం నాయకులు కార్యకర్తలు పాటుపడాలని రానున్న ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ నేల 23 నుండి బస్సు యాత్ర చేపట్టనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షుడు రంగు శేషాచలం గౌడ్,బీసీ సెల్ అధ్యక్షులు బింగి వేం కటేశం, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మోతె రాజిరెడ్డి,శ్యాగ ప్రశాంత్, శ్రీనివాస్, అభిషేక్, సోనూ తదితరులు పాల్గొన్నారు..

ఘనంగా శ్రావణ మాస ఉత్సవాలు

మంచిర్యాల, ఆగస్టు 20, (మనం న్యూస్): మంచిర్యాల పట్టణంలో ఉన్న శ్రీ విశ్వనాథ ఆలయం లో శ్రావణ మాస ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ప్రతి రోజు భక్తులు అధిక సంఖ్య లో ఆలయానికి విచ్చేసి అర్చనలు, అభిషేకాలు చేస్తూ భక్తి శ్రద్ధ లతో పూజలు చేస్తున్నారు. ఈ నెల 28, సెప్టెంబర్ 4 మరియు 5 వ మహాన్యాసాక పూర్వ రుద్రాభి షేకాలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని అనంతరం అన్నపూజ, మంగళ హారతి మంత్ర పుష్పం జరిపి సాయంత్రం 7 గంటలకు అర్చనలు, హారతులు ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేస్తామన్నారు. ఈనెల 25 న శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం, కుంకుమ అర్చన లు ఉంటాయని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నాలని కోరారు. గుడి అర్చకులు సంగనభట్ల నరహరి శర్మ, వామన భట్ల శ్రీకేష్ శర్మ ల ఆధ్వర్యంలో పూజలు జరుగుతున్నాయని భక్తులు పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలనిఆలయం ఇ. ఓ. ముక్త రవి తెలిపారు.

అగ్రికల్చర్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ యూనియన్ ఎంప్లాయిస్ నూతన కమిటీ ఎన్నిక

జమ్మికుంట, ఆగస్టు 19, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల అగ్రికల్చర్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ యూనియన్ ఎంప్లాయిస్ నూతన కమిటీని శనివారం గ్రేన్ మార్కెట్ ప్రాంగణంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వంగ లింగారెడ్డి, ఒల్లాల మురళి, దొడ్డే కుమారస్వామి, ఉప్పల్ మహేందర్ రెడ్డి, అధ్యక్షులుగా అంబాల రజనీకాంత్, ఉపాధ్యక్షులుగా కడిపిటికొండ తిరుపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా సాగర్ల సంపత్, కోశాధికారిగా పైసా రాజేష్, ప్రచార కార్యదర్శిగా కొత్త మండి కృష్ణ,కమిటీ సభ్యులుగా బండి సాంబరాజు, సుంకరి కిరణ్ రెడి, కరట్లపల్లి రాజు, పడికటి చిరంజీవి ,ఏడై రాజు, తంగెళ్ళ రాజు సంఘ సమక్షంలో వీరిని ఎన్నుకున్నారు. ఈ పదవి కాలం రెండు సంవత్సరాల పాటు ఉంటుందని వారు తెలిపారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

- కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ-పూర్ణచందర్

రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 19, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణం లోని 17వ వార్డులో ప్రభుత్వం నుండి మంజూరైన రిలీఫ్ ఫండ్ చెక్కు రూ. 9వేల 5వందల రూపాయలను శనివారం కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ-పూర్ణచందర్ చెందిన లబ్ధిదారు స్వర్గం లావణ్యకు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ-పూర్ణచందర్ మాట్లాడుతూసిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని అన్నారు. ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఇట్టి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కు అందుకున్న లబ్ధిదారులు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, కౌన్సిలర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

శంకరపట్నం, ఆగస్టు 19, (మనం న్యూస్): శంకరపట్నం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను శంకరపట్నం మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలం లోని మార్కెట్ యార్డులో శనివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచా రు. ఈ కార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మా జీ గౌరవ అధ్యక్షులు దొనికల రాజయ్య, మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు చౌడమల్ల సంపత్ ,ప్రధాన కార్యదర్శి బోంగోనికు మార్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేష్, మనోచారి, సలహాదారుడు గాజుల స్వామి, సహాయ కార్యదర్శి, ములు గురు, రాజేశం ప్రచార కార్యదర్శి ఎండి అజీమ్, కార్యవర్గ సభ్యు లు సుద్దాల కుమార్, తాళ్లపల్లి సునీల్, రవీందర్, మాతంగి పవ న్, బొజ్జ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 మంది యువకులు

- కండువా కప్పి, ఆహ్వానించిన ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ఆగస్ట్ 19, (మనం న్యూస్): వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి గ్రామానికి చెందిన 50 మంది యువకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో యువకులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను వల్ల కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు చూసున్నారని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేకతను ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుపైన ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని ఆయన ఆహ్వానిస్తున్నామని అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి ఓటు ద్వారా మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తు పైన వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే ప్రతి పేదవాడిని ఆదుకోవడం జరుగుతుందని, ఈ టిఆర్ఎస్ ప్రభుత్వ వల్ల ఏ పేదవాడు కూడా బతకలేని పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, సంగ స్వామి యాదవ్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బొజ్జ భారతి, చిలుక రమేష్ తుమ్ మధు, కనికరపు రాకేష్, ఎర్రం రాజు, చిలివేరి శ్రీనివాస్ గౌడ్ పల్లపు రాజేందర్, దండుగుల తిరుపతి, నాగుల రాము గౌడ్, తోట లహరి, కురిక్యాల శ్రీనివాస్, ఆగయ్య, లింగంపల్లి కిరణ్, ఎర్ర శ్రావణ్, తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్

తిమ్మాపూర్, ఆగస్టు 19, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో దాసరి సర్వయ్య, రేవెల్లి సంపత్, గంధం అంజి లు మరణించగా, శనివారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.5వేల ఆర్థిక సాయంను గ్రామ సర్పంచ్ మీసాల అంజయ్య అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులంతా మాకుటుంబ సభ్యులే, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటాం అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దావు సంపత్ రెడ్డి, వార్డు సభ్యులు సిరికొండ అంజన్ రావు, తూర్పాటి అజయ్, నాయ కులు కిన్నెరా అంజి, ఇనుకొండ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ ఆశిక్ పాషా

తిమ్మాపూర్, ఆగస్టు 19, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలా పోలంపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ ఆశిక్ పాషాను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గా నియామకమయ్యారు.శనివారం ఈ సందర్భంగా మహ్మద్ ఆశిక్ పాషా మాట్లడుతూ పార్టీ బలోపేతానికి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంకోసం తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని, నియామకానికి సహకరించిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ అధ్యక్షులు అంతగిరి వినయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఏల్ గౌడ్, ఎంపీటీసీ బండారి రమేష్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చేన్నబోయిన రవి తో పాటు పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

లక్షెట్టిపేట్, ఆగష్టు 19, (మనం న్యూస్): పట్టణంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను స్థానిక విశ్రాంతి భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ ల క్ష్మణ్ పాల్గొని ఫోటోగ్రాఫర్ల తో కలసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భం గా ఎస్ఐ మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవ జీవితంలో ఫోటో గ్రఫీకి విడదీయలేని బంధం ఉందన్నారు. వెయ్యి మాటలు చెప్పలేని భావాలను ఒక్క ఫోటోతో చెప్పవచ్చని, అలాంటి అద్భుత కళ ఫోటో గ్రఫీ అని కొనియాడారు. ఫోటోగ్రాఫర్స్ తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటి కప్పుడు మెరుగుపరుచుకుంటూ పురోభివృద్ధి సాధించాలన్నారు. అనం తరం రిటైర్డు సీనియర్ ఫోటో గ్రాఫర్ మామిడి రవి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పు శ్రీనివాస్,ఫోటో గ్రాఫర్స్ భాను, మధుచారి,కుడెల్లి వరుణ్ ప్రవీణ్, అనిల్ ,వినిత్, బిమే ష్,కమల్,వెంకటేష్, శ్రీను,రాంబాబు,కిరణ్,తిరుపతి, రాజు తదితరు లు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

- సీనియర్ సివిల్ జడ్జి డివి నాగేశ్వర్ రావు

హుజురాబాద్‌రూరల్, ఆగస్టు 19, (మనంన్యూస్): విద్యార్థులకు చదువుతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి డివి నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు హుజురాబాద్ మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హుజురాబాద్ సివిల్ జడ్జీ డివి నాగేశ్వర్ రావు హాజరై మాట్లాడుతూమంచి అలవాట్లు అలవర్చుకోవాలని, క్రమశిక్షణతో విద్యార్థులు చక్కగా చదువుతూ, లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, వారు కన్న కళలను నెరవేర్చాలని సూచించారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు పుస్తక పఠనంపై దృష్టి సారించాలన్నారు. ప్రస్తుతం కాలంలో సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్, హుజురాబాద్ ఏజీపీ కేతిరి శ్రీనివాస్ రెడ్డి, న్యాయవాదులువై. అరుణ్ కుమార్, సిహెచ్ భాను కిరణ్, విక్రమ్ రామకృష్ణ, సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

జమ్మికుంట ఆగస్టు 19, (మనం న్యూస్): జమ్మికుంట మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా ఔట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చెయ్యాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ కు అవుట్ సోర్సింగ్ సిబ్బంది జమ్మికుంట మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం సమర్పించిన అనంతరం ఔట్ సోర్సింగ్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బంది పరిస్థితిని ఆలోచించి మమ్మల్ని పర్మినెంట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఔట్‌సోర్సింగ్ జేఏసీ నాయకుల తో పాటు అవుట్ సోర్సింగ్ సిబ్బంది రాజేందర్, ఎ సారయ్య, రాజు, సంపత్, ఓ సదశివారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పాషా, నందు, రాజేందర్, కుమార్, సరోజన, రజిత, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు పండ్లు ఎంతో దోహదపడుతాయి

వీణవంక, ఆగష్టు 19, (మనంన్యూస్): మనం తీసుకునే ఆహారంలో పండ్లకు ఎంతో ప్రాముఖ్యత ఉందని కెవికే గృహవిజ్ఞానశాస్త్రవేత్త ఆలేటి ప్రశాంతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సరంపొడవునా అందుబాటులో ఉండే అరటి పండులో అనేక పోషకాలు ఉంటాయని, అరటిపండు తీసుకోవడంతో దానిలో ఉన్న ఫాస్పరస్, మెగ్నీషియం వల్ల మెదడు చురుకుదనాన్ని పెంచి జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని, నారింజ,జామ,ఉసిరి కమల,బత్తాయి పండ్లలో విటమిన్-సి విరివిగా లభించి జలుబు ,దగ్గులు విషజ్వరాల బారిన పడకుండా రోగనిరోధక శక్తినిపెంపొదిస్తాయని తెలిపారు. బొప్పాయి, నారింజ, క్యారెట్, మామిడిపండ్లలోని విటమిన్-ఎ కాలేయంలో నిల్వ ఉండి ఏడాది పొడవునా శరీరానికి కావల్సిన విటమిన్-ఎ అవసరం తీర్చుతుందని, ఖర్జూర పండ్లు ,ఎండుద్రాక్ష తీసుకోవడం వల్ల రక్తహీనతను నివారిం చి రక్త వృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. పుచ్చకాయ,కీరదోస లో నీటి శాతం అధికంగా ఉండడం వలన డీహైడ్రేషన్ తో బాధపడేవారికి రీహైడ్రేటింగ్‌గా పని చేస్తాయని, ప్రకృతిసిద్ధంగా లభించిన పండ్లను ప్రతి రోజు తీసుకోవడం వల్ల వాటిలోని పోషకాలను శరీరం బాగా శోషనచేసుకుంటుందని,ఆయా సీజన్‌లలో లభ్యమయ్యే పండ్లు నిత్యం తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని సూచించారు.

నవరత్నాలతో పేదల తలరాతలు మారుస్తున్న మన సీఎం

- డిప్యూటి సిఎం
- చెప్పాడంటే చేస్తాడంతే అని నిరూపించిన ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి
- పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు
- నేదురుమల్లి రాంకుమార్

తిరుపతిటౌన్, ఆగష్టు 19, మనం న్యూస్: నవరత్నాలతో పేదల తలరాతలు మార్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మన ముఖ్యమంత్రి నడిపిస్తున్నారని అధికారులు కుల, వర్గ, మత, పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేసి సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందేలా పని చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి కళత్తూరు నారాయణ స్వామి అధికారులను ఉద్దేశించి అన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో వెంకటగిరి నియోజక వర్గ సమీక్ష జిల్లా ఇంచార్జి మంత్రి మరియు ఉపముఖ్యమంత్రి అధ్యక్షతన జిల్లా ప్రణాళిక శాఖ నిఢ్వహించగా వెంకటగిరి నియోజక వర్గ సమన్వయ కర్త మరియు రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, జెసి డి.కె.బాలాజీ, జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి, జిల్లా, సంబంధిత డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గ సమీక్షలో రాంకుమార్ సూచించిన అవరమైన పనులకు ప్రాధాన్యతను ఇవ్వాలని అన్నారు. పేదల తలరాతలు మార్చుతున్న ఈ ప్రభుత్వానికి అండగా వుండి ప్రజలకు సేవలందిస్తూ, అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. గ్రామాల్లో స్మశాన వాటికల కొరకు స్థలాలను ఇప్పటివరకు ఇచ్చినవి కాకుండా ఇంకా అవసరమున్న చోట స్థలాలను గుర్తించి కేటాయించాలని, రహదారి ఏర్పాటుకు సూచించారు. సిఎం గారి హామీలపై దృష్టి సారించి ప్రతిపాదనలు పంపి, పరిష్కరించి, పనులను సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజక వర్గ సమావేశాల్లో చర్చకు వచ్చిన అంశాలు ప్రభుత్వానికి నివేదించి తక్షణ చర్యలు తీసుకోవాలని జేసి కు సూచించారు. నేదురుమల్లి రాంకుమార్ మాట్లాడుతూ ముందుగా గౌ. ముఖ్యమంత్రి వెంకటగిరి పర్యటనను విజయవంతం చేసిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతూ ప్రజల్లో గడప గడపకు మన ప్రభుత్వం లో తిరుగుతున్నప్పుడు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం పై ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని, కమ్యూనిటీ కి ఉపయోగపడే సమస్యలు తెలుసుకున్నానని, ప్రజా ప్రతినిధులు సూచించిన మరియు తెలియజేసిన అంశాలు పరిశీలించి సత్వర పరిష్కారం కోసం అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వెంకటగిరి, బాలాయపల్లి, దక్కిలి కి సంబంధించి పలు సమస్యల పై చర్చిస్తూ ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయని నిధుల విడుదలపై, ప్రాధాన్యత భవనాలు నిర్మాణానికి నిధుల విడుదల అంశంపై తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు వెంకటగిరి పోలేరమ్మ జాతరను ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర పండుగగా ప్రకటించారని ధన్యవాదాలు తెలుపుతూ పండుగ నిర్వహణకు, అభివృద్ధికి నిధుల విడుదల ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. మునిసిపల్ పరిధిలోని కూరగాయల, మాంస విక్రయ భవనం పూర్తి శిథిలావస్థలో ఉందని నూతన భవన నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని, జగనన్న కాలనీ లేఅవుట్ కు రోడ్ కనెక్టివిటీ అంశాలకు సంబంధించి అంచనాల ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ కు సూచించారు. ఏపి టిడ్కో కింద మంజూరైన గృహాలలో మౌలిక సదుపాయాల కల్పన, జీస్ఆర్ ఉన్న నీటి ట్యాంకు కు అదనంగా ఏర్పాటు, జగనన్న కాలనీ లో విద్యుత్, నీటి, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఆర్చి నిర్మాణం పూర్తికి చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ అధికారులను, ఎస్ ఈ ఆర్ డబ్లూ ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాధాన్యత భవనాల నిర్మాణం వేగవంతం చేయాలనీ, పేమెంట్ లో టెక్నికల్ సమస్యలుంటే త్వరితగతిన పరిష్కరించాలని తగు ప్రతిపాదనలను పంపాలని సూచించారు. అక్టోబర్ విజయదశమి నాటికి పెద్ద ఎత్తున టిడ్కో, జగనన్న కాలనీ గృహ ప్రవేశాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు వద్ద రానున్న కాలంలో విస్తరణకు ప్రభుత్వ స్థల సేకరణ జరగాలని పరిశీలించాలని సూచించారు. ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ రోడ్ల మరమ్మత్తులు కల్వర్టులు నిర్మాణాలు జరుగుతున్నాయని, పురోగతి వేగవంతం చేయాలని అన్నారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జిల్లా అధికారుల వారి స్థాయిలో పరిష్కరించాల్సిన అంశాలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, నియోజక వర్గ సమీక్షలో సూచించిన అంశాలు పై అధికారులు దృష్టి పెట్టాలని, ప్రభుత్వానికి నివేదించాల్సినవి వెంటనే పంపాలని సూచించారు.ఈ సమీక్షలో జిల్లా, నియోజక వర్గ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సంఘటనకు సజీవ సాక్ష్యం ఛాయాచిత్రం

- టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

తిరుపతి, ఆగస్టు 19, మనం న్యూస్ : చరిత్రలో అనేక సంఘటనలకు సజీవ సాక్ష్యం ఛాయాచిత్రమని టీటీడీ చైర్మన్ మరియు తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఛాయా చిత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ తిరుపతి జిల్లా శాఖ మరియు ప్రెస్క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోటోగ్రఫీ వేడుకలకు భూమన కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ఫోటో ఎగ్జిబిషన్ను ప్రారంభించారు అనంతరం జరిగిన సమావేశంలో భూమన మాట్లాడుతూ నిరంతరం కష్టతరమైన వృత్తిలో అలుపెరగని కృషి చేస్తున్న ఫోటో జర్నలిస్టుల పనితీరు అభినందనీయమన్నారు. వార్తలలో కొంత విభేదం ఉన్నప్పటికీ ఛాయాచిత్రాన్ని ఎలాంటి పరిస్థితుల్లోనూ విబేదించలేమని అన్నారు. ఫోటోల ద్వారా తాను చాలా ప్రభావం చెందానని అన్నారు. తిరుమల, తిరుపతిలో పనిచేస్తున్నటువంటి ఫోటో జర్నలిస్టులు సుదీర్ఘమైన అనుభవం కలిగిన వారని వారికి దేశవ్యాప్తంగా గుర్తింపు ఉన్నవారని అన్నారు. ఫోటో జర్నలిస్టుల ప్రతిభ మరింతగా జనబాహుళ్యంలోకి రావాలని అన్నారు. నూతనంగా ఎర్పడిన తిరుపతి జిల్లాలో నూతనంగా ఎర్పడిన ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నూతన కమిటీ మరింతగా మెరుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం కేకును కట్ చేసి సీనియర్ ఫోటో జర్నలిస్టులను సన్మానించారు ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం.గురుమూర్తి నగర మేయర్ డాక్టర్ శిరీష మరియు ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే.రాధాకృష్ణ ఆర్.లావణ్య కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళహస్తి గిరిబాబు ప్రెస్క్లబ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి బాలచంద్ర సీనియర్ పాత్రికేయులు ఆర్.ఎం ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

కాలినడకన తరిగొండ చేరిన భక్తులు

గుర్రంకొండ, ఆగస్టు 19, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా గుర్రకొండ మండలం తరగొండ లో వెలసిన శ్రీలక్ష్మీనర సింహ స్వామి వారిని శ్రావణ మాసం తొలి శనివారం దర్శిం చుకోవాలని ఉదయాన్నే కాలి నడకన గుర్రకొండ నుండి బృ దంగా కొందరు భక్తులు బయలుదేరి తరిగొండకు చేరుకొన్నా రు. ఉదయాన్నే స్వామి వారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారి అలంక రణ పూర్తి కాగానే స్వామి వారి పూజా కార్యక్రమాలు తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరిం చారు. దారి పొడ వునా గోవిందా నామాలు స్మరిస్తూ గోవింద కీర్తనలు పాడు కొంటూ గుర్రంకొండ నుండి తరిగొండ శ్రీలక్ష్మీన రసింహ స్వామి ఆలయం వద్దకు చేరుకొని స్వామి వారి అభిషే క, పూజా కార్యక్రమాలలో పాల్గొని పునీతులైనామని శ్రావణ తొలి శనివారం ఈ విధంగా కాలి నడకన వచ్చి స్వామివారి నిదర్శించు కోవడం మాభాగ్యమని భక్తులు సుంకర విజ్జి రాయల్, కె.రామాంజులు,శ్యాంబాబు,నవీన్ కుమార్,ప్రసాద్, తిరుమలేష్,వెంకటేష్ తెలిపారు.

కార్పొరేటర్ మృతి పట్ల టీటీడీ చైర్మన్ విచారం

తిరుపతి, ఆగస్టు 19, మనం న్యూస్: తిరుపతి నగర 24 వ డివిజన్ కార్పొరేటర్ హనుమంత్ నాయక్ మృతి పట్ల టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి విచారం వ్యక్తం చేశారు. స్థానిక భూపాల్ హౌసింగ్ లోని హనుమంత్ నాయక్ నివాసం వద్ద శనివారం ఉదయం నాయక్ పార్థివ దేహానికి భూమన నివాళ్లర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హనుమంత్ నాయక్ మృతి వైఎస్సార్ సీపీ కి తీరని లోటు అని భూమన పేర్కొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ

కుప్పం, ఆగస్టు 19, మనం న్యూస్ : గుడుపల్లి లోని కస్తూరిబా బాలికల పాఠశాల లో లయన్స్ క్లబ్ అధ్వర్యంలో కుప్పం కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో విద్యార్థినిల కు శుక్రవారం నాడు స్కాలర్షిప్లు అందించడం జరిగింది.ఈ సందర్భంగా కుప్పం కెనరా బ్యాంకు మేనజర్ దినకర్ మాట్లాడుతూ కెనరా బ్యాంకు వార్షికోత్సవంలో భాగంగా బ్యాంకు తరుపున విద్యార్థినిలకు కెనరా విద్య జ్యోతి స్కాలర్ షిప్ కింద 20 వేల రూపాయలను అందించడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది తమ బ్యాంకు నుండి స్కాలర్షిప్లు అందుకుంటున్న విద్యార్థినీలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ డా. ఎ.మహేష్ మాట్లాడుతూ చదువుకోవాలని ఆసక్తి ఉండి సరైన ఆర్థికంగా విద్యార్థినిలకు కెనరా బ్యాంక్ ఇటువంటి కార్యక్రమాల ద్వారా వారికి ప్రోత్సాహాన్ని అందించడం ఎంతో అభినందినీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం లయన్స్ క్లబ్ కోశాధికారి ప్రసాద్, డైరెక్టర్ లు శివ, లెనిన్, పాఠశాల ప్రిన్సిపల్ మాధవి, కరాటే మాస్టర్ ఏకాంబరం పాల్గొన్నారు.

పనులను వేగవంతం చేయండి

- కమిషనర్ హరిత అవకాశం వున్నంత వరకు ప్రజాభివృద్ధికి కృషి చేద్దాము
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 19, మనం న్యూస్ : తిరుపతి నగరంలో జరుగుతున్న పనులను వేగవంతం చేసి పనులను పూర్తి చేసేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత సూచించారు. తిరుపతి నగరంలో చేపట్టబోయో పనుల్లో అవకాశం వున్నంత వరకు ప్రజాభివృద్ధికి కృషి చేయాలను డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కోరారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో కమిషనర్ హరిత సమక్షంలో జరగగా, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొని కొన్ని ముఖ్య సూచనలు అధికారులకు తెలియజేయడం జరిగింది. తిరుపతి నగరంలో ఇప్పటికే పూర్తి అయిన ప్రీ లెప్టుల గురించి కమిషనర్ హరిత మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ప్రీలెప్టులు వలన చాలా ఉపయోగకరంగ వున్నాయని, మరిన్ని ప్రాంతాల్లో కూడా ప్రీ లెప్టుల ఏర్పాటుకు ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులు సమన్వయంగా పనిచేయాలన్నారు. నగరంలో సుందరీకరణలో భాగంగ కొన్ని ముఖ్య కూడల్లలో పచ్చదనం పెంపు, ఆహ్లాదం, విజ్ఞానం పెంచే విగ్రహాల స్థాపన చేసే విషయంలో అధికారులు పరిశీలించాలన్నారు. ఇటివల ప్రారంభించిన మ్యూజిక్ కళాశాల ఐలాండ్ వద్ద ఏర్పాటు చేసిన సంగీత వాయిద్య నమూన పరికరాలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయని, అదేవిధంగా ఎం. ఆర్.పల్లె సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన మహాత్మాగాంధీ దండి మార్చ్ విగ్రహాలు ప్రజల్లో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని తీసుకువచ్చిన విషయాలను కమిషనర్ వివరించి, అలాంటివి తరహాలో మరిన్ని ఉంచేలా కొన్ని కూడల్లను ఎంపిక చేయాలన్నారు. అదేవిధంగా మాస్టర్ ప్లాన్ రోడ్లు చేపట్టిన ప్రాంతాల్లోని పనుల వేగవంతానికి ఓక ప్రత్యేక ప్రణాళిక తీసుకురావలని ఇంజనీరింగ్, ప్లానింగ్ అధికారులకు కమిషనర్ హరిత సూచించారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి పనికి అధికారులు, సిబ్బంది కృషి మరువలేనివని, అనుకున్న మేర పూర్తి చేసిన మాస్టర్ ప్లాన్ రోడ్లు, ప్రీ లెప్టుల పనులు వేగవంతంగ పూర్తి కావడానికి అధికారులు సమన్వయంతో పని చేయడమే కారణమన్నారు. అవకాశం వున్నంత వరకు మరిన్ని ప్రీ లెప్టులు తీసుకురావడానికి కృషి చేద్దామని, అనుకున్న మేరకు మాస్టర్ ప్లాన్ రోడ్లను చేపట్టి తిరుపతి నగరాభివృద్ధికి అందరం సమిష్టిగా కలిసి కృషి చేద్దామని డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ తెలియజేసారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, సర్వేయర్ దేవానంద్, డిఈలు, ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

పేరూరులో ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం

- ఇళ్ళు కట్టుకున్న ప్రతి ఒక్కరికీ వారం రోజుల్లో మీటర్లు
- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి
- అర్హులకు ఎన్ఓసీల అందజేత

తిరుపతి రూరల్, ఆగస్టు 19, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీ పరిధిలో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ తుడా ఛైర్మెన్, 2024 చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. శనివారం పేరూరు పంచాయతీలో బహిరంగ సమావేశం నిర్వహించి విద్యుత్ మీటర్లు అందించనున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో అర్హులకు ఎన్ఓసి అందజేశారు. ఇంటి నిర్మాణం చేపట్టినా ఏళ్లుగా విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సంయుక్తంగా పేరూరు ప్రజల సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. అనుకున్నదే తడువుగా అధికారులతో మాట్లాడి.. నియోజకవర్గంలో ఏ ఒక్కరూ సమస్యలతో సతమతం కాకూడదనే లక్ష్యంగా పేరూరు పంచాయతీలోని ప్రజలకు విద్యుత్ మీటర్లు అందించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. పేరూరు ప్రజలు విద్యుత్ సమస్యలతో చీకటి రోజులు గడిపారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అధికారులు పేరూరు ప్రజలను ఇబ్బందులకు గురిచేసేందుకు మీటర్ కనెక్షన్ లు ఇవ్వలేదన్నారు. ఎలాగైనా ప్రజల సమస్య తీర్చాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నడుంబిగించారని తెలిపారు. వారం రోజుల్లో పూర్తి సాయిలో ఎన్ఓసి లు జారీ ప్రక్రియ చేపట్టాలని పంచాయతీ సెక్రటరీకి సూచించారు. విద్యుత్ మీటర్ల కనెక్షన్ ల మంజూరులో ఎటువంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ క్రమంలో ప్రజలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. మేము ఉన్నంత కాలం చెవిరెడ్డి కుటుంబాన్ని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ దామినేటి కేశవులు, జెడ్పీటీసీ రత్నమ్మ, ఉప సర్పంచ్ పరందామ రెడ్డి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు జానకి రామి రెడ్డి, ఎంపీటీసీలు చంద్రమోహన్ రెడ్డి, నవనీతమ్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

వేదాంతపురంలో.. అక్కగార్లు, మునీశ్వర ఆలయంలో కుంభాభిషేకం

- హాజరైన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్, ఆగస్టు 19, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం వేదాంతపురంలో కొలువుదీరిన అక్కగార్లు, మునీశ్వర ఆలయంలో కుంభాభిషేకం శనివారం వేడుకగా సాగింది. ఈ వేడుకలో తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు మోహిత్ రెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం సర్పంచ్ చిరంజీవి రెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అక్కగార్లు, మునీశ్వర స్వామికి మోహిత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయం ముందు గోమాత కు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నాగరాజు రెడ్డి, రవి రెడ్డి, సూర్యప్రకాష్ రెడ్డి, తిరిపాల్ రెడ్డి, కృష్ణ మూర్తి రెడ్డి పాల్గొన్నారు.

తుడా ఛైర్మన్ మోహిత్ రెడ్డికి ఉత్సవాలకు ఆహ్వానం

- రూ.4 లక్షల విరాళం ప్రకటించిన మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్, ఆగస్టు 19, మనం న్యూస్: ఈ నెల 29వ తేదీ నుంచి మంగళం పరిధిలోని మిట్టగాంధీ పురంలో శ్రీ మాతమ్మ కొలుపు ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తుమ్మలగుంట నివాసం వద్ద తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. అంతే కాకుండా ఉత్సవాల నిర్వహణకు మోహిత్ రెడ్డి రూ.4 లక్షల విరాళాన్ని ప్రకటించారు. విరాళం ప్రకటించిన క్రమంలో గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీన శ్రీ మాతమ్మ కు మోహిత్ రెడ్డి సారె సమర్పించనున్నట్లు తెలిపారు. అంతకుముందు తుడా ఛైర్మెన్ గా నియామకం నేపద్యంలో మోహిత్ రెడ్డిని ఘనంగా సత్కరించిన ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగళం డివిజన్ ఇంఛార్జి నారాయణ రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాకాల టిడిపి నుంచి వైసీపీలో చేరిన యువత

తిరుపతి రూరల్, ఆగస్టు 19, మనం న్యూస్ :తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో పాకాల మండలం టిడిపికి చెందిన యువత వైఎస్ఆర్సీపీ కండువాలు కప్పుకున్నారు. మండలంలోని మద్దినాయన పల్లి పంచాయతీ. కొత్తవడ్డి పల్లికి చెందిన టీడీపీ యూత్ లీడర్లు ఎం.శశికుమార్, బి.నరేష్, కే.లక్ష్మీపతి తదితరులకు మోహిత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. శనివారం తుమ్మల గుంటలోని మోహిత్ రెడ్డి నివాసం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. యువనేత మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవా నిరతికి ఆకర్షితులమై వైఎస్ఆర్సీపీలో చేరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోగరాల హరిప్రసాద్ రెడ్డి, ఈశ్వరయ్య, శివ, కీర్తి శేఖర్, సిద్దయ్య, మోహన్, వెంకటేష్, లోకనదం, నాగరాజ, మారయ్య, మని, పాల్గొన్నారు.

మాదికుప్పం చంద్రన్నకు లక్ష ఓట్లు

- మెజారిటీతో ఖాయం
- తెలుగు యువత అధ్యక్షులు వెంకీ

కుప్పం, ఆగస్టు 19, మనం న్యూస్: మాదికుప్పం చంద్రన్నకు లక్షఓట్లు మెజారీటీతో గెలిపించుకునేందుకు మాటతప్పంఅంటున్న కుప్పంప్రజలునియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షుడు వెంకి అన్నారు వెంకీ ఆధ్వర్యంలో సాగుతున్న యువసైకిల్ యాత్రకు కుప్పం మండలంలో ప్రజలనుండి భారీ ఎత్తున సాధరస్వాగతం లభిస్తుంది, మండలంలోని అన్నివర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, ఇంతకుముందు తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధి మెరుపువేగంగా సాగితే ప్రస్థుతం ములనపడిందని ప్రజలకు వివరిస్తూ వారికష్టసుఖాలను ఆలకిస్తూ వాటిని తెలుగుదేశం ప్రభుత్వం రాగానే పరిస్కరించేలా చూస్తామని హామి ఇస్తూ ద్విగ్విజయంగా సాగుతుంది ఈయాత్రకు ప్రజలు భారీగా మద్దతు తెలుపుతూ ఈసారీ లక్షఓట్లమెజారీటి ఇచ్చి రుణం తీర్చుకుంటామని హామీఇస్తున్నారు,ఈకార్యక్రమంలో కుప్పం తెలుగుయువత అధ్యక్షుడు సుబ్బుతో పాటు నాలుగుమండలాల తెలుగుయువత సభ్యులు మరి సైకిల్ యాత్ర చేస్తున్న యువత సభ్యులు మరియు తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్
- ఖమ్మంలో ఓటరు అవగాహన 5 కే రన్

ఖమ్మం, ఆగస్టు 19, (మనం బ్యూరో) : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. శనివారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఖమ్మం నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఓటరు అవగాహన 5కే రన్ ను పోలీస్ కమిషనర్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి, జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు 5కే రన్ ను నిర్వహించారు. ఇట్టి రన్ లో యువత, కళాశాలల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతి ఓటరు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కోవాలని, ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ స్యూర్ అనే నినాదంతో 5కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకి ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆయన తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు ఇంట్లో, చుట్టు ప్రక్కల ఉన్న వారు అందరూ విధిగా ఓటు హక్కు కలిగి, ఓటింగ్ రోజు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, ఓటు హక్కు ఉన్నది, లేనిది, పోలింగ్ కేంద్రం వివరాలు ఓటరు యాప్ ద్వారా తెలుసుకోవాలన్నారు. అవగాహన కు పంపిణీ చేసిన కరపత్రాల్లో కోడ్ స్కాన్ చేస్తే, ఓటరు యాప్ డౌన్లోడ్ అవుతుందని, ఓటు లేనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మొదటిసారి ఓటు వేసేవారు, ఇవిఎం డిమాన్‌స్ట్రేషన్ వాహనం ద్వారా ఏర్పాటు చేసిన ఓటింగ్ యంత్రాలతో ఓటు వేసే విధానంపై అవగాహన పొందాలన్నారు. ఈ సందర్భంగా లకారం బండ్ వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో యువత పెద్ద ఎత్తున సంతకాలు చేశారు. ఖమ్మం నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పాలేరు, వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల్లోనూ 5కె రన్ చేపట్టి, నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో చైతన్యం తేవడంతో పాటు, యువత ఓటరుగా నమోదుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, ఏసిపిలు గణేష్, సారంగపాని, ప్రసన్న కుమార్, నగర పాలక సంస్థ ఉప కమీషనర్ మల్లీశ్వరి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ నామ గొప్ప మానవతావాది

- నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ

ఖమ్మం, ఆగస్ట్ 19, (మనం న్యూస్) : మానవత్వానికి చిరునామా , ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత , పేదల పెన్నిధి ఎంపీ నామ నాగేశ్వరరావు అని పలువురు వక్తలు పేర్కొన్నారు. నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు కూసుమంచి మండలం పాలేరు ఆటో అడ్డాలో శనివారం నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో బీఆర్ ఎస్ మండల పార్టీ నాయకుల చేతుల మీదుగా ఆటో డ్రైవర్లందరికీ భారీ ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లా డుతూ ఎంపీ నామ ఒక వైపు ఎంపీగా మరో వైపు ట్రస్ట్ తరపున వివిధ రకాలుగా పెద్ద ఎత్తున సేవలందిస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. నామకు పేద ప్రజలన్నా, కార్మికులన్నా ఎంతో అభిమానమని, ఏదైనా సమస్య గురించి చెబితే వెంటనే స్పందించి, పరిష్కరించడం ఆయన నైజమని అన్నారు. తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ పెట్టి, ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల ప్రేమను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నామకు అండగా ఉండి, మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వేముల వీరన్న, కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, నాయకులు మల్లీడి వెంకన్న, వీరవెల్లి వెంకటేశ్వర్లు, వేలాద్రి నరసింహారావు, పాలేరు గ్రామ శాఖ అధ్యక్షులు రాము, గ్రామ నాయకులు రంజాన్ ఆలీ, పాలేరు అడ్డా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దోమల వెంకన్న, ఉపాధ్యక్షులు కొడావత్ కోటయ్య, తదితరులతో పాటు పెద్ద ఎత్తున ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

దమ్మపేట, ఆగస్ట్ 19, (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ కలను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నెరవేర్చారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రాన్ని అభివృద్ధి చేస్తూ మండల కేంద్రాలను కూడా అభివృద్ధి చేయాలని దృఢ సంకల్పంతో దమ్మపేటకి 5కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయించడం జరిగింది ఈ లైటింగ్ మందలపల్లి నుంచి దమ్మపేట జయలక్ష్మి టాకీస్ వరుకు నిర్మించనున్నారు. శనివారం నిర్మాణ పనులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిపించిన ప్రజలకు న్యాయం చేయాలనే అనేక అభివృద్ధి పనులు చేస్తున్నానని. ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అడిగిందే తడవుగా మంజూరు చేస్తున్నారని.మట్టి రోడ్డు అనేది లేకుండా చేయడమే నా లక్ష్యం అని. ఇప్పటికే అన్ని సీసీ రోడ్లు అయ్యాయని..రానున్న 2నెలల్లో అన్ని సీసీ రోడ్లు మరియు తారు రోడ్లు వస్తాయని అన్నారు. చేసిన అభివృద్ధినీ చూసే ఆలోచించి ఆశీర్వదించాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా సెంట్రల్ లైటింగ్ మంజూరు చేయించినందుకు కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు తదనంతరం పట్వారీగూడెం(గ్రామం)లో ప్రపంచ ఫోటో గ్రాఫర్ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. జెండా ఆవిష్కరించారు అనంతరం మండల ఫోటో గ్రాఫర్ లు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. (మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచి వచ్చే ఏడాది ఫోటో గ్రాఫర్ దినోత్సవ వేడుకలు మెచ్చా నాగేశ్వరరావు గారి ఆధ్వర్యంలో నిర్వహించుకోవాలని ఫోటో గ్రాఫర్ లు ఆశాభావం వ్యక్తంచేశారు.) ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ,మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గడిచిన కాలాన్ని కనుల ముందు ప్రతిబింబించేదే ఫోటోగ్రఫీ

- మర్కోడులో ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు

ఆళ్లపల్లి , ఆగస్టు 19, (మనం న్యూస్): ప్రపంచ ఫోటోగ్రఫీ డే సందర్భంగా మండల పరిధి మర్కోడు గ్రామంలో కెమెరా సృష్టికర్త, కెమెరా పితామహుడు లూయిస్ జాక్విస్ మండే డాగురె చిత్రపటానికి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ శేఖర్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ డేని ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, కరిగే కాలంలో చెరగని మధురస్మృతులను ప్రతిబింబంలో అలనాటి జ్ఞాపకాలను మళ్లీమళ్లీ తీరా వీక్షించుకునే అవకాశం ఇచ్చే తీపి గుర్తులే ఈ ఫోటో అని అన్నారు .ప్రతి ఫోటో వెనుక ఎన్నో భావాలను తెలియజేసేది ఫోటోగ్రఫీ అని ఆయన కొనియడారు.ప్రతి సన్నివేశాన్ని కెమెరాలో బంధించి జీవితకాలం వాటిని పదిలంగా దాచుకునేలే చేసేవాడే ఫోటోగ్రాఫర్ అంటూ తెలియజేశారు. అనంతరం ఫోటోగ్రఫీ డే సందర్భంగా కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు అన్వేష్ ,పవన్, వేణు, సాయి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక దోపిడీ పట్టించుకోని టియండిసి....?

- ఇసుక ర్యాంపు లోకి ఎవరు రాకుండా ప్రైవేట్ సైన్యం
- ఎవరైనా వస్తే దాడులు
- యంత్రాలతోనే ఇసుక లోడింగ్

భద్రాచలం, ఆగస్టు 19, (మనం న్యూస్): భద్రాచలం డివిజన్లోని ఇసుక ర్యాంప్‌లలో హద్దుల మీది ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న టీయండిసి అధికారులు ఇసుక బినామీలకు సహకరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముందుగా నిర్ణయించిన హద్దుల్లో తోపాటు మరికొంత భాగంలో కూడా ఇసుకను యంత్రాలతో లోడింగ్ చేస్తూ అక్రమ దందాకు తెరలేపుతున్నారు. ఇసుక సొసైటీ సభ్యులకు ర్యాంపు వలన ఎలాంటి ఉపయోగం లేదు. వారానికి కనీసం వెయ్యి రూపాయలు కూడా సభ్యులకు ప్రతిఫలం దక్కటం లేదు. టీయండిసి క్రింది స్థాయి అధికారులు ఇసుక ర్యాంపులు వద్ద ఉన్నప్పటికీ అక్రమ ఇసుకను తరలిస్తూ బినామీ కాంట్రాక్టర్లు కోట్లు గడిస్తున్నారు. ఇసుక సొసైటీ ర్యాంపు సభ్యులు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ లో అన్లోడింగ్ చేసి లారీల్లో లోడింగ్ చేయాలి కానీ, అధికారుల అండ దండలతో భారీ యంత్రాలను పెట్టి లారీకి పరిమితం మించి ఇసుక లోడింగ్ చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. వే బిల్లులో ఉన్న దానికంటే అధికంగా ఇసుక తరలిస్తూ, సొసైటీ సభ్యులకు రావలసిన నిధులను రాకుండా చేస్తున్నారు. ఈ అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు మీడియా ప్రయత్నం చేస్తుంటే, ర్యాంపులోకి మీడియా వెళ్లకుండా ఇసుక బినామీ కాంట్రాక్టర్ ప్రైవేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొలుపుతున్నారు.టియండిసి అధికారుల సహకారాలు లేకుండా బినామీ కాంట్రాక్టర్ ఇంతటి దౌర్జన్యానికి పాల్పడే సాహసం చేస్తారా....? అధికారుల సాహసకరం ఉండబట్టే బలితెగించి ఇసుకను తరలి స్తున్నారు. కనీసం టియండిసి పీఓ నెల కు ఒక్కసారి కూడా ర్యాంపుల్లో పర్య టించి వాస్తవాలను మీడియాకు తెలియ జేయడం లేదు. దీనిని బట్టి అర్థం చేసు కోవచ్చు అధికారుల సాయ సహకారా లు ఎలా ఉన్నాయో. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇసుక రాంపుల్‌పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆదివాసి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఆదివాసీలను మోసం చేస్తున్న బినామీ కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలి:ఇర్పా రాజు, ఆదివాసి నాయకులు

ఇసుక ర్యాంపులు ఆదివాసీలపై అనుమతులు తీసుకొని, గిరిజనేతరులు బినామీ కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి, సొసైటీ సభ్యులకు రావల సిన ఫలాలు దక్కకుండా చేస్తున్నారు. పేరుకే కమిటీ సభ్యులు, డైరెక్టర్లు కూలికి వచ్చే రొక్కం కూడా రావడం లేదు. అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవడం లేదు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టిసారించాలని డిమాండ్ చేస్తున్నాం.

ఎర్రబోరు ప్రాథమిక పాఠశాల టీచర్‌ను విధుల నుండి తొలగించాలి

- ఏడాదికాలంగా విధులకు హాజరు కాని ఉపాధ్యాయుడు
- ఎర్రబోరు పాఠశాలలో ఆగష్టు15 న ఎగరని నువ్వు వెన్నెల జెండా

చర్ల ,ల్ ఆగస్టు 19, (మనం న్యూస్): కుర్నపల్లి గ్రామపంచాయతీ లోని ఎర్రబోరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వీరన్న అనే టీచర్ విధులకు హాజరు కావడం లేదని 2022- 2023 విద్యాసంవత్సరం మొత్తం అతను విధులకు హాజరు కాలేదని అదేవిధంగా 2023 జూన్ లో పాఠశాల ప్రారంభమైన 3నెలల దగ్గర నుంచి ఇప్పటివరకు వీరన్న అనే టీచర్ ఒక్కరోజు కూడా విధులకు హాజరు కాలేదని కాబట్టి వెంటనే వీరన్న అనే ఉపాధ్యాయుని శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మచారి సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ కుర్నపల్లి గ్రామసర్పంచ్ సోడికృష్ణవేణి డిమాండ్ చేశారు. శనివారం నాడు సిపిఎం నాయకులు ఎర్రబోరు పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడారు. 42 మంది విద్యార్థులు గత సంవత్సరం పాఠశాలలో ఉండగా ఈ సంవత్సరం 15 మందికి తగ్గిపోయారని ఇందుకు ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాకపోవడమే ప్రధానమైన కారణమని సిపిఎం పరిశీలనలోతేలింది. దీర్ఘకాలికంగా విధులకు హాజరు కాకపోయినప్పటికీ టీచర్ వీరన్నకు విద్యాశాఖ అధికారులు ఏ విధంగా వేతనం చెల్లించారు. దీని వెనక జరిగిన అవినీతి ఏమిటో ఏ అధికారికి ఎంత ముడుపులు ముట్టాయిఅనేదానిపై సమగ్రమైన విచారణ జరిపించాలని సిపియం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలో విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ అత్యంత దుర్మార్గంగా ఉంది అని చెప్పటానికి ఎర్ర బోరు పాఠశాల ఘటన సజీవ సాక్ష్యంగా నిలుస్తుందని సిపిఎం పేర్కొన్నది. గత విద్యా సంవత్సరం పూర్తిగా ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై 3నెలలు గడిచిన వీరన్న అనే ఉపాధ్యాయుడు పాఠశాలకు పోకపోవటంపై విద్యాశాఖ అధికారులు ఏం సమాధానం చెబుతారని సిపిఎం ప్రశ్నించింది. ఆగష్టు15జాతీయజెండా కూడా ఎగురవేయలేదని సిపియం పరిశీలనలో తేలింది. గత విద్యా సంవత్సరం మొత్తం కురనపల్లి పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుడు మధ్యాహ్న భోజనం పథకం బియ్యాన్ని తీసుకొచ్చి ఎర్రబోరు పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం వర్కర్ కు అందిస్తే సదరు మధ్యాహ్న భోజన పథకం వర్కర్ పిల్లలకు వంట వండిపెట్టిందని అందుకు సంబంధించిన బిల్లులు కూడా నేటి వరకు అధికారులు చెల్లించలేదని సిపిఎం పేర్కొన్నది. పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన హాజరు పట్టిక గాని ఉపాధ్యాయుడి హాజరు పట్టిక గాని లేదని అసలు 2023జూన్ ప్రారంభమైన తర్వాత విద్యార్థుల హాజరు పట్టిక కూడా తయారు చేయలేదని సిపిఎం పేర్కొన్నది. అత్యంత బాధ్యత రాహిత్యంగా టీచర్ వీరన్న వ్యవహరిస్తున్నారని సిపిఎం తేల్చి చెప్పింది. గత విద్యా సంవత్సరం మొత్తం మీద పది నుంచి 15 రోజులు మాత్రమే వీరన్న అనే ఉపాధ్యాయుడు విధులకు వచ్చారని ఆ వచ్చిన పదిహేను రోజులు కూడా పుల్లుగా మద్యం సేవించి విధులకు హాజరయ్యే వారిని గ్రామస్తులు మరియు విద్యార్థులు సిపిఎం నాయకులు ముందు వాపోయారు. బాధ్యత కలిగిన ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ ప్రతి నెల వేల రూపాయలు జీతం తీసుకుంటూ విధులకు డుమ్మా కొడుతున్న వీరన్న అనే టీచర్ ఉద్యోగిగాఉండే నైతిక అర్హత లేదని అతని పూర్తిగా విధుల నుండి రిమూవ్ చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఆదివాసి గ్రామమైన ఎర్ర బోరులో మంచి ఉపాధ్యాయుని వెంటనే నియమించే విధంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. 2022-23 విద్యా సంవత్సరంలో పాఠశాల అభివృద్ధి కోసం వచ్చిన గ్రాంటు 25000 అసలు ఉపయోగించారో లోదోకూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని ఆ డబ్బులు దేనికి ఖర్చు పెట్టారో కూడా తెలియనని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల అత్యంత బాధ్యతారహితంగ టీచర్ వీరన్న వ్యవహరిస్తున్నారని సిపిఎం పేర్కొన్నది ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలం మారుమూల గిరిజన గ్రామమైన ఎర్ర బోరు పాఠశాలను అధికారులు వెంటనే సందర్శించాలని సిపిఎం డిమాండ్ చేసింది .పాఠశాలలో గత సంవత్సర కాలంగా పిల్లలకు వంట చేసి పెట్టినందుకు గాను మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలికి రావలసిన బిల్లులు వేతనాన్ని వెంటనే చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది .విధులకు హాజరుకాకుండా మద్యం తాగి ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెస్తున్న వీరన్నను ఏ ఉపాధ్యాయ సంఘం కూడా సమర్థించవద్దని ఉపాధ్యాయ సంఘాలకు సిపిఎం విజ్ఞప్తి చేసింది. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఈ సమస్యపై స్పందించకపోతే గ్రామస్తుల తోటి మండల కేంద్రంలో ధర్నా చేపట్టాల్సి వస్తుందని సిపిఎం హెచ్చరించింది. ఇప్పటికైనా ఎర్రబోరు ప్రాథమిక పాఠశాలకు మంచి ఉపాధ్యాయుని నియమించడంతోపాటు వీరన్న టీచరు విధులు నిర్వహించకుండానే ప్రభుత్వం నుండి పొందిన జీతం డబ్బులు మొత్తాన్ని రికవరీ చేసి పాఠశాల అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది.అలా చేయని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. వీరన్న అనే ఉపాధ్యాయుడికి తాను విధులు నిర్వహించకపోయినప్పటికీ జీతభత్యాలు చెల్లించిన విద్యాశాఖ అధికారుల పైన సమగ్ర విచారణ జరపాలని వారి పాత్ర పైన నిజాలు బయటపెట్టాలని వారి యొక్క నిర్లక్ష్యాన్ని పర్యవేక్షణ లోపానికి బాధ్యత వహిస్తూ మండల విద్యాశాఖ అధికారిపైన సైతం చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది పాఠశాలలో నెలకొన్న పరిస్థితిపై ఉపాధ్యాయుడు వీరన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం చర్ల మండల కమిటీ మరియు కుర్నపల్లి పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తోడి కృష్ణవేణి జిల్లా కలెక్టర్‌కి మరియు జిల్లా విద్యాశాఖ అధికారికి వేరువేరుగా వాట్సాప్ ద్వారా వింత పత్రాలను పంపించడం జరిగింది.

134 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించటం సమిష్టి కృషి ఫలితం

- సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావు

మణుగూరు ఆగస్టు 19, (మనం న్యూస్) : సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాకి సంస్థ నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం 134 శాతం ఉత్పత్తి సాధించటం ఏరియాకు ఎంతో గర్వకారణమని కార్మికుల అధికారుల సూపర్వైజర్ల సమిష్టి కృషి ఫలితమని సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం, చీఫ్ లైజన్ ఆఫీసర్ అయిన దుర్గం రామచందర్‌ని శనివారం సాయంత్రం ఆయన చాంబర్లో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 134 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించి మణుగూరు ఏరియా ఉద్యోగులు జిఎం సారధ్యంలో ఇతర ఏరియాలకు ఆదర్శంగా నిలిచారని ఆయన కొనియాడారు బొగ్గు ఉత్పత్తిలో ప్రథమ స్థానంతో పాటు రక్షణ, సంక్షేమ విషయంలో కూడా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ శ్రీధర్ డైరెక్టర్ పా ఎన్ బలరాం, ఇతర డైరెక్టర్లను ఆదర్శంగా తీసుకుని వారి మార్గదర్శకత్వంలో మణుగూరు ఏరియా ఇంకా అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు అదేవిధంగా మణుగూరు ఏరియాకు కొత్తగా బదిలీపై వచ్చిన సెక్యూరిటీ జమేదార్లను ను ఆయన పరిచయం చేసుకున్నారు వారికి ఏ కష్టం వచ్చినా తమ సంఘం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాజీపేట కృష్ణ, మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ శనిగరపు కుమార స్వామి, సెక్రటరీ గంగాధర్, సభ్యులు షఫ్రక్ బాబు, కొండ గొర్ల వెంకటేశ్వర్లు, తక్కల్ల రాములు, పసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు

జీవనశ్రీ హాస్పటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 19, (మనం న్యూస్) : అశ్వారావుపేట మండలంలో గత 2సం.గా వైద్య సేవలు అందిస్తున్న జీవనశ్రీ హాస్పటల్. నూతన సదుపాయాలతో గుర్రాల చెరువు రోడ్డులో కొత్త బిల్డింగ్‌కి మార్చగా డా. పూర్ణచంద్ (ఎంబీబీఎస్). ఆహ్వానం మేరకు నూతన జీవనశ్రీ హాస్పటల్‌నీ అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జెడ్పీ టీసీ, మండల నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

22న సింగరేణి ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరం

మణుగూరు ఆగస్టు 19 (మనం న్యూస్) : హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ మాత రిసర్చ్ ఆఫ్ ఆయుర్వేద వైద్యాలయానికి చెందిన సీనియర్ వైద్యులు డాక్టర్ విశ్వనాధ మహర్షి ఈ నెల 22 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పివి కాలనీ, సిఈఆర్ క్లబ్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వ ర్యంలో నిర్వహించబడే ఈ వైద్య శిబిరం నందు అనేక రకాల వ్యాధుల నివారణకు ఆయుర్వేద మందులు ఇవ్వనున్నారు. కావున, మణుగూరు ఏరియా సింగరేణియులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చు కోవలసినదిగా అధికార ప్రతినిధి, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ తెలియజేశారు.

రెండవ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలి

- 4వ రోజు సమ్మెను ప్రారంభించిన సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్

భద్రాచలం, ఆగస్టు 19, (మనం న్యూస్): గత నాలుగు రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4,500 మంది రెండవ ఏఎన్ఎంలు తమ సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె శిబిరాన్ని భద్రాచలంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఆకొజు సునీల్ కుమార్ ప్రారంభించారు.అనంతరం సునీల్ కుమార్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా వెలకట్టలేని సేవలను అందిస్తున్న రెండవ ఏఎన్ఎం సమస్యలను రాష్ట్రవ్యాప్తంగా పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వారి న్యాయమైన డిమాండ్లను తక్షణమే రెండో ఏఎన్ఎంలను చర్చకు పిలిచి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరాన్ని ఏఐటీయూసీ నాయకులు బల్ల సాయికుమార్ .మారెడ్డి శివాజీ .లంకపల్లి విశ్వనాథ్. బత్తుల నరసింహులు. ఎస్‌వివి ఎస్ నాయుడు. జక్కం గోపి. చాడా శోభన్ బాబు. అయినాల రామకృష్ణ. రెండవ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

దమ్మపేట, ఆగస్టు 19, (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు చొరవతో మంజూరైన సుమారు 4లక్షలు విలువ చేసే 22 ముఖ్యమం త్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెం గ్రామంలోని వారి నివాసంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు,ములకలపల్లి మండలపార్టీ అధ్యక్షులు మోరంపుడి అప్పారావు,ఎంపీపీ మట్ల నాగమణి, ఎల్లయ్య, విష్ణు, బేతిని నాగేశ్వరరావు, గండికోట లక్ష్మణ్ రావు,సత్య కృష్ణ,వేముల హరీష్, వెంకటేశ్వరరావు, పండు, కిషోర్, తదితరులు ఉన్నారు.

తయారీ ధరకే బంగారం వజ్రాభరణాలు

- మీ కోసం అందుబాటు ధరల్లో
- కర్నూలు మిమ్మల్ని మనసారా ఆహ్వానిస్తోంది
- లలితా జ్యువెల్లరీ మార్ట్ చైర్మన్ డాక్టర్ కిరణ్‌కుమార్
- హాజరైన పలువురు ప్రముఖులు

కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 19, మనం న్యూస్ : సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా. జ్యూవెల్లరి ఇప్పుడు తన 51వ షోరూంను కర్నూలులో ప్రారంభిస్తోంది. తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలను అందించేందుకు సిద్ధంగా ఉంది. తద్వార ప్రజలు పెద్దమొత్తంలో తమ కష్టార్జితాన్ని ఆదా చేయొచ్చు! అంతేకాదు. ప్రారంభోత్సవం సందర్భంగా మార్కెటోనే ఇతర షోరూంలలో లభించని సరికొత్త 'బంగారు నగల కొనుగోలు పథకం'ను కూడా అందిస్తోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆదరణను పొందింది లలితా జ్యువెల్లరి. ఇప్పుడు కర్నూలు మరియు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సర్వం సిద్ధమైంది. మార్చి 17వ తేదీన ఇక్కడ కొత్త షోరూం ప్రారంభం కానుంది. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో, వినియోగదారుల ఆశీస్సులతో ఈ షోరూంలను ఆరంభిస్తుండటం మరింత విశేషం. వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, నెల్లూరు, గూడూరు, సూళ్లూరుపేట, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, అనకాపల్లి, గాజువాక, విజయనగరం, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబాద్, హైదరాబాద్లోని కూకట్పల్లి, సోమాజిగూడ, ఫిల్మ్నగర్, చందానగర్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆదరణను చూసి.. దక్షిణభారతదేశం వ్యాప్తంగా మాసేవలు విస్తతం చేయాలనుకుంటున్నాం. కర్నూలు మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఎక్కువ స్థాయిల ప్రజలు మా ఇతర షోరూంలకు వచ్చి నగలు కొన్నారు. అందు వల్లే మేం ఇక్కడ కొత్త షోరూంను చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. ఎం కిరణ్ కుమార్ ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ సంజీవ్ కుమార్, టి.జి.వెంకటేశ్ రాజ్యసభ సభ్యుడు, ఏపీఅబ్దుల్ హఫీజ్ ఖాన్ బి..వై.రామయ్య, మేయరు, కర్నూలు, ఎస్. రేణుక, డిప్యూటి మేయరు, కర్నూలు, ఎస్. అరుణ డిప్యూటి మేయరు, కర్నూలు, ,ం. విజయలక్ష్మి 13వ వార్డు కార్పొరేటర్, కర్నూలు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. ప్రజల సేవలో ఇది 51వ షోరూం కావడం విశేషం. అందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నాం.. లలితా జ్యువెల్లరి అందిస్తోంది సరికొత్త.. 'ధన వందనం' 11 నెలల నగల కొనుగోలు పథకం! వినియోగదారుల సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని, వారు కష్టపడి సంపాదించిన డబ్బు మరింత ఆదా అవ్వాలనే ఉద్దేశంతో ఈ సరికొత్త నగల కొనుగోలు పథకాన్ని ప్రారంభిస్తున్నాం. ఇందులో విశేషం ఏంటంటే. మీరు నెలనెలా కట్టే డబ్బు బంగారంగానూ ఆదా చేసుకోవచ్చు. డబ్బుగానూ ఆదా చేసుకోవచ్చు. ఏ నగ అయినప్పటికీ 50% తరుగే లేదు. అలాగే ఒక నెల ఇన్స్టాల్మెంట్లో 50 శాతం బోనస్ కలదు. కస్టమర్లు రూ.1000 రూ.1500/ రూ.2000/ రూ.2500 / రూ.5000 రూ.10000. వంటి వాయిదాలలో ఈ పథకంలో చేరి లబ్ది పొందవచ్చు. కస్టమర్ల కోసం : న్యాయమైన విక్రయాలు, విస్తతమైన నగల కలెక్షన్లతో పాటు కస్టమర్లకు అవగాహన కల్పించి.. వారిలో సాధికారతను నింపాలని భావిస్తున్నాం. 'నాకు షో బిజినెస్‌పై ఆసక్తిలేదు. కానీ.. కొనుగోలుదారులతో నేరుగ కనెక్ట్ కావాలని అనుకుంటున్నా. అందుకే.. నా ప్రకటనలన్నీ కస్టమర్లకు మరింత అవగాహన కల్పించే. విధంగానే ఉంటుంది. సాధారణంగా నగల విక్రయరంగంలో పారదర్శకత, ఫెయిర్నెస్ ఉండదు. కానీ వాటిని మార్చాలని భావిస్తున్నా' అని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. ఎం.కిరణ్ కుమార్ చెప్పారు.

తర్తూరు వార్డ్ మెంబర్‌గా బోయ నాగేంద్రం విజయం

జూపాడుబంగ్లా, ఆగస్టు 19. (మనం న్యూస్): మండల పరిధిలోని తర్తూరు గ్రామం 2వ వార్డు మెంబర్‌గా బైరెడ్డి సిదార్థ రెడ్డి వర్గీయులు బోయ నాగేంద్రం గెలుపొందారు. రెండవ వార్డు ఎన్నికను శనివారం నిర్వహించారు. వార్డ్ మెంబర్లుగా బోయనా గేంద్ర, షేక్ నూరుల్లా వీరిద్దరూ పోటీలో నిలిచారు మొత్తం 168 ఓట్లు ఉండగా 146 ఓట్లు పోలయ్యాయి.అందులో రెండు ఓట్లు చెల్లనివిగా అధికారులు గుర్తించారు.బోయ నాగేంద్రముకు 82, షేక్ నూరుళ్లకు 62 ఓట్లుపడ్డాయి.20 ఓట్ల మెజారీతో బోయ నాగేంద్రం గెలుపొందినట్లు పోలింగ్ అధికారి చంద్రశేఖర్ శాంతయ్య తెలిపారు.

పత్తికొండ యువతను రక్షించేది ఎవరూ ?

- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికా ర పార్టీ నాయకులు, అధికారులు
- క్రాంతి నాయుడు బోయ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

పత్తికొండ ఆగస్టు 19 మనం న్యూస్: మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న పత్తికొండ యువతను రక్షించేది ఎవరు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు, అధికార పార్టీనాయకులు అని కాంగ్రెస్ పార్టీని యోజకవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు బోయ అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాటాడుతూ పత్తికొండ నియోజకవర్గ పరిధిలో అభివద్ధి శూన్యం అని మనఅందరికి తెలిసిన విషయమే,అభివద్ధికి నోచుకోని పత్తికొండ నియోజకవర్గంలో నేడు యువ త చెడు అలవాట్లకు బానిసలై వారి భవిష్య త్తును నాశనం చేసుకునే పరిస్తితులు ఉన్నా యని ఆయన అన్నారు నియోజకవర్గంలో 18సం''40 సం''వారు దాదాపు 90వేల మంది యువత ఉన్నారని నిరుద్యోగంతో కోట్టిమిటులాడుతున్న వారు ఇప్పుడు మత్తు ప దార్థాలకు బానిసలు అయ్యే పరిస్తితి, స్థాని కంగా అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని,అలాగే ప్రతి డాబాలలో, పాన్ సెంటర లో, కూల్ డ్రింక్ షాపులలో మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని ఆయన అన్నారు ఈ మద్య కాలంలో గంజాయి మొదలగు మత్తు పదార్థాలు ఎక్కువ అవ్వగా మట్కా జూదం కూడా ఎక్కువ అయ్యి యువత వారి భవిష్యత్తు కోల్పోయే పరిస్తితి ఏర్పడిందని ఆయన అన్నారు ఆర్డీఓ, డి ఎస్‌పి లాంటి డివిజన్ స్థాయి అధికారులు కార్యాలయాలు ఉండి ఇలాం టి పరిస్థితులు నియోజకవర్గంలో నెలకొంటే యువతకు రక్షణ ఏది, ఎవరి బాధ్యత. అని ఆయన మండి పడ్డారు సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకునే వారు యువత బాగోగులు కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాం లేదంటే రానున్న రోజుల్లో వీటిపై అవగాహన సదస్సులు సమావేశాలు నిర్వహించి ప్రత్య క్ష ఉద్యమాలు చేపడతాం అని ఆయన హెచ్చరించారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

డోన్, ఆగస్టు 19, (మనం న్యూస్): గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు డోన్ మండలం పరిధిలోని చిన్న మల్కాపురం డి.సి. ఎస్సార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై సత్యనారాయణ అధ్యక్షతన చట్టాలపై అవగాహన లీగల్ లిటరసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ సబ్ కోర్ట్ జడ్జి తంగమని సంపత్ హాజరయ్యారు సబ్ కోర్ట్ జడ్జి మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు మి యొక్క చట్టాలను తెలుసుకోవాలన్నారు మీకు ఏదైనా సమస్య వస్తే ఫస్ట్ ఎవరికి చెప్పాలి తల్లిదండ్రులకు లేదా పాఠశాల ఉపాధ్యాయులకు చెప్పాలి అని అన్నారు జీవితంలో మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వాటిని ఎలా పరిష్కరించుకోవాలి అని అన్నారు అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణగా ఉండాలి మీ యొక్క అలవాట్లు మంచిగా ఉండాలి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి మంచి మిత్రులతో స్నేహం చేయండి అని వారు విద్యార్థులకు సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రముఖ పారిశ్రామికవేత్త కష్ణారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సత్యం, కమిటీ సభ్యులు బడ్డల నాగరాజు పాఠశాల ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

కర్నూలు వైసీపీ ఎంపీ అభ్యర్థిగా గుమ్మనూరు జయరాం ?

- ఆలూరు అసెంబ్లీకి బొజ్జమ్మ ?
- రసవత్తరంగా మారిన ఆలూరు అసెంబ్లీ రాజకీయం

కర్నూలు, ఆగస్టు 19. మనం బ్యూరో: ఉమ్మడి కర్నూలు జిల్లాలో అధికార వైసీపీ నేతల మధ్య పార్టీ టికెట్ల విషయమై గందరగోళ పరిస్థితి నెలకొనే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంట్ స్థానాలకు 2019 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు పోటీ చేసి అన్ని స్థానాలలో విజయం సాధించారు . 14 అసెంబ్లీలలో 6 అసెంబ్లీ నియోజక వర్గాలకు మాత్రం 2019 ఎన్నికల్లో రెండవసారి ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసేందుకు అవకాశం లభించింది. మిగిలిన 8 నియోజకవర్గాలకు కొత్తగా అభ్యర్థులను రంగంలోకి దింపారు.ఆలూరు అసెంబ్లీ నుంచి గుమ్మనూరు జయరాం, ఆదోని అసెంబ్లీ నుండి వై సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం అసెంబ్లీ నుండి చెన్న కేశవరెడ్డి ,డోన్ అసెంబ్లీ నుండి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, బనగానపల్లె అసెంబ్లీ నుండి కాటసాని రామి రెడ్డి మాత్రం రెండవసారి వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేశారు.మిగిలిన 8 అసెంబ్లీ నియోజకవర్గాలలో పత్తికొండ అసెంబ్లీ నుంచి శ్రీదేవి, కోడుమూరు అసెంబ్లీ నుంచి డాక్టర్ సుధాకర్, కర్నూలు అసెంబ్లీ నుండి హఫీజ్ ఖాన్, పాణ్యం అసెంబ్లీ నుంచి కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ నుంచి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి శ్రీశైలం నుండి శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు నుండి ఆర్థర్, ఆళ్లగడ్డ అసెంబ్లీ నుండి గంగుల బిజియేంద్రనాథ్ రెడ్డి మొదటిసారి వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందారు.అలాగే కర్నూల్ పార్లమెంటుకు డాక్టర్ సంజీవ కుమార్, నంద్యాల పార్లమెంటుకు పోచ బ్రహ్మానంద రెడ్డి మొదటిసారి వైసీపీ అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందారు .దీంతో 2024లో జరగను న్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంటు స్థానాలలో సగానికి పైగా కొత్తగా అభ్యర్థులను వైసీపీ అధిష్టానం ఎంపిక చేసే అవకాశాలున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది.అందులో భాగంగా ఆలూరు అసెంబ్లీ నుండి ఎన్నికై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా బాధ్యత నిర్వహిస్తున్న గుమ్మ నూరు జయరాం కు కర్నూల్ పార్ల మెంటు స్థానం నుండి పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. ఇటీవల తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ సీపీలో చేరిన టిడిపి సీనియర్ నేత కప్ప ట్రాళ్ల వెంకటప్ప నాయుడు కూతురు బొజ్జ మ్మకు ఆలూరు అసెంబ్లీ టికెట్ ఖరారు చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. పార్టీలో చేరిన సందర్భంగా ఆమెకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ టికెట్ హామీ ఇచ్చినట్లు సమాచారం.మంత్రి గుమ్మనూరు జయరాంకు మాత్రం కర్నూల్ పార్లమెంటు చూసుకోవాలని ఇదే సందర్భంగా ముఖ్య మంత్రి పేర్కొన్నట్లు తెలిసింది. వైసీపీలో చేరిన బొజ్జమ్మకు ఇద్దరు గన్మె న్లను, ఆమె భర్త మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడుకు ఒక గన్ మెన్ నియామ కానికి ఉత్తర్వులు జారీచేశారు. దీంతో బొజ్జమ్మ ఆలూరు అసెంబ్లీలో ముఖ్య నేతలను కలుసుకుంటూ చాప కింద నీరులా ప్రచారం సాగి స్తోంది. ముఖ్యమంత్రి ఆదేశానుసారం త్వరలో ఆలూరు అసెంబ్లీలో బహిరంగ సభ నిర్వహించేందుకు సమాయ త్తమవు తున్నట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పనిచే సిన కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడుకు ఎలాంటి రాజకీయ పదవి దక్కలేదు. ఆయన హత్యకు గురైనప్పటికీ ఆయన కుటుంబసభ్యులకు కూడా తెలుగు దేశం పార్టీలో ఎలాంటి గుర్తింపు లభించకపోవడంతో ఇటీవల బొజ్జమ్మ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. దీంతో ఆలూరు అసెంబ్లీకి చెందిన పలువురు టిడిపి నాయకులు కూడా బొజ్జమ్మకు మద్దతుగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మంత్రి గుమ్మనూరు జయ రాంతో పాటు చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షి కూడా ఎమ్మెల్యే టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు.మొత్తానికి ఆలూరు అసెంబ్లీలో అటు తెలుగుదేశం పార్టీలోనూ, ఇటువైసీపీలోనూ పార్టీ టికెట్ల వ్యవహారం రసవ త్తరంగా మారింది. తెలుగుదేశం పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజా తమ్మ, టిడిపి నాయకులు వీరభద్ర గౌడ్, వైకుంఠ మల్లికార్జున, వైకుంఠం ప్రసాదు పోటీ చేసేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అంతేగాక ఎవరికి వారు కార్యక్రమాలు నిర్వహిస్తూ ముం దుకు సాగుతు న్నారు. పార్టీ టికెట్ ఆశిస్తున్న నాయకులంతా ఎవరికి వారు తమకే పార్టీ టికెట్ దక్కు ఉంద న్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. గ్రూప్ తగాదాలతో కొట్టుమిట్టాడుతు న్న నేతలలో ఆలూరు అసెంబ్లీ నుండి వైసిపి, టిడిపి టికెట్లు ఎవరికి దక్కుతాయి అన్నది వేచి చూడాల్సి ఉంది.

వై.వియు డాక్టరేట్ అందుకున్న రమేష్ నాయుడు

పత్తికొండ ఆగస్టు19, మనం న్యూస్ : పల్లెలో పుట్టి పల్లెకి వన్నెతెచ్చిన పులికొండ గ్రా మనికి చెందిన బండమీద రమేష్ నాయు డు రసాయన శాస్త్రంలో వై.వి.యూ డాక్ట రేట్ మాకు మా గ్రామానికి తీసుకు రావడం ఎంతో సంతోషకర మని జనసేన పార్టీని యోజకవర్గ ఇన్చార్జి సిజి రాజశేఖర్ బండ మీది రమేష్ నాయుడు అభినందనలు తెలి యజేశారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన పత్తికొండ నియోజకవర్గంలో పత్తికొండ మండలం పులికొండ గ్రామానికి చెందిన బండ మీద వెంకటరామ య్య,రామేశ్వరిలకు ముగ్గురు సంతానం. వారిలో మొదటి కుమారుడు రమేష్ నాయుడు యోగి వేమన విశ్విద్యాలయంకె మిస్ట్రీ డిపార్ట్మెంట్ పరిశోధకులు బండమీద రమేష్ నాయుడుకి విశ్వవిద్యాలయం డాక్ట రేట్‌ను ప్రకటించడం రసాయన శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డా.కట్టా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ''డెవలప్మెంట్ ఆఫ్ సస్టైనబుల్ మెతడాలజిస్ టు ఆక్సెస్ ఇమైన్స్, హెటిరో సైక్లిక్స్, బైఅర్లైల్స్, కార్బోమే ట్స్, అండ్ ఫ్యాటీ ఆసిడ్ ఎస్టర్స్'' అనే అంశముపైన పరిశో ధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని రమేష్ నాయుడు విశ్వ విద్యాలయ పరీక్షల విభాగానికి సమర్పించారు. వైవియు ఉప కులపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గద ర్శకం మేరకు నియమితులైన నిపుణుల బందం, పరిశోధకుడు రమేష్ నాయుడు రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉందంటూ ధవీక రించారు.ఈ మేరకుడాక్టరేట్ ప్రొసీడింగ్స్‌ను వై.వి.యు పరీక్షల నిర్వహణాధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. రమేష్ నాయుడు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు మరియు ఇతని పరి శోధనలు (24)ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి రసాయన శాస్త్ర విభాగములో డాక్టరే ట్ అందుకున్న రమేష్ నాయుడుని ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్, కుల సచీవులు ఆచార్య వైపి.వెంకట సుబ్బయ్య ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి,ఉప ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, డి పార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆచార్యులు, అధ్యా పకులు, స్కాలర్లు, వి ద్యార్థులు, కుటుంబ సభ్యులు,స్నేహితులు మరియు బంధుమిత్రులు అభినందించారు. పులికొండ గ్రామంలో మొదటగా పిహెచ్ డి అవార్డ్ అందుకున్న వ్యక్తి రమేష్ నాయుడు మా పులికొండ వాసి కావడం విశేషం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేశారు. అలాగే పులికొండ గ్రామంలో వారి కుటుంబ సభ్యులు , గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసారు.

నమ్మిన వారికి.. అండా.. దండా.. పుల్యాల కుటుంబం

నందికోట్కూరు, ఆగస్టు 19, మనం న్యూస్: ఆరుగాలం కష్టపడే తమను నమ్మినవారికి తిన్న తినకున్నా కూడా వారికి తినిపించే గుణం ఉన్న. పుల్యాల కుటుంబమని పగిడ్యాల గ్రామస్తులు చెప్పుకొస్తున్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో బైరెడ్డి కుటుంబానికి ముఖ్య అతిథులు ఎవరు అంటే పుల్లెల కుటుంబ సభ్యులు అని ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే ముఖ్యంగా చెప్పాలంటే పుల్యాల కుటుంబ సభ్యులు బైరెడ్డి కుటుంబానికి కుటుంబ సభ్యులు నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడాల గ్రామంలో పుల్యాల కుటుంబ సభ్యులకు ఆపదలో ఆపద్బాంధవులుగా అలుపెరగని రీతిలో సహాయం చేయడానికి మేము ఉన్నాము అని ముందుకు వచ్చే వ్యక్తి ఎవరంటే పుల్యాల పగిడాల మండల కేంద్రంలో పుల్యాలో నాగిరెడ్డి జడ్పిటిసిగా. పుల్యాల దివ్య మండల ప్రస్తుతం పగిడాల మండల జడ్పిటిసిగా. ప్రస్తుత సర్పంచ్ పేరుమల్ల శేషన్న. ఎంపీటీసీలు నాగిరెడ్డి బలపరిచిన వ్యక్తులు గెలిపించుకోవడం తన సత్తా చాటుకున్న ఘనత నాగిరెడ్డి కే దక్కిందని గ్రామ ప్రజలు శనివారం నాడు పగిడ్యాల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని 9 వ వార్డ్ మెంబర్‌గా బైరెడ్డి సిద్ధార్థ పుల్యాల నాగిరెడ్డి పలపరిచినటువంటి వ్యక్తి గుండెపోగు సాంబ 64 ఓట్ల మెజారితో ప్రత్యర్థి మీనుగ బాబు పై గెలుపొందడం జరిగింది. ఈ విజయానికి కషి చేసిన అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. మండల ఎన్నికల అధికారి సుభాసన్ నుండి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న సాంబ. సాంబ గెలుపొందిన అనంతరం భారీ సంబరాలతో పగిడాల సెంటర్లో ఉన్నటువంటి డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు పూలమాలలు వేసిన నివాళులర్పించారు. అనంతరం భారీ ఊరేగింపుగా పుల్యాల నాగిరెడ్డి స్వగహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పులియాల నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామ సంక్షేమం కోసం గ్రామ ప్రజల కోసం మా ముఖ్య నాయకుడు మా ఆపద్బాంధవుడు మా కుటుంబ సభ్యుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు పగిడియాల మండల గ్రామ ప్రజల కోసం కష్టపడుతామని వారి సంక్షేమమే మా సిద్ధార్థ రెడ్డి ధ్యాని పుల్యాల నాగిరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. మా సాంబ గెలుపు ఽ శ్రీఽసం కషి చేసినటువంటి పల్లె సత్యం రెడ్డి. బాబు రెడ్డి. బూసి రెడ్డి. సర్పంచ్ శేషన్న. భాస్కర్ రెడ్డి. వైఎస్ఆర్సిపి పార్టీ కుటుంబ సభ్యులు.. పుల్యాల నాగిరెడ్డి. అభిమానులు నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు.

మహానందీశ్వరునికి రూ.33.21లక్షల ఆదాయం

మహానంది, ఆగస్టు 19, మనం న్యూస్: శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు భక్తులు సమర్పించిన కానుకల ద్వారా 31 లక్షల 21వెయ్యి 5 వందల రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈ ఓ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శనివా రం ఆలయంలోని హుండీలను భక్తుల సమక్షంలో లెక్కింపు చేశారు. అలాగే యు ఎస్ ఏ డాలర్ల తోపాటు, బంగారు, వెండి వస్తువులు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వెంకటేశ్వర్లు, నాగభూషనం, తదితరులు పాల్గొన్నారు.

హంద్రీ బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన చెత్తను తొలగించాలి

- చెత్తను నిల్వ చేసే ప్రాంతాన్ని పరిశీలించిన టిడిపి నేతలు
- హంద్రీ నదిలో పేరుకుపోయిన చెత్త.. తద్వారా పెరిగిన హంద్రీ ఎత్తు
- వరద నీరు వస్తే శివారుకాలనీలకు పొంచి ఉన్న ప్రమాదం.. టి.జి భరత్

కర్నూలు ఆగస్టు 19మనం న్యూస్: బుధవారపేట హంద్రీ బ్రిడ్జి వద్ద పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శనివారం ఆ ప్రాంతాన్ని టిడిపి నేతలతో కలిసి ఆయన పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ ఇంటింటి వద్ద సేకరిస్తున్న చెత్తను హంద్రీ బ్రిడ్జికి ఇరువైపులా వేస్తున్నారని అయితే ఇక్కడి నుంచి మాత్రం తీసుకెళ్లడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అరకొరగా చెత్తను తీసుకెళ్తుండటంతో హంద్రీలో పూడిక పేరుకుపోయిందన్నారు. తద్వారా హంద్రీ ఎత్తు పెరిగిందన్నారు. దీని వల్ల హంద్రీకి నీరు వస్తే ఈ ప్రాంతాల్లోకి వరద వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ చెత్త వల్ల ప్రజలు కంపు వాసనతో అంటు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. వీధుల్లో చెత్త బాక్సులు పెట్టకపోవడం వల్ల ప్రజలు కాల్వల్లోనే చెత్తను వేస్తున్నారన్నారు. దీంతో కాల్వల్లో నీరు వెళ్లక చెత్తతో నిండిపోయిందన్నారు. అందుకే మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే ఈ ప్రాంతాన్ని పరిశీలించి సమస్యను పరిష్కరించాలన్నారు. హంద్రీలో చెత్త పేరుకుపోవడం వల్ల అంటు వ్యాధులతో పాటు వరద వచ్చినపుడు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించాలని టిజి భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పరమేష్, షేక్ జకియా అక్సారి, టిడిపి నేతలు, నౌషద్, అబ్బాస్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

హార్ట్ ఫౌండేషన్ సేవలు విస్తతం చేయాలి

- మాజీ ఎంపీ టీజీ వెంకటేష్

కర్నూలు, ఆగష్టు 19, మనం న్యూస్: ప్రజల్లో ఆరోగ్యంపై అవగా హన పెంచే దిశగా కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సేవలు విస్తతం చేయాలని మాజీ యంపీ టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఎ.క్యాంప్ లోని హెల్త్ క్లబ్‌లో నూతనంగా ఏర్పాటు చేయనున్న లిఫ్ట్‌కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఇరవయ్యేళ్ల కిందట ప్రారంభించిన కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో ఆరోగ్య అవగా హన సదస్సులు నిర్వహించారని ఆయన అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని ఆయన చెప్పారు. హెల్త్ క్లబ్ లో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించే విధంగా ఏర్పా ట్లు చేయాలని టీజీ వెంకటేష్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి డా. చంద్రశేఖర్, ఉపాధ్య క్షులు డా. భవానీ ప్రసాద్, డా. వసంతకుమార్, సభ్యులు కేసీ రాముడు, నాగేశ్వర బాబు, లక్ష్మన్న, వాసు, ప్రహ్లాదరావు, జగన్నాథ గుప్త, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారి భూ సేకరణ

- క్లైములు క్లియర్ చేయండి
- రెవెన్యూ అంశాలలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేధించండి
- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి

నంద్యాల ప్రతినిధి, ఆగస్టు 19. మనం న్యూస్: పభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను కాల పరిమితి లోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అన్ని మండలాల తాసిల్దారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో భూసేకరణ, పిఓఎల్ఆర్ రీ సర్వే, చుక్కల భూములు, ఓటర్ల జాబితా సవరణ, కోర్టు కేసుల సత్వర పరిష్కారం తదితర రెవిన్యూ అంశాలపై తాసిల్దార్ లతో జాయింట్ కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 340సి, 16(3 జాతీయ రహదారుల భూములకు సంబంధించి భూ సేకరణ పూర్తయి పెండింగ్లో ఉన్న క్లైమ్ లను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత నివేదికలను ఈనెల 24వ తేదీ లోపు సమర్పించాలని సంబంధిత మండల తహసిల్దార్లను ఆదేశించారు. భూ వివాదాలను పరిష్కరించడమే సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని...రీసర్వే ప్రక్రియలో నాణ్యత

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధం

- ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు 5కేరన్
- జిల్లా కలెక్టర్లు ఉదయ్ కుమార్, తేజస్ నందలాల్ పవార్

వనపర్తి/నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : ప్రజాస్వామ్య పరిరక్షణకు, సుపరిపాలనకు ఓటు ప్రతి పౌరుడి అస్థిత్వానికి ప్రతీక అని, ప్రపంచ స్థితి గతులను మార్చే శక్తి ఒక్క ఓటుకే ఉంటుందని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు పేర్కొన్నారు. ఓటు హక్కులపై అవగాహన కల్పించేందుకు శనివారం జిల్లా కేంద్రాల్లో 5కేరన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు పి. ఉదయ్ కుమార్, తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీలు రక్షిత కృష్ణమూర్తి, కె. మనోహర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని చెప్పారు. ముందుగా 5కే ర్యాలీని జిల్లా కలెక్టర్లు జిల్లా ఎస్పీలతో కలిసి క్రీడా మైదాల ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు. 5కె రన్‌ను సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వరకు యువతీ, యువకులు, విద్యార్థులతో 'ఐ ఓట్ ఫర్ షూర్'(నేను కచ్చితంగా ఓటు వేస్తాను) అనే నినాదాలతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ.. ఓటరు కార్డుల్లో పోలింగ్ కేంద్రం, చిరునామా, పేరు ఇతర వివరాలు తప్పుగా ఉన్నట్లయితే వాటిని సవరించుకోవాలని సూచించారు. ఒక నియోజకవర్గం నుండి మరో నియోజకవర్గం పరిధిలోకి ఇల్లు మారి ఉంటే ఓటరు కార్డును బదిలీ చేసుకోవాలని సూచించారు. అందుకు వేర్వేరు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అవన్నీ రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్లో ఉన్నాయని, ఎవరికి వారు స్వయంగా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అలాగే దగ్గర్లోని తహసీల్దార్ కార్యాలయంలోనూ అందజేవచ్చని తెలిపారు. ఓటు హక్కు పవిత్రమైందని, పరిపాలన విధానానికి ఓటు ఆయుధం లాంటిదని, ఎలాంటి ప్రలోభాలకు తలవంచకుండా ప్రపంచంలో ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటును వినియోగించుకోవడం ప్రజల ప్రధాన కర్తవ్యమని, అప్పుడే దానికి సార్థకత లభిస్తుందన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాల్లోని అన్నీ నియోజకవర్గాల పరిధిలో 5కే రన్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీలు మాట్లాడుతూ.. ఎన్నికల్లో తమకు నచ్చిన అవినీతి రహిత పాలన అందించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే హక్కు ఓటు ద్వారానే సాధ్యపడుతుందన్నారు. ప్రజాస్వామ్య విలువలున్న సమాజమే ప్రజా సంక్షేమానికి నాంది పలుకుతుందన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పీ మోహన్ కుమార్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి. శ్రీధర్, తహసీల్దార్ చంద్రశేఖర్, యువతీ, యువకులు,విద్యార్థులు,వివిధ శాఖలఅధికారులు పాల్గొన్నారు.

వనపర్తిలో 6 కేటగిరీల వారీగా 5కే రన్...

వనపర్తి జిల్లా కేంద్రంలో 6 కేటగిరీల వారీగా 5కే రన్‌ను నిర్వహించారు. జూనియర్ కళాశాల వద్ద 7 గంటలకు ప్రారంభమైన రన్ 8 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయం వద్ద ముగిసింది. 5కే రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బహుమతులు అందజేశారు. పదో తరగతి లోపు కేటగిరీలో విద్యార్థులు లోహిత్ కుమార్, రమేష్ కుమార్, సమీర్‌లకు వరుసగా మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారు. ఇదే బాలికల కేటగిరిలో కావ్య, అక్షిత, ఐశ్వర్యలకు బహుమతులు అందజేశారు. ఇంటర్మీడియట్ కేటగిరిలో విజయ్, భాస్కర్, నితీష్‌లకు, బాలికల విభాగంలో నందిని, మహేశ్వరి, సంజనలు విజేతలుగా నిలిచారు. ఓపెన్ క్యాటగిరిలో డి. శివకుమార్, వెంకటేష్, ఆదిత్య, మహిళల విభాగం ఓపెన్ క్యాటగిరిలో జె. పద్మ, జి. శివరాణి, అనూష రాథోడ్‌లు విజేతలుగా బహుమతులు పొందారు. అలాగే ఏడేళ్లలోపు పాల్గొన్న బాలి బాలికలకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. సీనియర్ సిటిజన్ రఘునాథ్ రెడ్డి, ఎన్‌సిసి క్యాడెట్లకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు కలెక్టర్‌తో సెల్ఫీలు దిగడానికి పోటీ పడ్డారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల, కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు, గురుకుల పాఠశాల బాధ్యులు పాల్గొన్నారు. అల్పాహారం కింద ప్రతి ఒక్కరికీ పండ్లు, బిస్కెట్లు, పళ్ల రసాలు అందజేశారు.

నాగర్ కర్నూల్ సిపిఓగా వెంకటరమణ

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : నాగర్ కర్నూల్ సిపిఓ భూపాల్ రెడ్డి నెల రోజుల పాటు వ్యక్తిగత సెలవుపై అమెరికా వెళ్తున్నందున వనపర్తి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జె. వెంకటరమణను నాగర్ కర్నూల్‌కు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఆ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్‌ను ఆయన శనివారం మర్యాద పూర్వకంగా కలిసి నాగర్ కర్నూల్ సిపిఓగా అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఆయన వెంట సెలవుపై వెళ్తున్న సిపిఓ భూపాల్ రెడ్డి ఉన్నారు.

ఘనంగా ప్రపంచ ఫొటో గ్రాఫర్స్ దినోత్సవం

నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : జిల్లా కేంద్రంలో ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవాన్ని జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్ర పటానికి ఫొటో గ్రాఫర్లు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 30 మంది సీనియర్ ఫొటో గ్రాఫర్లను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రతి ఫొటో గ్రాఫర్స్‌కి స్మైల్ ప్లీజ్ అంటూ ప్రతి ఒక్కరినీ నవ్విస్తూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఫొటో గ్రాఫర్లు మాట్లాడుతూ.. ప్రతి ఫొటో వెనుక ఒక జ్ఞాపకం ఉంటుందని, అనుభూతి దాగుంటుందని, ఫొటోలు తీపి గుర్తులకు నిదర్శనమన్నారు. కవి గాంచిన దృశ్యాన్ని ఫొటో గ్రాఫర్ చూడగలుతాడన్నారు. నేటి రోజుల్లో క్షణాల్లో ఎన్ని ఫొటోల్ నైనా తీసి వెంటనే చూడగల శాస్త్రీయ పరిజ్ఞానం ఉందన్నారు. కార్యక్రమంలో ఫొటో గ్రాఫర్ల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యాదిరెడ్డికి ప్రపంచ ఫొటోగ్రఫీ అవార్డు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : కొత్తకోట మండల కేంద్రానికి చెందిన 'నమస్తే తెలంగాణ' జిల్లా ఫొటో గ్రాఫర్ ఎం యాదిరెడ్డి ఉత్తమ ఫొటో గ్రాఫర్ అవార్డుకు ఎంపికయ్యారని తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో కేటగిరి-3లో కన్సోలేషన్ బహుమతి యాదిరెడ్డికి లభించిందన్నారు. ఈ అవార్డును ఈ నెల 20న రవీంద్ర భారతిలో మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా అందుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా యాదిరెడ్డికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రతి చిత్రాన్ని చిత్రీకరిస్తూ పాఠకులకు, ప్రజలకు పత్రిక ద్వారా చూపిస్తున్నందుకు సంతోషంగా ఉందని యాదిరెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డికి, తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి భాస్కర్‌కు యాదిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

బచ్చు రామును సన్మానించిన ఆర్యవైశ్యులు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షులుగా ఎంపికైన బచ్చు రామును శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గోనూరు యాదగిరి గుప్తా, పట్టణ అధ్యక్షులు ఆకుతోట దేవరాజ్, కో-శాధికారి దాచ శివకుమార్, వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు కందికొండ సాయిరాం, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

అనాథపిల్లలకు సఫాయి కార్మికుల ఆర్థిక సాయం

దౌల్తాబాద్, ఆగస్టు 19, మనం న్యూస్ః తల్లితండ్రిని కోల్పోయి అనాథలుగా మిగిలిన చిన్నారుల పట్ల సఫాయి కార్మికులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం తల్లి మరణించగా శనివారం తండ్రి దొడ్డి యాదగిరి మరణించడంతో వారి ముగ్గురు ఆడపిల్లలు అనాథలుగా మారి దిక్కుతోచని స్థితిలో ఉండగా సఫాయి కార్మికులు వారికి రూ. 2 వేల ఆర్థిక సాయం అందించారు. మానవతా దృక్పథంతో చిన్నారుల పట్ల ప్రతి ఒక్కరు సహృదయంతో ముందుకు వచ్చి తమకు తోచిన సాయం చేయాలని వారు కోరారు.

అభివృద్ధి మంత్రం అవినీతిమయం : కాంగ్రెస్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు అభివృద్ధి మంత్రంతో అవినీతి పాలన కొనసాగిస్తున్నారని, నిరుపేదలు నిర్భాగ్యులుగా మిగిలిపోతున్నారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి, పెద్దమందడి ఎంపిపి మేఘారెడ్డిలు విమర్శించారు. గడప గడపకు కాంగ్రెస్‌లో భాగంగా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో శనివారం చేపట్టిన కార్యక్రమంలో ఇరువురు ప్రతి ఇంటిని సందర్శించారు. గ్రామాలకు చేరుకున్న వీరికి గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. డప్పులు, వాయిద్యాలతో బాణ సంచా కాల్చి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని గడప గడపను సందర్శించారు. గ్రామంలో ఇంకా నిరుపేదలు నిరుపేదలుగానే మిగిలిపోయారని, అభివృద్ధి అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరచి అల్వాల గ్రామానికి వచ్చి పరిశీలించాలని డిమాండ్ చేశారు. అల్వాల గ్రామంలో పక్కా ఇళ్లు లేని నిర్భాగ్యులు ఎందరో ఉన్నారని, చిన్న చిన్న గుడిసెలు వేసుకొని పేద కుటుంబాలు దినదిన గండంగా జీవితాలను కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకవర్గానికి ప్రజా ప్రతినిధులకు చీమ కుట్టినట్లుగానైనా లేదని, అభివృద్ధి అని చెప్పుకుంటూ పల్లెల్లోని నిరు పేదల జీవితాలను గాలికి వదిలేశారని విమర్శించారు. తమ కుటుంబాలను పట్టించుకునే నాథుడే లేడని తమకు ఏదైనా సహాయం చేయాలని నిరుపేద వృద్ధ మహిళలు బోరున విలపించారని తెలిపారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏ ఒక్కరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు రాలేదన్నారు. ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలపై దృష్టి పెట్టి పల్లెలను వదిలేశాయన్నారు. షేక్ హ్యాండ్ ఇచ్చి చేతులు కడుకునే మంత్రులున్న ఈ రోజుల్లో నిరు పేదల బతుకులు దుర్భర స్థితిలో ఉన్నాయన్నారు. నాడు కాంగ్రెస్ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు ఏ ఆరోగ్య సమస్య ఉన్నా.. చికిత్స అందించే వారని, నేడు అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి నిరుపేదలకు లక్షల్లో అవుతున్న ఖర్చులను తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు రూ. 4వేల పింఛన్ ఇస్తామని, రూ. 2లక్షల రుణ మాఫీ చేస్తామని, యూత్ డిక్లరేషన్, రైతు డిక్లరేషన్ పథకాలను పక్కాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన 46 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరికి మేఘారెడ్డి, శివసేనా రెడ్డిలు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పరిధిలోని సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నమ్మకం కేసిఆర్

- సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణది అగ్రస్థానం
- ప్రభుత్వ ఉద్యోగులను, సంస్థలను కాపాడుకుంటాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్ర స్థానంలో ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందూ గార్డెన్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా నియమితులైన విఆర్ఏల కుటుంబాలు శనివారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాటికి శ్రీధర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ నమ్మకం కేసిఆర్ అని, ప్రజలతోపాటు ప్రభుత్వ ఉద్యోగులను, ప్రభుత్వ సంస్థలను కాపాడుకుంటామని అన్నారు. విఆర్ఏలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని, అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి వివిధ శాఖల్లో నియమించామన్నారు. వచ్చిన అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, నిర్లక్ష్యం, నిరాధరణకు గురైన ప్రతి వర్గాన్ని గుర్తించి చేరదీస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మీభిమానంతో జీవించాలని 23 వేల మంది విఆర్ఏలను సిఎం కేసిఆర్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించామన్నారు. గ్రామ సేవకులు అనే అనాగరికి భాషను తొలగించి విఆర్ఏలు అని పేరు మార్చామని, ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగులను చేశామన్నారు. దేశంలోనే అత్యధికంగా జీతాలు అందుకుంటున్నది తెలంగాణ రాష్ట్రంలోనే అన్నారు.

పండుగ వాతావరణంలా మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 26న మొక్కలు నాటే కార్యక్రమాన్ని పండుగ వాతావరణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. ఐడిఓసి ప్రజావాణి హాల్లో మండల అభివృద్ధి అధికారులు, ఎంపిఓలతో కలెక్టర్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షలో 26న సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం, సంపద వనాలు, ఆసరా పింఛన్లలో మరణించిన భాగస్వామికి ఆసరా పింఛను కల్పించడం, ఉపాధి హామీ ద్వారా పండ్ల తోటల సాగు, సామాజిక ఇంకుడు గుంతల నిర్మాణాలు, దళిత బందు, కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం, పారిశుధ్యంపై మాట్లాడారు. జిల్లాలో ఒకే రోజు 2.4లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ముందుగానే ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ప్రాజెక్టులు, కెనాల్ వద్ద నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని గుర్తించి గుంతలు తవ్వించి సిద్ధం చేసుకోవాలని సూచించారు. సంపద వనాలు స్థితం గుర్తించిన సైట్‌ల్లో మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, అలాగే వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్‌లకు మొక్కలతో బయో ఫెన్సింగ్ చేయించాలని తెలిపారు. ఆసరా పింఛన్ దారుడు చనిపోతే వారి భాగస్వామిని గుర్తించి వారితో దరఖాస్తు చేయించి పింఛను దరఖాస్తులను వెంటనే పరిష్కరించి డిఆర్‌డిఓ లాగిన్‌కు పంపించాలని సూచించారు. బిసి కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు లబ్ధిదారులను గుర్తించి ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని, యూనిట్లు గ్రౌండింగ్ చేశాక క్షేత్ర స్థాయిలో వారు మొదలు పెట్టిన వ్యాపారాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందన్నారు. గృహలక్ష్మి పథకంకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసేందుకు లాగిన్ ఇవ్వడం జరిగిందని, వాటిని గడువులోగా అప్లోడ్ పూర్తి చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, హరిత హారం ద్వారా ప్రతి గ్రామాన్ని అందంగా తీర్చిదిద్ది రూపు రేఖలు మార్చేయాలనిల సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్‌లు క్షేత్ర స్థాయిలో పర్యటించి హరిత హారం మొక్కలను పర్యవేక్షించేలా చూడాలని ఆదేశించారు. సమావేశంలో డిఆర్‌డిఓ పీడీ నర్సింహులు, డిఎఫ్ఓ నవీణ్ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, వ్యవసాయ అధికారి సుధాకర్, పంచాయతిరాజ్ అధికారి, ఎంపిడిఓలు, ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

ఒడిఒడిగా ఒక విద్యార్థిని మంత్రిని సమీపించి...

ఏం చెప్పింది? ఏం జరిగింది?

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : వనపర్తి లక్ష్మీ గార్డెన్‌లో నియోజకవర్గ స్థాయి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం మధ్యాహ్నం నిర్వహించారు. సమావేశం ముగిసిన తర్వాత విద్యార్థులకు స్వయంగా మంత్రి భోజనాలు వడ్డించి తర్వాతి సమావేశాలకు బయల్దేరుతున్నారు. అప్పుడే ఒడిఒడిగా ఒక విద్యార్థిని మంత్రిని సమీపించింది. చుట్టూ ఉన్న వారు అందరూ ఆసక్తిగా ఆ విద్యార్థిని వేగంగా రావడం, మంత్రిని సమీపించడం.. మంత్రి స్పందించి ఆ విద్యార్థిని చెప్పింది ఆసక్తిగా వినడం... వెంటనే ప్రేమ పూర్వకంగా ఆ విద్యార్థినితో కరచాలనం చేయడం క్షణాల్లో జరిగిపోయాయి. అసలు ఆ అమ్మాయి ఏం చెప్పిందా అని ఆరా తీస్తే.. 'సార్ రాజకీయ నాయకులంటే ప్రజలు, సమస్యలు అంటూ అటువైపే ఆలోచిస్తారు. కానీ ఎన్నో సార్లు మిమ్మల్ని గమనించాను. మీరు విద్యార్థుల గురించి, విద్యా వ్యవస్థ గురించి ఆలోచించడం బాగా నచ్చింది సార్' అని చెప్పి వెళ్లిపోయింది. ఆ క్షణాల్లో ఆ అమ్మాయి ఆతృత, సంతోషం, మంత్రి స్పందన చూసిన వారంతా ఆసక్తిగా తిలకిస్తున్న ఈ ఫొటో వనపర్తిలో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

వయో వృద్ధులకు చేయూతనివ్వాలి

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : వయో వృద్ధులకు చేయూతనివ్వాలని వనపర్తి లోక్ అదాలత్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. బాల నాగయ్య పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వల్లభ నగర్‌లో ఉన్న వృద్ధాశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆశ్రమంలోని వయో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. అవసాన దశలో ఉన్న వృద్ధులకు అన్ని విధాల సహాయం అందించి ఆదుకోవాలన్నారు. సంఘాలు, సంస్థలు, యువత, ఉద్యోగులు వీరి పట్ల సానుకూలంగా స్పందించి వారికి అవసరమయ్యే వసతుల కల్పనలో మమేకమవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య, సఖీ కేంద్రం లీగల్ కౌన్సిలర్ గేడల కృష్ణయ్య, లోక్ అదాలత్ సిబ్బంది నాగరత్నమ్మ, శ్రీ వర్ధన్, స్వప్న, శేఖర్, జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఉమెన్ హబ్ ప్రతినిధులు శ్రీవాణి, సలోని సుమ, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

గుంటి వినోద్ సాగర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 19 (మనం న్యూస్) : జిల్లా కేంద్రానికి చెందిన 'నమస్తే తెలంగాణ' మాజీ ఫొటో గ్రాఫర్, గుంటి వినోద్ సాగర్‌ను డిపిఆర్వో, వ్యవసాయ శాఖ మంత్రి ఫొటో గ్రాఫర్ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి భాస్కర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన పోటీల్లో కేటరిగి-1లో పల్లె అందాలులో కన్సోలేషన్ అవార్డు గుంటి వినోద్ సాగర్‌కి లభించినట్లు తెలిపారు. ఈ అవార్డును ఈ నెల 20న రవీంద్ర భారతిలో జరిగే సభలో మంత్రి హరీష్ రావు అందజేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా గుంటి వినోద్ సాగర్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

బుమ్రా వచ్చాడు..
సందళ్లు తెచ్చాడు
ప్రపంచకప్ ముంగిట టీమ్ఇండియాకు ఉపశమనం

ఐర్లాండ్‌తో మూడు టీ20ల సిరీస్లో టీమ్ ఇండియా శుభారంభం చేసింది. తొలి టీ20లో భారత్దే విజయం.

ఈ సిరీస్లో బరిలోకి దిగింది ద్వితీయ శ్రేణి జట్టే అయినప్పటికీ.. ఐర్లాండ్ను ఓడించడం పెద్ద విషయమేమీ కాదు. ఇక్కడ విజయం కంటే ఆనందాన్నిచ్చిన విషయం ఇంకోటుంది. అదే.. పునరాగమనంలో జస్ప్రీత్ బుమ్రా చక్కటి బౌలింగ్ ప్రదర్శన చేయడం. ఈ సిరీస్కు కెప్టెన్ కూడా అయిన బుమ్రా.. మ్యాచ్లో జట్టును ముందుండి నడిపించడం.. ఏ తడబాటూ లేకుండా బౌలింగ్ చేయడం భారత అభిమానులకు అమితానందాన్నిచ్చింది. ప్రపంచకప్ ముంగిట టీమ్ఇండియాకు గొప్ప ఉపశమనాన్ని ఇచ్చింది.

రెండు మూడేళ్లు వెనక్కి వెళ్తే.. ప్రపంచంలోనే అత్యుత్తమ పేస్ దళాల్లో భారత్ది ఒకటిగా ఉండేది. విదేశాల్లో కొన్ని అద్భుత టెస్టు విజయాలు నమోదు చేయడమే కాక.. వివిధ ఫార్మాట్లలో భారత్ మేటి జట్లలో ఒకటిగా ఉందంటే అందుకు కారణం.. పదునెక్కిన మన పేస్ విభాగమే కారణం. అప్పుడు భారత పేస్ దళాన్ని ముందుండి నడిపించింది జస్ప్రీత్ బుమ్రానే. ఐపీఎల్తో వెలుగులోకి వచ్చిన ఈ బరోడా పేసర్.. అనతి కాలంలోనే అంతర్జాతీయ క్రికెట్లోకి ప్రవేశించి మూడు ఫార్మాట్లలో భారత్కు కీలక బౌలర్గా ఎదిగాడు. షమి, ఇషాంత్, భువనేశ్వర్, ఉమేశ్ యాదవ్ లాంటి సీనియర్లు జట్టులో ఉన్నప్పటికీ.. పేస్ దళపతిగా వ్యవహరించింది బుమ్రానే. ఐతే ఎలాంటి పేస్ బౌల్నైనా కెరీర్లో ఏదో ఒక దశలో గాయాల సమస్య వేధించడం మామూలే. బుమ్రా కూడా అందుకు మినహాయింపు కాలేదు. రెండేళ్ల నుంచి అతణ్ని ఆ ఇబ్బందులు వెంటాడుతున్నాయి. వెన్ను గాయమే కాక వేరే ఫిట్నెస్ సమస్యలతో సతమతం అవుతున్నాడు. అందుకే ఈ రెండేళ్లలో చాలా తక్కువ మ్యాచ్లు మాత్రమే ఆడాడు. చివరగా 2022 సెప్టెంబరులో అతను అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత 327 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత ఇప్పుడే ఐర్లాండ్తో టీ20 ఆడాడు. ఈ మ్యాచ్లో ఇన్నింగ్స్ రెండో బంతికే బాల్బిర్నీని బౌల్ చేసి తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. అదే ఓవర్లో టకర్ను కూడా ఔట్ చేశాడు. రీఎంట్రీలో బుమ్రా తొలి ఓవర్లోనే రెండు వికెట్లు తీయడంతో భారత అభిమానుల ఆనందానికి అవధుల్లేవు. మొత్తంగా ఈ మ్యాచ్లో బుమ్రా ప్రదర్శన ఆకట్టుకుంది.

అందుకే ఆలస్యం

బుమ్రా గత ఏడాది మొత్తంలో ఆడింది 5 టెస్టులు, 5 వన్డేలు, 5 టీ20లు మాత్రమే. వెన్నుగాయం అతణ్ని గత ఏడాది తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. నిరుడు ఐపీఎల్ తర్వాత గాయానికి చికిత్స చేయించుకుని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ) ఉండి కోలుకున్న తర్వాత భారత జట్టులోకి పునరామగనం చేసినా.. కొన్ని మ్యాచ్లకే గాయం తిరగబెట్టింది. కీలకమైన టీ20 ప్రపంచకప్ ముంగిట బుమ్రాకు మళ్లీ ఫిట్నెస్ సమస్యలు తలెత్తి ఆటకు దూరం కావడం టీమ్ఇండియాకు పెద్ద షాక్.

నీరజ్‌లా.. నిలిచేదెవరో
ప్రపంచ ఛాంపియన్షిప్స్‌లో మన అథ్లెట్లు ఏం చేస్తారో?

2020 టోక్యో ఒలింపిక్స్ (2021)లో జావెలిన్ త్రో స్వర్ణంతో చరిత్ర సృష్టించాడు నీరజ్ చోప్రా. ఈ పసిడితో భారత అథ్లెటిక్స్లో విప్లవమే వచ్చింది. దేశంలో అథ్లెటిక్స్కు ఆదరణ పెరిగింది. ప్రపంచ స్థాయిలో మన ప్రదర్శన మెరుగైంది. మరోసారి భారత అథ్లెట్లు సత్తాచాటేందుకు ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ రూపంలో మరో ప్రతిష్ఠాత్మక వేదిక దొరికింది. హంగేరీలోని బుడాపెస్ట్లో ఈ పోటీలు శనివారమే ఆరంభమయ్యాయి. నిరుడు ఈ ఛాంపియన్షిప్స్లో నీరజ్ రజతం గెలిచాడు. మరి ఈ సారి పతకంతో నీరజ్లా నిలిచేదెవరో? గత నెలలో ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్లో మన అథ్లెట్లు 6 స్వర్ణాలు సహా 27 పతకాలు సాధించారు. ఈ పోటీల చరిత్రలో భారత్కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. ఇప్పుడిదే జోరుతో ప్రపంచ ఛాంపియన్షిప్స్నూ అదరగొట్టేందుకు సిద్ధమయ్యారు. నీరజ్ సారథ్యంలో 27 మందితో బరిలో దిగుతున్న బలమైన భారత అథ్లెట్ల బృందంలో కచ్చితంగా పతకం సాధించేలా కొంతమంది కనిపిస్తున్నారు.

పసిడిపై గురి

నిరుడు ప్రపంచ ఛాంపియన్షిప్స్లో రజతంతో చరిత్ర సృష్టించిన నీరజ్ చోప్రా.. ఈ సారి పసిడిపై గురి పెట్టాడు. డైమండ్ లీగ్ దోహా అంచె పోటీల్లో స్వర్ణంతో ఈ సీజన్ను ఘనంగా మొదలెట్టాడు నీరజ్. ఆ పోటీల్లో 88.67 మీటర్ల దూరం ఈటెను విసిరి ఛాంపియన్గా నిలిచాడు.

వారికి అలా చెబుతావా..?
బెన్‌స్టోక్స్‌పై టిమ్‌పైన్ తీవ్ర విమర్శలు

వన్డే ప్రపంచకప్లో ఆడేందుకు సిద్ధమైన ఇంగ్లాండ్ టెస్టు జట్టు సారథి బెన్ స్టోక్స్పై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ టిమ్ పైన్ విమర్శల దాడి మొదలుపెట్టాడు. గతేడాది వన్డేల నుంచి రిటైర్మెంట్ తీసుకుంటున్నట్లు బెన్ స్టోక్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా వరల్ కప్ నేపథ్యంలో ఆ జట్టు కోచ్ సహా అభిమానుల నుంచి విపరీతంగా విజ్ఞప్తులు రావడంతో యూ-టర్న్ తీసుకున్నాడు. రిటైర్మెంట్ను వెనక్కి తీసుకుంటున్నట్లు వెల్లడించడంతో న్యూజిలాండ్తో సిరీస్కు ఎంపిక చేశారు. అలాగే వరల్ కప్ కోసం ప్రకటించిన ప్రాథమిక జట్టులోనూ స్థానం కల్పించారు. ఈ క్రమంలో బెన్స్టోక్స్ నిర్ణయంపై టిమ్ పైన్ విమర్శలు గుప్పించడం గమనార్హం. ''బెన్ స్టోక్స్ వన్డేల్లోకి తిరిగి రావడం ఆసక్తికరంగా అనిపిం చింది. అతడి వ్యవహారం ఎలా ఉందంటే.. నేనే ఎంచుకుని ఆడతా. ఏది ఆడాలనిపిస్తే అదే ఆడతా. కేవలం పెద్ద టోర్నీల్లోనే ఆడ తానన్నట్లుగా అతడి పరిస్థితి ఉంది. ఇలా చేయడం వల్ల గత ఏడా ది నుంచి ప్రపంచకప్లో ఆడాలనే లక్ష్యంతో శ్రమించిన ఇతర ఆట గాళ్ల అవకాశాలను మిస్ చేసినట్లు అవుతుంది.

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తొలి క్రికెట్ అకాడమీ..
ప్రారంభమయ్యేది ఎప్పుడంటే?

ఇండియన్ ప్రీమియర్ లీగ్లో పలు ఫ్రాంచైజీలకు సొంత క్రికెట్ అకాడమీలు ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే బాటలో లఖ్నవూ సూపర్ జెయింట్స్ కూడా పయనిస్తోంది. తొలి క్రికెట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు ప్రారంభించింది. లఖ్నవూలోని ఏకనా స్టేడియంలోనే వన్డే ప్రపంచకప్ 2023 అనంతరం దీనిని ప్రారంభించనున్నట్లు ఎల్ఎస్జీ వెల్లడించింది. లఖ్నవూ వేదికగా వరల్ కప్లో ఆరు మ్యాచ్లు జరుగుతాయి. ఇందులో భారత్ - ఇంగ్లాండ్ మ్యాచ్ (అక్టోబర్ 29న) కూడా ఉంది. డిసెంబర్ - జనవరి నాటికి సేవలను అందించేందుకు వీలుగా ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఏకనా స్పోర్ట్స్ సిటీ సహకారంతో లఖ్నవూ ఈ అకాడమీని నిర్వహించబోతోంది.''ఒకరికొకరం సహకారం అందించుకుంటూ తప్పకుండా మెరుగైన కార్యకలాపాలు నిర్వహిస్తామనే నమ్మకముంది.

తమన్నాతో ప్రేమ..
ఆ విషయానికి అలవాటుపడుతున్నా: విజయ్ వర్మ

ముంబయి: తమన్నాతో ప్రేమాయణంపై నటుడు విజయ్ వర్మ మరోసారి మాట్లాడారు. ''ప్రేక్షకుల ఆదరణ పొందిన జంటల్లో మేము కూడా ఉన్నామనేది నాకు ఇప్పటివరకూ తెలియదు. ఇది నాకొక న్యూస్. వాళ్ల ఆదరణ సొంతం చేసుకున్నందుకు ఆనందిస్తున్నా. మొదట్లో నేను ఇలా ఉండేవాడిని కాదు. మేమిద్దరం ప్రేమలో పడిన తర్వాత బయటకు వెళ్లినప్పుడు.. అందరి దృష్టి మాపై పడింది. మా పర్సనల్ లైఫ్ లైమ్లైట్లోకి రావడం పట్ల మొదట్లో అసౌకర్యంగా ఫీలయ్యా. రాను రాను నేను కూడా దానికి అలవాటు పడుతున్నా'' అని ఆయన చెప్పారు. 'లస్ట్స్టోరీస్ 2' కోసం మొదటిసారి కలిసి వర్క్ చేశారు విజయ్ వర్మ - తమన్నా. ఆ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఇదే విషయాన్ని తమన్నా గతంలో పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. ''ఎవరినైనా ప్రేమించాలంటే వాళ్లతో ఉంటే మనం సంతోషంగా ఉంటామనే భావన కలగాలి. విజయ్తో ఉంటే నాకు అలానే ఉంటుంది.

ఆమె నన్ను అభ్యంతరకరంగా తాకింది..
ఎంతో ఇబ్బందిపడ్డా: దుల్కర్ సల్మాన్

గతంలో ఓ అభిమాని ప్రవర్తన వల్ల తాను ఎంతో ఇబ్బందిపడ్డానని నటుడు దుల్కర్ సల్మాన్ తెలిపారు. స్టే ఉన్నప్పుడు ఓ మహిళ తనని ఇబ్బందికరంగా పట్టుకుందని ఆయన చెప్పారు. ''ఓకే కన్మని', 'సీతారామం' తర్వాతే నాకు కేరళలో లేడీ ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది. సాధారణంగా నాకు బాయ్స్ ఎక్కువ మంది అభిమానులు ఉంటారు. నేను ఎప్పుడూ వాళ్లతో టచ్లో ఉంటా. అభిమానుల వల్ల ఇబ్బందిపడిన సందర్భాలు కూడా కొన్ని ఉన్నాయి. కొంతమంది మహిళలు ఫొటో తీసుకుంటానంటూ బుగ్గపై ముద్దు పెట్టాలని చూస్తుంటారు. వాళ్ల ప్రవర్తనతో ఆశ్చర్యపోయా. గతంలో ఒక పెద్దావిడ వల్ల నేను ఎంతో ఇబ్బంది పడ్డా. ఆమె నన్ను అభ్యంతరకరంగా తాకింది. ఆమె ఎందుకు అలా పట్టుకున్నారో నాకు తెలియదు. నేను ఎంతో నొప్పిని అనుభవించా. స్టే ఉన్నప్పుడు ఇది జరిగింది'' అని ఆయన చెప్పారు. తన పెళ్లి గురించి మాట్లాడుతూ.. ''28 ఏళ్ల వయసులోనే నాకు పెళ్లైంది. అమాల్ సోఫియా, నేనూ ఒకే స్కూల్లో చదువుకున్నాం. తనని కలిసినప్పుడే అర్థమైంది ఆమె నా జీవితం, కుటుంబంలో భాగమని. అంతకు ముందు ఏ అమ్మాయిని చూసినా నాకు ఆ భావన కలగలేదు. పెళ్లి, కెరీర్.. నాకు ఒకే సమయంలో మొదలయ్యాయి. పెళ్లైన కొద్దిరోజుల్లోనే రెండో సినిమా షూట్లో పాల్గొన్నా. షూట్లో ఎప్పుడూ బిజీగా ఉండే నేను.. ఏ కాస్త సమయం దొరికినా తనతో గడపటానికి ఇష్టపడుతుంటా'' అన్నారు. అనంతరం ఆయన ఇటీవల 'కింగ్ ఆఫ్ కోథా' ఈవెంట్లో రానా వ్యాఖ్యలపై మాట్లాడారు. ''అవి ఆయన వ్యక్తిగత వ్యాఖ్యలు కాబట్టి నేను దానిపై మాట్లాడాలనుకోవడం లేదు. ఈ పరిశ్రమలో నాకు మంచి స్నేహితులు ఉన్నందుకు ఎంతో ఆనందిస్తున్నా. నేను దేనిపై ఫిర్యాదులు చేయను. నా పని నేను చేసుకుంటూ వెళ్లిపోతా. రానా.. ఆ విషయాన్ని చెప్పాలని అనుకుని ఉండరు. స్టేకి వచ్చాక నా గురించి మాట్లాడుతూ చెప్పారనుకుంటా. అందుకే ఆయన క్షమాపణ కూడా చెప్పారు'' అని తెలిపారు.

నల్గొండలో అల్లు అర్జున్ మాస్ క్రేజ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్తో చేస్తున్న భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం షూటింగ్ ఇప్పుడు ఓ ప్లానింగ్ ప్రకారం చేస్తుండగా ఈ చిత్రం గ్యాప్ లో అయితే లేటెస్ట్ గా అల్లు అర్జున్ నల్గొండలోని ఓ కన్వెన్షన్ ని లాంచ్ చేయడానికి రాగా అక్కడ ఒక్కసారిగా భారీ ఎత్తున ఫ్యాన్స్ మోహ రించారు. దీనితో ఆ ప్రాంగణం అంతా తన ఫ్యాన్స్ తో కిక్కిరిసిపోగా ఈ విజువల్స్ అయితే ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. మరి దీనితో అక్కడ ఫ్యాన్స్ అందరికి బన్నీ అభివాదం చేస్తూ తన ఐకానిక్ మ్యానరిజంతో ఆకట్టుకోవడంతో తన లుక్స్ సహా ఆ విజువల్స్ అన్నీ సోషల్ మీడియాలో ఇప్పుడు యిట్టె వైరల్గా మారాయి. అంతే కాకుండా ట్విట్టర్లో అయితే అల్లు అర్జున్ ఇన్ నల్గొండ అనే ట్యాగ్ కూడా ట్రెండింగ్లోకి వచ్చేసింది.

ఆ హీరోపై మనసు పారేసుకున్న మీరా చోప్రా..!
తాజాగా తన సోషల్ మీడియా ఫ్యాన్స్ తో చిట్ చాట్ చేసింది

మీరా చోప్రా, ఒకప్పటి టాలీవుడ్ హీరోయిన్. చేసింది చాలా తక్కువ సినిమాలే. హీరోయిన్గా టాలీవుడ్ని ఏలేద్దాం అనుకుంది. కానీ, ఆమె నటించిన ఒక్క సినిమా కూడా విజయం సాధించలేకపోయాయి. కేవలం వాన అనే సినిమా ఒక్కటే మ్యూజికల్ హిట్గా నిలిచింది. పవన్ కళ్యాణ్ పక్కన బంగారం సినిమాలో నటించినా, ఆ సినిమా ఫ్లాప్ కావడంతో మళ్లీ పత్తాలేదు. అయితే, సినిమాలతో పాపులర్ కాలేకపోయినా, సోషల్ మీడియా ద్వారా తన పాపులారిటీ పెంచుకోవడానికి ఈ అమ్మడు ప్రయత్నం చేస్తూనే ఉంటుంది. ఏదో ఒక విషయంపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఉంటుంది. తాజాగా తన సోషల్ మీడియా ఫ్యాన్స్తో చిట్ చాట్ చేసింది. ఆ సమయంలో మీ అభిమాన హీరో ఎవరు అని ఫ్యాన్స్ అడగగా, ప్రభాస్ అంటూ సమాధానం చెప్పింది. గతంలో ఇలాగే ఓసారి మీ ఫేవరేట్ హీరో ఎవరు అంటే మహేష్ బాబు అని చెప్పిన ఈ బ్యూటీ, ఇప్పుడు ప్రభాస్ పేరు చెప్పడం విశేషం. ఇదిలా ఉండగా, గతంలో ఓసారి తనకు ఎన్టీఆర్ ఎవరో తెలీదు అంటూ కామెంట్ చేసింది. టాలీవుడ్లో పని చేసి, ఎన్టీఆర్ ఎవరో తెలీదా నీకు అని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆమెకు విరుచుకుపడ్డారు. ఒక విధంగా చెప్పాలంటే ఆమెను ట్రోల్ చేసి, కామెంట్స్ లోనే భయపెట్టేశారు. దీంతో, ఆ విషయం పై అప్పట్లో నానా రచ్చే జరిగింది. ఈ విషయంలో మరో హీరోయిన్ పాయల్ ఘోష్ ఎంటర్ అవ్వడం, ఆమె మీరా చోప్రా కి వ్యతిరేకంగా ఎన్టీఆర్కి సపోర్ట్ చేయడం పెద్ద రాద్ధాంతమే జరిగింది. అయితే, మీరా చోప్రా ఇటీవల రాజకీయాల గురించి కూడా కామెంట్స్ చేసింది. బీజేపీకి మద్దతుగా మీరా చోప్రా ట్వీట్ వేసింది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.